


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
visit us @ http://epaper.suryaa.com
బుధవారం | 1 మే 2024 | విజయవాడ
సంపుటి 17 | సంచిక 186
| పేజీలు 10+8 | వెల: రూ. 6.50
Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi




అనుగ్రహం
శ్రీ క్రోధి నామ సంవత్సరం ఉత్తరాయణం - శిశిర ఋతువు, చైత్ర మాసం బహుళ అష్టమి మ.1.01, శ్రవణం రా.12.34, వ్యర్జం ఉ.7.02 వరకు
రాహుకాలం ఉ.7.30 నుంచి 9.00 వరకు, దుర్ముహూర్తం ఉ.11.30 నుంచి 12.21 వరకు




## పేదల సంక్షేమమే
# ఎన్‌డిఏ లక్ష్యం


3 లో

ఏపీ ఎన్నికల కు తెదేపా-భాజపా-జనసేన కూటమి ఉమ్మడి మ్యానిఫెస్టోను మంగళవారం విడుదల చేసింది. ఉండవల్లిలో తెదేపా అధినేత చంద్రబాబు నివాసంలో మూడు పార్టీల నేతలు దీన్ని ఆవిష్కరించారు. చంద్రబాబు, జనసేన అధినేత పవన్‌కల్యాణ్, భాజపా రాష్ట్ర ఇన్‌ఛార్జ్ సిద్ధార్థ్‌నాథ్ సింగ్ ఇతర ముఖ్య నేతలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. తెలుగు జాతికి పూర్వ వైభవం తీసుకురావాలన్న లక్ష్యంతోనే మూడు పార్టీలు కూటమిగా జట్టు కట్టామని చంద్రబాబు తెలిపారు. రాష్ట్రాన్ని కాపాడుకోవడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు.

- ఏపీలో కూటమి ఉమ్మడి మేతనిఫెస్టో విడుదల
- చంద్రబాబు, పవన్‌కల్యాణ్, బిజెపి రాష్ట్ర ఇన్‌ఛార్జ్ సిద్ధార్థ్‌నాథ్ సింగ్
- రాష్ట్రాన్ని కాపాడుకోవడం కోసమే జతకట్టాం
- మేనిఫెస్టో పథకాలకు కేంద్రం సంపూర్ణ సహకారం
- ప్రజల రేపటి ఆకాంక్షలను సాకారం చేసే విధంగా మేనిఫెస్టో రూపకల్పన
- విధ్వంస పాలనను సాగనంపి రాష్ట్రాన్నిగాడిలో పెడతాం

## బతికున్నంత వరకు రాజ్యాంగాన్ని
# కాపాడుతా


6 లో

'నాకు రాజ్యాంగమే ధర్మగ్రంథం. నేను బతికి ఉన్నంత వరకు రాజ్యాంగాన్ని కాపాడుతాను. నేను బతికున్నంత వరకు దళితులు, ఎస్టీలు, ఓబీసీలకు రిజర్వేషన్లను కాపాడుతాను. నేను ఉన్నంత వరకు ముస్లిం రిజర్వేషన్లను అమలు కానిచ్చే ప్రసక్తి లేదు.

- బీజేపీ మూడోసారి అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని మారుస్తుందన్న కాంగ్రెస్‌కు మోడీ కౌంటర్
- నేను బతికున్నంత వరకు దళితులు, ఎస్టీలు, ఓబీసీలకు రిజర్వేషన్లు కాపాడుతాం
- నేను ఉన్నంత వరకు ముస్లిం రిజర్వేషన్లను అమలు కానివ్వం
- కాంగ్రెస్ మొదటి నుంచి రాజ్యాంగాన్ని, అంబేడ్కర్‌ను అవమానిస్తున్నారు

తెలంగాణలో ప్రధాని మోడీ

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్


# మోడీ ఫోటో లేదు?

- మాకన్నా ఓ రూపాయి ఎక్కువే బాబు ఇస్తాడట
- నా మీద తిట్లు, శాపనార్థాలు, బూతులు, అబద్ధాల హామీలు
- జగన్‌ను ఎందుకు చంపకూడదు అంటు దారుణమైన మాటలు
- పాత మేనిఫెస్టో అమలు చేయలే... మరి కొత్త మేనిఫెస్టోకి విశ్వసనీయత ఏమిటి?
- ఎన్నికల ప్రచారంలో కూటమి మేనిఫెస్టోపై ఏపి సిఎం జగన్ విసుర్లు


2 లో

మూడు పార్టీలు కలిసి పోటీ చేస్తున్నా.. మేనిఫెస్టోపై మోదీ బొమ్మ లేదన్నారు. మూడు పార్టీలు కలసి రెడీ చేసిన మేనిఫెస్టోలో మొదట మోదీ బొమ్మ ఉందని.. తర్వాత ఢిల్లీ నుంచి వారికి ఫోన్ కాల్ వచ్చిందన్నారు. మోదీ ఫోటో మేనిఫెస్టోలో పెట్టవద్దని చెప్పారని జగన్ ప్రకటించారు. అందుకే మేనిఫెస్టో ప్రకటన ఆలస్యమయిందన్నారు.

## నష్టాల్లో
# స్టాక్ మార్కెట్లు



- 188 పాయింట్లు నష్టపోయిన సెన్సెక్స్
- 38 పాయింట్లు కోల్పోయిన నిఫ్టీ
- 4.53 శాతం పెరిగిన ఎం అండ్ ఎం షేరు విలువ

వివరాలు-5లో

## నాకు రైతు బంధు
# ఇంకా రావాలి

- మంత్రి తుమ్మల వ్యాఖ్యల వీడియోను ట్వీట్ చేసిన కేసీఆర్
- ఉద్యోగులకు వేతనాలు ఇచ్చాక తన మిగిలిన రైతుబంధు ఇస్తానని చెప్పారన్న తుమ్మల వీడియో
- కాంగ్రెస్ ప్రభుత్వం రైతు బంధు ఇవ్వకుండా ఎలా ద్రోహం చేసిందో మంత్రి ప్రకటనతో తెలిసిపోతుందని వ్యాఖ్య

తనకు రైతుబంధు రాలేదన్న మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడిన మాటలకు సంబంధించిన వీడియోను తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ ట్వీట్ చేశారు. తెలంగాణలో రైతుబంధు పడటం లేదని బీఆర్ఎస్ విమర్శలు గుప్పిస్తోంది.


6 లో

## అంతా ఇంతే!



ఆ పౌరుషంతోనే సారు కేసులకు భయపడ్లేదన్నమాట

# జగన్ మోడీకి దత్తపుత్రుడా?

- ఏపీ సీఎంను రెండు రిమోట్లు కంట్రోల్ చేస్తున్నాయి
- కేంద్రంలో బీజేపీ, ఇంట్లో మరో బి చెప్పినట్లే చేస్తాడని విమర్శ
- వైఎస్సార్ వారసుడివా లేక మోడీ వారసుడివా అంటూ జగన్‌కు షర్మిల ప్రశ్న
- అవినాశ్‌కు జగన్ టికెట్ ఇవ్వడం వల్లే కడపలో పోటీ : వైఎస్ షర్మిల



వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసులో నిందితుడు అంటూ సీబీఐ ఆరోపిస్తున్న వ్యక్తి సీబీఐ చార్జిషీట్ లో పేరున్న వ్యక్తికి కడప టికెట్ ఏ ప్రాతిపదికన ఇచ్చారో కడప ప్రజలకు జగన్ వివరించాలని కాంగ్రెస్ పార్టీ ఏపీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల డిమాండ్ చేశారు. సొంత బాబాయి హత్యలో ప్రమేయం ఉందని ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తిని జగన్ కడప లోక్ సభ బరిలో నిలబెట్టడం తట్టుకోలేకే తాను ఇక్కడి నుంచి పోటీ చేస్తున్నానని షర్మిల చెప్పారు. కడప ప్రజలకు నిజం తెలియాలని, నిజం గెలవాలనే తాను పోరాడుతున్నానని వివరించారు. ఈ ఎన్నికలు ధర్మానికి డబ్బుకు మధ్య జరుగుతున్న ఎన్నికలని, న్యాయానికి నేరానికి మధ్య జరుగుతున్న ఎన్నికలని చెప్పారు.

## మోడీ ఏపీకి మట్టి, తెలంగాణకు
# గాడిద గుడ్డు ఇచ్చారు

- హామీల గురించి అడిగితే తనపై అక్రమ కేసులు పెట్టాలని చూస్తున్నారని ఆవేదన
- ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ రిజర్వేషన్ల రద్దుకు బీజేపీ కుట్రలు చేస్తోందని ఆరోపణ
- రిజర్వేషన్ల రద్దు కోసమే బీజేపీ 400 సీట్లలో గెలిపించాలని అడుగుతోందని వ్యాఖ్య


6 లో

# ప్రచారంలో సుజనా జోరు

### కాలనీలు.. అపార్ట్‌మెంట్ వాసులతో మమేకం

విజయవాడ, సూర్య బ్యూరో ప్రతినిధి : పశ్చిమ నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి సుజనా చౌదరి ఎన్నికల ప్రచారంలో దూసుకెళ్తున్నారు. ప్రజలతో మమేకమవుతున్నారు. ఓవైపు ఇంటింటి ప్రచారం చేస్తూనే, ఇంకోవైపు కాలనీలు, అపార్ట్మెంట్ వాసులతో సమావేశమవుతున్నారు. పశ్చిమకు తానెంత అవసరమో, తనను ఎందుకు గెలిపించాలో వివరిస్తున్నారు. తనకు ఓటు వేయాలని కోరుతున్నారు. మంగళవారం కుమ్మరిపాలెం కౌస్తుభ నివాస్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ హరీష్ బండారి, వైస్ ప్రెసిడెంట్ అప్పన సాయిబాబు, సెక్రటరీ కిరీటి జైన్ ఆధ్వర్యంలో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. సుజనా చౌదరి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. దేశంలో, ఏపీలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వాలు ఏర్పాటవుతాయని జోస్యం చెప్పారు.

ఎమ్మెల్యే గా తనను గెలిపించిన పక్షంలో కేంద్ర ప్రభుత్వ సహకారంతో, ఏపీ ప్రభుత్వ మద్దతుతో నియోజకవర్గం అభివృద్ధికి నిధులు సాధించుకోగలుతామని చెప్పారు. తనకు మద్దతు తెలిపిన కౌస్తుభ నివాస్ అపార్ట్ మెంట్ వాసులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ డివిజన్ అధ్యక్షుడు పచ్చిపులుసు వెంకట శివప్రసాద్, బీజేపీ నాయకులు శ్రీరామ్, పీయూష్ దేశాయ్, మైనారిటీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ జైన్, రాజు , సోలంకి తదితరులు పాల్గొన్నారు.



# సామాజిక పింఛన్లు రూ.4 వేలకు పెంపు

● మెగా డీఎస్సీ పైనే తొలి సంతకం ● ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేస్తాం ● బీసీ సబ్ ప్లాన్ ద్వారా ఐదేళ్లలో 1.50 లక్షల కోట్లు ఖర్చు పెడతాం ● 20 లక్షల మంది యువతకు ఉపాధి కల్పించి నెలకు రూ.3 వేలు చొప్పున నిరుద్యోగ భృతి ● ప్రజల అవసరాలు, ఆకాంక్షలతో మేనిఫెస్టో రూపకల్పన ● తెలుగుదేశం, జనసేన, బీజేపీ ఉమ్మడి మేనిఫెస్టోను చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్



అమరావతి, సూర్య ప్రధాన ప్రతినిధి : టీడీపీ-జనసేన-బీజేపీ ఉమ్మడి మేనిఫెస్టో విడుదలైంది. ఉండవల్లిలోని చంద్రబాబు నివాసంలో మేనిఫెస్టో విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో చంద్రబాబు నాయుడు, పవన్ కల్యాణ్లతో పాటు బీజేపీ ముఖ్య నేతలు పాల్గొన్నారు. ప్రజల అవసరాలు, ఆకాంక్షలతో మేనిఫెస్టో రూపకల్పన చేశామన్నారు. మెగా డీఎస్సీ పైనే తొలి సంతకం ఉంటుందని చంద్రబాబు స్పష్టం చేశారు. తెలుగుదేశం, జనసేన, బీజేపీ ఉమ్మడి మేనిఫెస్టోను చంద్రబాబు, పవన్, సిద్ధార్థ్ సింగ్ విడుదల చేశారు. మూడు పార్టీలకు వచ్చిన వినతులతో మేనిఫెస్టో రూపొందించామని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. ప్రజల అవసరాలు, ఆకాంక్షలతో మేనిఫెస్టో రూపకల్పన చేశామన్నారు. ఏపీ భవిష్యత్తు కత్తి మొన మీద వేలాడుతోందని, గత ఐదేళ్లుగా రాష్ట్రంలో అశాంతి, అరాచకమే ఉందని నేతలు పేర్కొన్నారు. వైఎస్సార్సీపీ నాయకుడు జగన్ పేదలకు 10 రూపాయలు ఇచ్చి, 100 రూపాయలు కొట్టేశారని దుయ్యబట్టారు. పోలవరం, నదుల అనుసంధానాన్ని గోదాట్లో ముంచారని మండిపడ్డారు. అన్నక్యాంటీన్లు సహా వివిధ సంక్షేమ పథకాలను రద్దు చేశారని తెలిపారు. సగటున ప్రతి కుటుంబంపై 8 లక్షల మేర అప్పు ఉందని, అన్ని వర్గాలను జగన్ నాశనం చేశారన్నారు. విధ్వంస పాలన సాగనంపాలని, కూటమి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. సూపర్ సిక్స్, షణ్ముఖ వ్యూహం వంటివి ఇప్పటికే ప్రకటించామన్నారు. సమగ్ర ఇసుక విధానం అమలు చేస్తామన్నారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేస్తామని పవన్ స్పష్టం చేశారు. బీజేపీ దేశ స్థాయిలో ఇప్పటికే మేనిఫెస్టో విడుదల చేసిందని తెలుగుదేశం అధినేత చంద్రబాబు గుర్తు చేశారు. తెలుగుదేశం - జనసేన ప్రకటించే మేనిఫెస్టో కు బీజేపీ మద్దతు, సంపూర్ణ సహకారం ఉంటాయని స్పష్టం చేశారు. తెలుగుదేశం - జనసేన కసరత్తు చేసి మేనిఫెస్టో రూపకల్పన చేశామని బీజేపీ సూచనలు కూడా జోడించామన్నారు. ప్రజలను



గెలిపించేందుకే తమ కలయిక అని స్పష్టం చేశారు. ఈ రాష్ట్రాన్ని కాపాడేందుకే తామంతా సర్దుబాటు చేసుకున్నామని వివరించారు. 20 లక్షల మంది యువతకు ఉపాధి కల్పించి, నెలకు 3 వేలు చొప్పున నిరుద్యోగ భృతి ఇస్తామని హామీ ఇచ్చారు. మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితం సహా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తామని తెలిపారు. తల్లికి వందనం కింద ఒక్కో బిడ్డకు 15 వేలు ఇస్తామని ప్రకటించారు. స్కిల్ గణన చేపడతామని, ఎంఎస్ఎంఈలకు ప్రోత్సాహకాలు ఇస్తామన్నారు. 10 శాతం ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు అమలు చేస్తామని తెలిపారు. మెగా డీఎస్సీ మీదే తొలి సంతకమని స్పష్టం చేశారు. బీసీ సబ్ ప్లాన్ ద్వారా ఐదేళ్లల్లో 1.50 లక్షల కోట్లు ఖర్చు పెడతామని తెలుగుదేశం అధినేత చంద్రబాబు ప్రకటించారు. డ్వాక్రా మహిళలకు 10 లక్షల వరకు వడ్డీ లేని రుణాలు ఇస్తామని తెలిపారు. బీసీలకు 50 ఏళ్లకే పెన్షన్లు ఇవ్వడం సహా బీసీ కార్పోరేషన్లను ఆర్థికంగా బలోపేతం చేస్తామని వెల్లడించారు. బీసీల స్వయం ఉపాధి కోసం ఏడాదికి 10 వేల కోట్లు ఇస్తామని స్పష్టం చేశారు. ఆధునిక పని ముట్లతో ఆదరణ పథకం అమలు చేస్తామని హామీ ఇచ్చారు. పవర్ లూం, హ్యాండ్ లూంలకు కొంత మేర ఉచిత విద్యుత్ అందిస్తామన్నారు. మత్స్యకారులను ఆదుకుంటామని తేల్చిచెప్పారు. సంపద సృష్టిస్తూ ఆదాయాన్ని పంచుతామని ప్రకటించారు. సామాజిక పింఛన్లు రూ.4 వేలకు పెంపు, ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితం, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, దివ్యాంగులకు పింఛను రూ.6 వేలకు పెంపు, బీసీలకు 50 ఏళ్లకే పింఛను, యువతకు ఏటా 4 లక్షల చొప్పున ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు వంటివి ఇప్పటికే ప్రకటించారు. అదే విధంగా సామాజిక పింఛను 2024 ఏప్రిల్ నుంచే వర్తిస్తుందని తెలుగుదేశం ప్రకటించింది. ఆడబిడ్డ నిధి కింద 18 ఏళ్లు నిండిన ప్రతి మహిళకు నెలకు రూ.1500, నిరుద్యోగ యువతకు నెలకు రూ.3 వేల చొప్పున భృతి, తల్లికి వందనం కింద చదువుకుంటున్న పిల్లలకు ఏడాదికి రూ.15 వేల ఆర్థికసాయం, రైతులకు ఏడాదికి రూ.20 వేల చొప్పున పెట్టుబడి సాయం, వాలంటీర్ల గౌరవ వేతనం రూ.10 వేలకు పెంపు ఇప్పటికే ప్రకటించారు.

## పశ్చిమ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తా

### జై భీమ్ రావ్ భారత్ పార్టీ పశ్చిమ అభ్యర్థి పరసా సురేష్ కుమార్



విజయవాడ, సూర్య బ్యూరో ప్రతినిధి: పశ్చిమ నియోజకవర్గం ప్రజల సమస్యలపై సమగ్ర అవగాహన ఉన్న తనను గెలిపిస్తే పశ్చిమ నియోజకవర్గం అభివృద్ధికి కృషి చేస్తానని జై భీమ్ రావ్ భారత్ పార్టీ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పరసా సురేష్ కుమార్ చెప్పారు. మంగళవారం చిట్టినగర్ లోని తన ఎన్నికలకు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. పేద, మధ్యతరగతి ప్రజలు ఎక్కువగా ఉండే పశ్చిమ నియోజకవర్గంలో అనేక సమస్యలు తిష్ట వేసుకుని ఉన్నాయని, అయినా పాలకులు ఆయా సమస్యల పరిష్కారంలో విఫలమయ్యారని ఆయన విమర్శించారు. పశ్చిమ బిజెపి అభ్యర్థి సుజనా చౌదరి ధన బలంతో ప్రజల ఓట్లు కొని గెలవాలని చూస్తున్నారని విమర్శించారు. ఇటువంటి వ్యక్తిని ఎన్నుకోవడం సరైనది కాదని ఆయన అన్నారు. రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన జలీల్ ఖాన్ కూడా బ్యాంకులను మోసం చేసిన సుజనా చౌదరికి మద్దతు ప్రకటించడం సరైనది కాదని ఆయన విమర్శించారు. ఎన్నికల్లో ప్రజలు తమ పార్టీని కోటు గుర్తుపై ఓటు ముద్ర వేసి గెలిపించాలని సురేష్ కుమార్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## దళితులను వేధిస్తున్న వైసీపీని భూస్థాపితం చేయండి

### ప్రబుద్ధ రిపబ్లికన్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు చెన్నకేశవులు పిలుపు



విజయవాడ, సూర్య బ్యూరో ప్రతినిధి : దళితుల పట్ల చిన్నచూపు చేస్తూ గత ఐదేళ్లలో 28 మంది దళిత బిడ్డలను హత్య చేయించిన వైసీపీ పార్టీని భూస్థాపితం చేయాలని రాష్ట్ర ప్రజలకు ప్రబుద్ధ రిపబ్లికన్ పార్టీ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షులు డాక్టర్ దాసరి చెన్నకేశవులు పిలువునిచ్చారు. విజయవాడ నగరంలో ఏర్పాటు చేసిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ దళితుల పట్ల సీఎం జగన్ అమానుషంగా ప్రవర్తిస్తున్నారని విమర్శించారు. జగన్ పాలనలో 28మంది దళిత బిడ్డలు హత్యకు గురయ్యారని అన్నారు. ఒక దళితుడిని చంపి డోర్ డెలివరీ చేసిన ఎమ్మెల్సీ అనంతబాబును అందలం ఎక్కించడమే కాకుండా అతని భార్యకు రంపచోడవరం ఎమ్మెల్యే టికెట్ ఇవ్వడం జగన్ మనస్తత్వానికి నిదర్శనమని అన్నారు.

దళితులకు శిరోమండలం కేసులో శిక్ష పడ్డ ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులకు ఎమ్మెల్యే టికెట్ ఇచ్చి జగన్ ప్రోత్సహించడం దారుణమని విమర్శించారు.అలాగే 72 వేల కోట్ల ఎస్సీ సబ్ ప్లాన్ నిధులను దోచుకున్న జగన్ దళితులకు ద్రోహం చేస్తున్నారని విమర్శించారు.ఎన్నికల్లో ఏపీ యునైటెడ్ ఫ్రంట్ అభ్యర్థులను గెలిపించాలని ఆయన ప్రజలకు, బహుజన ప్రజా సంఘాలకు, ప్రజాస్వామిక వాదులకు నాయకులకు పిలువునిచ్చారు. రాష్ట్ర మాల మహాసభ వ్యవస్థాపక అధ్యక్షులు మల్లెల వెంకట్రావు సమావేశంలో మాట్లాడారు .ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో ప్రబుద్ధ రిపబ్లికన్ పార్టీ మంగళగిరి అసెంబ్లీ అభ్యర్థి గుర్రం రామారావు, విజయవాడ మాజీ మేయర్ తాడి శకుంతల, జయ బాబు ,ధనలక్ష్మి, కే .సాయి కుమారి, పి, ఆంజనేయులు, ప్రబుద్ధ రిపబ్లికన్ పార్టీ కోఆర్డినేటర్ పి. రాజారావు, ప్రకాశం జిల్లా అధ్యక్షులు ఎల్. శంకర్, నల్లవు జాలరావు ,పి. నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## వారి సేవలు అభినందనీయం

### ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.కెఎస్. జవహర్ రెడ్డి



వెలగపూడి, సూర్య ప్రధాన ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాధారణ పరిపాలన ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా విధులు నిర్వహించిన కె.ప్రవీణ్ కుమార్, సాధారణ పరిపాలన శాఖలో సహాయం కార్యదర్శిగా విధులు నిర్వహించిన ఆకుల వెంకట కనక దుర్గ వారి సర్వీసులో మెరుగైన సేవలు అందించారని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.కెఎస్.జవహర్ రెడ్డి కొనియాడారు. స్పెషల్ సిఎస్ కె.ప్రవీణ్ కుమార్, సహాయ కార్యదర్శి కనక దుర్గ పదవీ విరమణ సందర్భంగా సాధారణ పరిపాలన శాఖ ఆధ్వర్యంలో వారికి మంగళవారం వెలగపూడి రాష్ట్ర సచివాలయంలో ఘనంగా వీడ్కోలు సభ జరిగింది. ఈ వీడ్కోలు కార్యక్రమానికి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.కెఎస్. జవహర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ప్రవీణ్ కుమార్ వివిధ హోదాల్లో పని చేసి మెరుగైన సేవలు అందించారని పేర్కొన్నారు. ప్రతి ఉద్యోగి జీవితంలో పదవీ విరమణ అనేది తప్పని సరని,ఉద్యోగ విధులను మెరుగైన రీతిలో నిర్వహించడం ద్వారా మంచి మన్ననలు పొందవచ్చని తెలిపారు.1990లో ఐఏఎస్ కు ఎంపికైన ప్రవీణ్ కుమార్ తన ఉద్యోగ ప్రస్థానాన్ని రాజమండ్ర సబ్ కలక్టర గా మొదలు పెట్టారని గుర్తు చేశారు. ప్రవీణ్ కుమార్ మంచి మానవతా భావాలు గల వ్యక్తని కొనియాడారు. ప్రవీణ్ కుమార్ తన కేరీర్ వివిధ హోదాల్లో మెరుగైన సేవలు అందించారని పేర్కొన్నారు.ఆయన శేష జీవితమంతా సుఖ శాంతులతో ఆయురాగోగ్యాలతో సాగాలని సిఎస్. జవహర్ రెడ్డి ఆకాంక్షించారు. అదే విధంగా సహాయ కార్యదర్శిగా పనిచేసి పదవీ విరమణ చేసిన ఆకుల వెంకట కనకదుర్గ తన కేరీర్ లో మెరుగైన సేవలు అందించారని ఆమె సేవలను కొనియాడారు. ఆమె శేష జీవితం ఆయురారోగ్యాలతో ప్రశాంతంగా గడవాలని ఆకాంక్షిస్తున్నట్టు సిఎస్ జవహర్ రెడ్డి పేర్కొన్నారు. స్పెషల్ సిఎస్ గా పదవీ విరమణ చేసిన కె.ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ వివిధ శాఖల్లో వివిధ హోదాల్లో పనిచేసిన తనకు సహకరించిన అధికారులు,సిబ్బంది అందరికీ పేరు పేరున ధన్యవాధాలు తెలిపారు. ఉద్యోగులు టీంగా ఉండి సేవలు అందించగలిగితే ప్రభుత్వానికి మంచి సేవలను అందించ వచ్చని అన్నారు.తన కేరీర్ లో అధిక శాతం సర్వీసు ఐటి శాఖలో జరిగిందని గుర్తు చేశారు.తన కుటుంబంలో 10 మందికి పైగా అఖిల భారత అధికారులుగా సేవలందించారని వారిలో తాను 9వ వాడిని కాగా తన భార్య సునీత 10 వ్యక్తని అన్నారు. పదవీ విరమణ చేసిన కనకదుర్గ మాట్లాడుతూ తన కేరీర్ లో సహకరించిన అధికారులు, సిబ్బంది అందరకీ ధన్యవాదాలు తెలిపారు.

ఈకార్యక్రమంలో స్పెషల్ సిఎస్ రజత్ భార్గవ, సెక్రటరీ పొలిటికల్ డా.ఎన్. యువరాజ్, ముఖ్య కార్యదర్శి కె.సునీత తదితరులు మాట్లాడుతూ స్పెషల్ సిఎస్.ప్రవీణ్ కుమార్, సహాయ కార్యదర్శి ఎ.వెంకట కనకదుర్గ సేవలను ప్రత్యేకంగా కొనియాడారు. అనంతరం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.కెఎస్. జవహర్ రెడ్డి పదవీ విరమణ చేసిన ప్రవీణ్ కుమార్,వెంకట కనకదుర్గలను దుశ్శాలువ,జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సర్వీసెస్ శాఖ కార్యదర్శి పి.భాస్కర్ స్వాగతం పలికగా జిఏడి అదనపు కార్యదర్శి ఎన్.శ్రీనివాసులు వందన సమర్పణ చేశారు.ఇంకా ఈ కార్యక్రమంలో ఆర్టీఐ కమీషనర్లు రెహానా బేగం, డా.ఉదయ భాస్కర్, సాధారణ పరిపాలన శాఖకు చెందిన పలువురు అధికారులు, సిబ్బంది,సచివాలయం వివిధ విభాగాలకు చెందిన అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పేదల సంక్షేమమే ఎన్డీఏ లక్ష్యం

● ఏపీలో కూటమి ఉమ్మడి మ్యానిఫెస్టో విడుదల ● చంద్రబాబు, పవన్‌కల్యాణ్, బిజెపి రాష్ట్ర ఇన్ఛార్జ్ సిద్ధార్థనాథ్ సింగ్ ● రాష్ట్రాన్ని కాపాడుకోవడం కోసమే జతకట్టాం ● మేనిఫెస్టో పథకాలకు కేంద్రం సంపూర్ణ సహకారం ● ప్రజల రేపటి ఆకాంక్షలను సాకారం చేసే విధంగా మేనిఫెస్టో రూపకల్పన ● విధ్వంస పాలనను సాగనంపి రాష్ట్రాన్ని గాడిలో పెడతాం



అమరావతి: ఏపీ ఎన్నికల కు తెదేపా-భాజపా-జనసేన కూటమి ఉమ్మడి మ్యానిఫెస్టోను మంగళవారం విడుదల చేసింది. ఉండవల్లిలో తెదేపా అధినేత చంద్రబాబు నివాసంలో మూడు పార్టీల నేతలు దీన్ని ఆవిష్కరించారు. చంద్రబాబు, జనసేన అధినేత పవన్కల్యాణ్, భాజపా రాష్ట్ర ఇన్ఛార్జ్ సిద్ధార్థ్నాథ్ సింగ్ ఇతర ముఖ్య నేతలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. తెలుగు జాతికి పూర్వ వైభవం తీసుకురావాలన్న లక్ష్యంతోనే మూడు పార్టీలు కూటమిగా జట్టు కట్టామని చంద్రబాబు తెలిపారు. రాష్ట్రాన్ని కాపాడుకోవడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు. పేదల సంక్షేమం కోసం సూపర్ సిక్స్ పథకాలతో ముందుకొచ్చినట్లు చెప్పారు. మ్యానిఫెస్టో అమలుకు కేంద్రం సహకారం మెండుగా ఉంటుందని పేర్కొన్నారు. రేపటి ఆకాంక్షలను సాకారం చేసే విధంగా మ్యానిఫెస్టోను రూపొందించినట్లు పవన్ కల్యాణ్ తెలిపారు. రైతుల ఆత్మహత్యల్లో రాష్ట్రం మూడో స్థానంలో ఉందన్నారు. పోలవరం ప్రాజెక్టును గోదావరిలో ముంచారు. ప్రజా రాజధాని అమరావతిని విధ్వంసం చేశారు. వందకు పైగా సంక్షేమ కార్యక్రమాలు రద్దు చేశారు. లక్షలాది ఎకరాల ప్రజల ఆస్తులు కబ్జా చేశారు. స్థానిక సంస్థలకు కేంద్రం ఇచ్చిన రూ.12 వేల కోట్లు మళ్లించారు. రాష్ట్రాన్ని గాడిలో పెట్టేందుకు, విధ్వంస పాలనను సాగనంపేందుకు కూటమి ముందుకొచ్చింది అని పవన్ తెలిపారు.

**ఎన్డీయే హామీల్లో ముఖ్యమైనవి:** మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం. దీపం పథకం కింద ప్రతి ఇంటికి ఏడాదికి మూడు సిలిండర్లు ఉచితం. ఆడబిడ్డ నిధి కింద 18 ఏళ్ల నుంచి 59 ఏళ్ల వరకూ ప్రతి మహిళకు నెలకు రూ.1,500 చొప్పున ఏడాదికి రూ.18 వేలు అందజేత. నిరుద్యోగ యువతకు నెలకు రూ.3 వేల చొప్పున భృతి. యువతకు ఏటా 4 లక్షల చొప్పున ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు.

ప్రతి ఇంటికీ ఉచిత కుళాయి కనెక్షన్. స్వచ్ఛమైన తాగునీటి సరఫరా. తల్లికి వందనం కింద చదువుకుంటున్న పిల్లలకు ఒక్కొక్కరికి ఏడాదికి రూ.15 వేల చొప్పున ఆర్థిక సాయం. రైతులకు ఏడాదికి రూ.20 వేల చొప్పున పెట్టుబడి సాయం. ఆక్వారైతులకు రూ.1.50కే యూనిట్ విద్యుత్. పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు, గ్రామీణ ప్రాంతాల్లో 3 సెంట్లు ఇంటి జాగా ఇస్తాం. ఇప్పటికే మంజూరు చేసిన స్థలాల్లో ఇళ్లు కట్టించి ఇస్తాం. ఇసుక ఉచితం. భూ హక్కు చట్టం రద్దు. సముద్ర వేట విరామ సమయంలో మత్స్యకారులకు రూ.20వేల సాయం. వారిక వ్యతిరేకంగా తెచ్చిన 217 జీవో రద్దు. బోట్ల మరమ్మతులకు ఆర్థిక సాయం. చిరు వ్యాపారులకు వడ్డీలేని రుణాలు. బీసీల రక్షణకు ప్రత్యేక చట్టం. వృద్ధాప్య పింఛను నెలకు రూ.4వేలు, పెంచిన పింఛను ఏప్రిల్-2024 నుంచి అమలు. బీసీలకు 50 ఏళ్లకు నెలకు రూ.4వేల పింఛను.రాజధానిగా అమరావతి కొనసాగింపు. కలలకు రెక్కలు పథకం ద్వారా వడ్డీలేని రుణాలు. ఎంఎస్ఎంఈలు, అంకుర సంస్థలకు రూ.10లక్షల రాయితీ. ఎన్డీయే తెచ్చిన 10శాతం ఈబీసీ రిజర్వేషన్లు అమలు. చట్ట సభల్లో బీసీలకు 33 శాతం రిజర్వేషన్ల కోసం కేంద్రంతో సంప్రదింపులు. బీసీ సబ్ప్లాన్ ద్వారా ఐదేళ్లలో రూ.1.50లక్షల కోట్లు ఖర్చు. ఉద్యోగుల సీపీఎస్ సమీక్షించి సరైన పరిష్కార మార్గం సూచిస్తాం. ఔట్సోర్సింగ్, అంగన్వాడీ ఉద్యోగులకు న్యాయం చేస్తాం. వాలంటీర్లకు రూ.10వేల గౌరవ వేతనం. కాపు సంక్షేమం కోసం రూ.15వేల కోట్లు ఖర్చు చేస్తాం. ఆదరణ పథకం కింద ఏటా రూ.5వేల కోట్లతో పరికరాలు. అగ్రవర్ణాల్లో ఉండే పేదలకు కూడా న్యాయం చేస్తాం. దోబీ ఘాట్లకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్. ఆలయాల్లో పనిచేసే నాయీబ్రాహ్మణులకు రూ.25వేల గౌరవ వేతనం. గీత కార్మికులకు మద్యం దుకాణాల్లో 10శాతం రిజర్వేషన్లు. వడ్డెరలకు క్వారీల్లో 15శాతం రిజర్వేషన్లు. రాయల్టీ, సీనరేజీల్లో మినహాయింపు. స్వర్ణకారుల అభివృద్ధి కోసం ప్రత్యేక కార్పొరేషన్. ఇబ్బందుల్లో ఉన్న చేనేత, మరమగ్గాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్.

## రాష్ట్రంలో మద్య నిషేధం వెంటనే అమలు చేయాలి

### కళ్ళకు గంతలతో గాంధీ నాగరాజన్ నిరాహార దీక్ష



విజయవాడ , సూర్య ప్రధాన ప్రతినిధి : రాష్ట్రంలో మద్య నిషేధం వెంటనే అమలు చేస్తేనే ఎన్నికల్లో 100% పోలింగ్ జరుగుతుందని గాంధీ దేశం సోషల్ వెల్ఫేర్ ట్రస్ట్ అధ్యక్షులు గాంధీ నాగరాజన్ చెప్పారు. మంగళవారం ఊర్మిళా నగర్ లోని గాంధీ ట్రస్ట్ కార్యాలయంలో మహాత్మా గాంధీని గాడ్సే హత్య చేసిన 30వ తేదీని పురస్కరించుకొని దానికి నిరసనగా కళ్ళకు నల్ల రిబ్బన్ కట్టుకుని ఉదయం నుంచి సాయంత్రం వరకు గాంధీ నాగరాజన్ నిరాహార నిరసన దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన నాటినుండే దేశవ్యాప్తంగా, అలాగే రాష్ట్రంలోనూ మద్య నిషేధాన్ని అమలు చేయాలని తాను ఎన్నికలు కమిషన్కు గతంలో లేఖ రాయడం జరిగిందనీ అన్నారు. అయితే తన సూచనను పరిగణనలోకి తీసుకోపోవడం దారుణమని అన్నారు. కేవలం పోలింగ్ తేదీకి ముందు వెనక రోజుల్లో మద్య నిషేధాన్ని అమలు చేయడం వల్ల ఆశించిన ఫలితం రాదని అన్నారు. మద్యపానం వల్ల దేశంలో కోట్లాది కుటుంబాలు నాశనం అవుతున్నాయని గాంధీ నాగరాజన్ ఆవేదన వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో ట్రస్ట్ బాధ్యురాలు బంగారు భారతి తదితరులు పాల్గొన్నారు.

## సాయిబాబా సేవలు ప్రశంసనీయం



ఎన్‌టీఆర్ జిల్లా, సూర్య బ్యూరో ప్రతినిధి : సమాచార్, పౌర సంబంధాల శాఖలో ప్రచార సహాయకులు, దృశ్య శ్రవణ సూపర్‌వైజ్‌గా 33 సంవత్సరాల పాటు సుదీర్ఘ సేవలందించిన ఆగం సాయిబాబా ప్రభుత్వ ఉద్యోగులకు స్ఫూర్తిదాయ్కంగా నిలుస్తారని సామాచార్, పౌర సంబంధాల శాఖ కమిషనర్ టి.విజ్య కుమార్ రెడ్డి అన్నారు. ఎన్‌టీఆర్ జిల్లా సమాచార, పౌర సంబంధాల అధికారి కార్యాల్యంలో ఆడియో విజువల్ సూపర్‌వైజర్ (ఏవీఎస్)గా పనిచేసి పదవీ విరమణ చేసిన ఆగం సాయిబాబాకు ప్రభుత్వ అతిథిగృహ ఆవరణలో గల డీఐపీఆర్‌వో కార్యాల్యంలో మంగళవారం నిర్వహించిన అభినందన సభకు సమాచార, పౌర సంబంధాల శాఖ కమిషనర్ విజయ్ కుమార్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై సాయిబాబా దంపతుల్ని ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా నిలిచి సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవడంలో సమాచార శాఖ కీలకపాత్ర నిర్వహిస్తుందన్నారు. ప్రభుత్వ శాఖల్లో అత్యంత కీలకమైన సమాచార శాఖల్లో విధులు నిర్రిహించడం చాలా ఒత్తిడితో కూడుకున్నదన్నారు. 33 ఏళ్ల పాటు కాకినాడ, రాజమండ్రి, మచిలీపట్నం, విజయవాడల్లోని కార్యాలయాల్లో అలుపెరగని సేవలందించి ప్రభుత్వ పథకాలకు ప్రచారం కల్పించడం, ఛాయాచిత్ర ప్రదర్శన ఏర్పాటు చేయడం వంటి విషయాల్లో సాయిబాబా ప్రతిభ నేటితరం ఉద్యోగులు స్ఫూర్తిదాయకంగా తీసుకోవాల్సిన అవసరముందన్నారు. దాదావు 10 మందికిపైగా జిల్లా కలెక్టర్ వద్ద పినిచేసి ప్రతి ఒక్కరితో శభాష్ అనిపించుకొని నేడు పదవీ విరమణ చేస్తున్న సాయిబాబా సేవలను భవిషత్తులోలో సమాచార శాఖ వినియోగించుకుంటుందని అన్నారు. కార్యక్రమంలో సమాచార శాఖ అదనపు సంచాలకులు ఎల్.స్వర్ణలత సంయుక్త సంచాలకులు పి.కిరణకుమార్, టి.కస్తూరి, రీజనల్ ఇన్‌ఫర్‌మేషన్ ఇంజనీర్ సీవీ కృష్ణారెడ్డి, డిప్యూటీ డైరెక్టర్ బి.పూర్ణచంద్రరావు, అసిస్టెంట్ డైరెక్టర్లు ఎం.భాస్కర్ నారాయణ, జీవీ ప్రసాద్, డీఐపీఆర్‌వో యు.సురేంద్రనాథ్, డీపీఆర్‌వో ఎస్‌వీ మోహన్‌రావు, డివిజినల్ పీఆర్‌వో కె.రవి,పబ్లిసిటీ సహాయకులు వీవీప్రసాద్, కమిషనర్, రీజనల్ జాయింట్ డైరెక్టర్ సహాయ సంచాలకులు, జిల్లా హాజరయ్యారు.

## హజ్ యాత్రకు సర్వం సిద్ధం చేయాలి

● మొత్తం 2580 మంది హజ్ యాత్రికులు కాగా విజయవాడ ఎంబార్కేషన్ పాయింట్ నుండి 728 మంది ● హజ్ యాత్రకు మే 26 నుండి మే 9 మధ్యలో విజయవాడ నుండి బయలుదేరుతారు ● అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలి ● యాత్రను విజయవంతం చేయాలి ● మైనార్టీ సంక్షేమ శాఖ కార్యదర్శి హర్షవర్ధన్




విజయవాడ నుంచి సూర్య ప్రత్యేక ప్రతినిధి : హజ్ యాత్ర ను విజయవంతం చేయాలని, కేంద్ర, రాష్ట్ర శాఖల అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని మైనార్టీ సంక్షేమ శాఖ కార్యదర్శి హర్షవర్ధన్ ఆదేశించారు. హజ్ 2024 యాత్ర సఫలం చేయడంలో భాగంగా ఏపీ రాష్ట్ర హజ్ కమిటీ ఆధ్వర్యంలో మొదటి సన్నద్ధత సమావేశం విజయవాడలోని వించ్ పేటలోని సాజాహిర్ ముషాఫిర్ ఖానా లో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మైనార్టీ సంక్షేమ శాఖ కార్యదర్శి హర్షవర్ధన్ మాట్లాడుతూ హజ్ యాత్రకు ఈ ఏడాది కోటా 2902 మందికి గాను ఇప్పటి వరకు 2580 మంది నమోదు చేసుకున్నారన్నారు. విజయవాడ ఎంబార్కేషన్ పాయింట్ నుండి 728 మంది, హైదరాబాద్ ఎంబార్కేషన్ పాయింట్ నుండి 1118 మంది, బెంగుళూరు ఎంబార్కేషన్ పాయింట్ నుండి 725 మంది, చెన్నై ఎంబార్కేషన్ పాయింట్ నుండి 9 మంది హజ్ యాత్రకు బయలుదేరనున్నారని వివరించారు. హజ్ యాత్రికులు ఆయా ఎంబార్నేషన్ పాయింట్ల నుండి మే 26 నుండి జూన్ 9 మధ్య బయలుదేరుతారని, సుమారు 38 నుండి 42 రోజుల యాత్ర ముగించుకుని జూలై 1 నుండి 21 లోపు తిరిగి విజయవాడకు చేరుకుంటారని తెలిపారు. విజయవాడ ఎంబార్కేషన్ నుండి యాత్రికుల ప్రయాణానికి స్పైస్ జెట్ తన సేవలు అందించటానికి ముందుకు వచ్చినట్లు వివరించారు. హజ్ యాత్రికుల సౌకర్యం కొరకు గన్నవరం ఎయిర్ పోర్ట్ సమీపంలోని మదరసాలో వసతి ఏర్పాటు చేయనున్నామని మైనార్టీ సంక్షేమ శాఖ కార్యదర్శి హర్షవర్ధన్ తెలిపారు. మదర్సా వద్ద టెంట్లు, ఎయిర్ కూలర్లు సిద్ధం చేయాలని, పరిశుభ్రతకు పెద్ద పీట వేయాలని, అంతరాయం లేకుండ నిరంతరం విద్యుత్ సరఫరా జరిగేలా చర్యలు తీసుకోవాలని, నీటి సరఫరాకు చర్యలు తీసుకోవాలని హర్షవర్ధన్ ఆదేశించారు. అలాగే భద్రత చర్యల్లో భాగంగా మహిళా పోలీసులను సైతం ఏర్పాటు చేయాలని సూచించారు. యాత్రికులకు అసౌకర్యం కలగకుండా ఎయిర్ పోర్ట్ అధికారులు అవసరమైన సహాయ, సహకారాలు అందిస్తారని తెలిపారు. ఆర్టీసీ అధికారులు ఏసీ బస్సులను యాత్రికులను మదరసా నుండి గన్నవరం ఎయిర్ పోర్టుకు పంపించే సౌకర్యం కల్పిస్తున్నామన్నారు. హజ్ యాత్రికుల సౌకర్యార్థం 24 గంటలు పనిచేసేలా మదరసా వద్ద మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేసి అవసరమైన వారికి వ్యాక్సినేషన్, వైద్య సహాయం అందించాలని వైద్య, ఆరోగ్యశాఖాధికారులను ఆదేశించారు. హజ్ యాత్రికులు హ్యాండ్ బ్యాగేజి కింద 8 కేజీల బ్యాగ్, చెక్ ఇన్ లగేజీ కింద 20 కేజీల బరువున్న రెండు బ్యాగులు అనుమతి ఉందని చెప్పారు. ఎస్ బి ఐ బ్యాంక్ తమ శాఖ తాత్కాలిక సెంటర్ ఏర్పాటు చేయటం జరుగుతుందని తెలిపారు. హజ్ యాత్రికులు ప్రయాణానికి ముందే ఎస్ బి ఐ ఎకౌంట్ ను తమ స్వస్థలం వద్ద ఓపెన్ చేయించి ఉంచుకోవాలని సూచించారు. ఒక్కో యాత్రికునికి సుమారు రూ. 4లక్షల వరకు ఫారిన్ ఎక్స్ఛేంజ్ అందిస్తున్నట్లు చెప్పారు. ఫారిన్ ఎక్స్ఛేంజ్ కార్డులు కూడా యాత్రికులకు అందుబాటులో ఉంచామన్నారు. హజ్ యాత్రికులకు తిరుగు ప్రయాణంలో గన్నవరం ఎయిర్ పోర్ట్ వద్ద ప్రతి ఒక్కరికి 5 లీటర్ల జామ్ జామ్ క్యాన్లను అందిస్తామని హర్షవర్ధన్ తెలిపారు. సీఆర్డీఏ అడిషినల్ కమిషనర్ షేక్. హలీం బాషా, ఎయిర్ పోర్ట్ అథారిటీ అధికారి లక్ష్మీకాంత రెడ్డి, హజ్ కమిటీ స్టేట్ సభ్యులు, ఏపీ హజ్ కమిటీ ఎగ్జిక్యూటివ్ అధికారి ఎల్. అబ్దుల్ ఖాదర్, ఎస్బీఐ బ్యాంక్ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ ఎం. నాగవేణి, డిప్యూటీ జనరల్ మేనేజర్ మనీష్ కుమార్, హజ్ యాత్రకు సేవలందిస్తున్న ఎయిర్ లైన్స్ అధికారులు, గన్నవరం ఎయిర్ పోర్టు అథారిటీ, కస్టమ్స్, ఆర్టీసీ, పంచాయతీరాజ్, పోలీసు, వైద్యారోగ్యశాఖ, విద్యుత్ శాఖ, మున్సిపల్ శాఖ, ఆర్ అండ్ బీ, బీఎస్ఎన్ఎల్, ఫైర్ సర్వీసు వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు పాల్గొన్నారు.

# బిజినెస్

## సూచీలకు నష్టాలు : సెన్సెక్స్ 188 పాయింట్లు, నిఫ్టీ 38 పాయింట్ల చొప్పున నష్టం

ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు నష్టాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి సానుకూల సంకేతాలతో ఉదయం రాణించిన సూచీలు.. గరిష్ఠాల వద్ద మదుపరులు అమ్మకాలకు దిగడంతో ఆఖర్లో నష్టాల్లోకి జారుకున్నాయి. ముఖ్యంగా చివరి అరగంటలో సూచీలు ఒక్కసారిగా భారీగా కుదుపునకు లోనయ్యాయి. దీంతో ఇంట్రాడేలో 22,783.35 వద్ద సరికొత్త గరిష్ఠాలకు అందుకున్న నిఫ్టీ మళ్లీ 22,600 స్థాయికి చేరింది.సెన్సెక్స్ ఉదయం 74,800 పాయింట్ల వద్ద లాభాల్లో ప్రారంభమైంది. దాదాపు రోజంతా లాభాల్లోనే కొనసాగింది. ఇంట్రాడేలో 75,111.39 పాయింట్ల వద్ద గరిష్ఠాలను తాకిన సూచీ.. తర్వాత కుదేలైంది. చివరికి 188.50 పాయింట్ల నష్టంతో 74,482.78 వద్ద ముగిసింది. నిఫ్టీ 38.55 పాయింట్ల నష్టంతో 22,604.85 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 83.43గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో మహీంద్రా అండ్ మహీంద్రా, పవర్ గ్రిడ్ కార్పొరేషన్, బజాజ్ ఫిన్సర్వ్, ఇండస్ ఇండ్ బ్యాంక్, బజాజ్ ఫైనాన్స్ షేర్లు లాభపడగా.. టెక్ మహీంద్రా, జేఎస్డబ్ల్యూ స్టీల్, టాటా స్టీల్, హెచ్సీఎల్ టెక్నాలజీస్, సన్ఫార్మా ప్రధానంగా నష్టపోయాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 88.53 డాలర్లుగా కొనసాగుతోంది.




## టాటా ప్లే బింజ్‌లో డిస్కవరీ ప్లస్




డిస్కవరీ+తో టాటా ప్లే బింజ్ తన వినోద ప్రపంచాన్ని విస్తరించింది. ఎల్జి, శామ్సంగ్, ఆండ్రాయిడ్ స్మార్ట్ టీవీలతో సహా 4+ పరికరాలలో 30+ ప్రసిద్ధ జాతీయ, అంతర్జాతీయ, ప్రాంతీయ ఓటీటీ యాప్లను టాటా ప్లే బింజ్ అందిస్తోంది. గేమింగ్తో పాటు యాప్ల జాబితాలో యాపిల్ టీవీ+, డిస్నీ+ హాట్స్టార్, జీ5, లయన్స్గేట్ ప్లే, ఫ్యాన్కోడ్, సన్ నెక్స్ట్, ఆహా, ఫ్యూజ్+, హాల్మార్క్ మూవీస్ నౌ, పీటీసీ ప్లే, యానిమ్యాక్స్, వీఆర్ ఓటీటీ, స్టేజ్, రీల్ డ్రామా, చౌపల్, నమ్మ ఫ్లిక్స్, ప్లానెట్ మరాఠీ, మనోరమ మ్యాక్స్, ఐస్ట్రీమ్, తరంగ్ ప్లస్, హంగామా ప్లే, షిమారూమీ, క్యూరియాసిటీ స్ట్రీమ్, ఎపిక్ ఆన్, ట్రావెల్ఎక్స్పీ, డాక్యుబే, స్పోర్ట్స్ టీవీ, ప్లే ఫ్లిక్స్, క్లిక్, డిస్ట్రో టీవీ, మ్యాక్స్ ప్లేయర్ ఉన్నాయి. లైబ్రరీలో 8500+ గంటలకు పైచిలుకు కంటెంట్ ఉంది. తాజాగా 40కు పైగా జానర్లతో అందుబాటులోకి వచ్చిన డిస్కవరీ+తో విస్తృతమైన కంటెంట్ను వీక్షకులకు ఆసక్తి కలిగించే ప్రాధాన్యతలతో అందిస్తుంది. నేచర్, సైన్స్, హిస్టరీ, ఎక్స్ప్లోరేషన్ తదితరాలను, వివిధ సంస్కృతులు, జీవనశైలిలో ప్రత్యేకతలను సమగ్రంగా తెలియజేసే ఆకర్షణీయమైన డాక్యుమెంటరీలు, లీనమయ్యే రియాలిటీ షోలు, భారతదేశ ప్రజల హృదయాలను ఆకట్టుకునే కథనాలను అందించే అసలైన సిరీస్లను కలిగిన డిస్కవరీ+ విలక్షణమైన కంటెంట్కు నిధి అని చెప్పవచ్చు.మా కంటెంట్ ఆఫర్లను విస్తరించే దిశలో టాటా ప్లే బింజ్కు డిస్కవరీ+ని తీసుకు వచ్చి మరో అడుగు ముందుకు వేశాము. భాగస్వాముల సహకారంతో వివిధ జానర్లలో, స్థానిక భాషల్లోనూ వినోదాన్ని అందిస్తున్నాము. ఈ భాగస్వామ్య సహకారంతో విస్తృత శ్రేణిలో వినూత్న కథనాలను అందించేందుకు అవకాశం కలుగు తుంది. డిస్కవరీ+ అందించే వాటిలో అత్యుత్తమమైన వాటిని ఒకే చోట మా వీక్షకులు వీక్షిస్తారు అని మరో విజయవంతమైన ఈ భాగస్వామ్యం గురించి టాటా ప్లే చీఫ్ కమర్షియల్ మరియు కంటెంట్ ఆఫీసర్ పల్లవి పూరి ధీమా వ్యక్తం చేశారు.

## కమిన్స్ సరికొత్త సమ్మర్ కలెక్షన్ విడుదల




సఫిలో గ్రూప్లో ఒక భాగం, కళ్లజోళ్ల పరిశ్రమలో చక్కని గుర్తింపు కలిగిన సంస్థగా, అగ్రగామి డిజైన్, అత్యుత్తమ నాణ్యతకు పర్యాయపదంగా ఉన్న ఐకానిక్ ఐవేర్ బ్రాండ్ కరెరా ఐవేర్ తమ బ్రాండ్ ప్రచారకర్త ప్యాట్ కమిన్స్తో కలిసి సమ్మర్ కళ్లజోళ్ల కలెక్షన్ను కొత్తగా విడుదల చేసింది. సన్రైజర్స్ హైదరాబాద్ కెప్టెన్గా ప్రస్తుతం ఐపీఎల్లో ఆడుతున్న ఆస్ట్రేలియన్ జట్టు నాయకుడు వీటిని ఆవిష్కరించారు. బోల్డ్నెస్, క్రాఫ్టమెన్షిప్, మరియు శైలిని ప్రతిబింబించే కళ్లజోళ్ల కరెరా సమ్మర్ కలెక్షన్ డిజైన్ సరిహద్దులను అధిగమిస్తూ, పురుషులు మరియు మహిళలకు అసమానమైన విలక్షణతను అందిస్తోంది. తన భాగస్వామ్యం, సమ్మర్ కలెక్షన్పై ప్యాట్ కమిన్స్ మాట్లాడుతూ, కరెరా ప్రయాణంలో భాగమైనందుకు, అసాధారణమైన నాణ్యతను అందించడమే కాకుండా దృఢమైన వారసత్వంతో ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన బ్రాండ్కు ప్రాతినిధ్యం వహిస్తున్నందుకు నేను సంతోషిస్తున్నాను. అత్యుత్తమ శైలి ఆవిష్కరణ, శైలి మరియు నాణ్యతను కలిగి ఉంటుంది. వేసవి కలెక్షన్ నిజంగా కరెరా ఆత్మ సారాంశాన్ని సంగ్రహిస్తుంది. ప్రతి ఒక్కరూ వీటిని వినియోగించడాన్ని వీక్షించాలని కోరుకుంటున్నాను అని తెలిపారు.

### ఎసిటామినోఫెన్, ఐబుప్రూఫెన్ ట్యాబ్లెట్స్‌పై

## గ్లెన్మార్క్‌కు యూఎస్ఎఫ్డీఏ అనుమతి




మాహ్వాహ్, న్యూజెర్సీ, యూఎస్ఏ మరియు ముంబై, ఇండియా: గ్లెన్మార్క్ ఫార్మాస్యూటికల్స్ లిమిటెడ్ (గ్లెన్మార్క్)కు చెందిన ఎసిటామినోఫెన్ మరియు ఐబూప్రూఫెన్ ట్యాబ్లెట్స్ 250 ఎంజి 125 ఎంజి కి యునైటెడ్ స్టేట్స్ ఫుడ్ అండ్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ (యూఎస్ఎఫ్డీఏ) నుంచి తుది అనుమతులు లభించాయి. ఇది హాలియోన్ యూఎస్ హోల్డింగ్స్, ఎల్ఎల్సీకి చెందిన డ్యుయల్ యాక్షన్ గల ఎసిటామినోఫెన్ ట్యాబ్లెట్స్ ఎడ్విల్ -2 250 ఎంజి 125 ఎంజి కి బయోఈక్వివాలెంట్1 గా ఎఫ్డీఏ నిర్ధారించింది. గ్లెన్మార్క్కు చెందిన ఎసిటామినోఫెన్ మరియు ఐబూప్రూఫెన్ ట్యాబ్లెట్లు అమెరికాలో గ్లెన్మార్క్ థెరప్యూటిక్స్ ఇంక్, యూఎస్ఏ ద్వారా పంపిణీ చేయబడతాయి.

నీల్సన్ఐక్యూ సమగ్రపర్చిన డేటా ప్రకారం తాజాగా 2024 మార్చి 23తో ముగిసిన 52 వారాల వ్యవధికి గాను డ్యుయల్ యాక్షన్ గల ఎసిటామినోఫెన్ ట్యాబ్లెట్స్ ఎడ్విల్ 250 ఎంజి 125 ఎంజి మార్కెట్3 వార్షిక విక్రయాలు సుమారు 84.1 మిలియన్ డాలర్లుగా నమోదయ్యాయి.

ప్రస్తుతం గ్లెన్మార్క్ పోర్ట్ఫోలియోలో అమెరికా మార్కెట్లో పంపిణీ కోసం అనుమతులు గల ఉత్పత్తులు 195 ఉన్నాయి. ఈ ఇంటర్నల్ ఫైలింగ్స్తో పాటు తమ ప్రస్తుత ఉత్పత్తులు, పోర్ట్ఫోలియోను మరింతగా విస్తరించేందుకు ఎప్పటికప్పుడు ఇతర్రతా బైటి సంస్థలతో భాగస్వామ్య అవకాశాలను అందిపుచ్చుకోవడాన్ని గ్లెన్మార్క్ పరిశీలిస్తూ ఉంటుంది.

## హెూమ్ ఆడియో మార్కెట్‌లోకి బౌల్ట్




న్యూఢిల్లీ భారతదేశంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న వేరబుల్ బ్రాండ్ అనగానే మన అందరికి గుర్తుకు వచ్చేది బౌల్ట్. ఇప్పటికే ఎన్నో అద్భుతమైన ఉత్పత్తులను భారతీయులకు అందించిన బౌల్ట్... ఇప్పుడు రెండు సరికొత్త సౌండ్ బార్స్ ద్వారా హోమ్ ఆడియో మార్కెట్ లోకి ప్రవేశించింది. బౌల్ట్ ప్రవేశపెట్టినవి మొట్టమొదటి స్పేస్ ట్రాన్స్ఫర్మింగ్ సౌండ్బార్, బాస్బాక్స్ సౌండ్బార్. ఈ అత్యాధునిక హోమ్ ఆడియో పరికరాలతో ఇంటి వినోదాన్ని విప్లవాత్మకంగా మార్చాలని లక్ష్యంగా పెట్టుకుంది బౌల్ట్. మీరు లైవ్లీ పార్టీని ఇస్తున్నా లేదా కొంత సోలో మ్యూజిక్ టైమ్ని ఆస్వాదిస్తున్నా, బాస్ బ్యాక్స్ మీ సోనిక్ ఎన్కౌంటర్లను అద్భుతంగా పెంచి అసమానమైన ఆడియో అనుభవాన్ని మీకు అందిస్తుంది. స్మార్ట్ హోమ్ ఆడియో ఇండస్ట్రీలోకి బౌల్ట్ ప్రవేశిస్తున్న శుభ సందర్భంగా బౌల్ట్ సహ వ్యవస్థాపకుడు వరుణ్ గుప్తా మాట్లాడారు. ఆయన మాట్లాడుతూ..., టీడబ్ల్యూఎస్ విభాగంలో వినియోగదారుల నుండి అధిక మద్దతు మరియు ప్రేమను అందుకున్న తర్వాత, మేము స్మార్ట్ హోమ్ ఆడియో పరిశ్రమలోకి ప్రవేశించడం చాలా ఆనందంగా ఉంది. బాస్ బాక్స్ లాంచ్ మా ప్రయాణంలో ఒక ముఖ్యమైన మైలురాయిని సూచిస్తుంది. మేము మా ఉత్పత్తి సమర్పణలను విస్తరింపజేసేందుకు మరియు బాస్ బాక్స్ తో కొత్త బెంచ్మార్క్లను అందించడం ద్వారా హోమ్ ఆడియో ఎక్సలెన్స్ని అందజేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాము అని అన్నారు

## 2024 తొలి త్రైమాసికం ఫలితాలను ప్రకటించిన కేఎస్బీ లిమిటెడ్

వుణె : పంవులు, వాల్వుల ఉత్పత్తిలో ప్రత్యేకత సాధించిన కేఎస్బీ లిమిటెడ్ తన కార్యకలాపాల్లో ఒకవైపు వృద్ధిని, మరోవైపు స్థిరత్వాన్ని కూడా చూపిస్తూ 2024 మొదటి త్రైమాసికం ఫలితాలను విజయవంతంగా ప్రకటించింది. 2024 క్యూ1 అమ్మకాల ఆదాయం రూ.544.2 కోట్లు, ఇది 2023 క్యూ1లో ఇదే సమయంతో పోలిస్తే 11.2% ఎక్కువ. మహారాష్ట్ర ఎనర్జీ డెవలప్ మెంట్ ఏజెన్సీ నుంచి 2500 సోలార్ వాటర్ పంపింగ్ సిస్టంలకు పీఎం-కుసుమ్ 3 పథకం కింద రూ.63 కోట్లతో లెటర్ ఆఫ్ అవార్డు అందుకున్నారు. కేఎస్ బీ సౌదీ నుంచి రూ.11 కోట్ల విలువైన డీశాలినేషన్ ప్రాజెక్టుకు మొదటి ఆర్డర్ అందుకున్నారు. హైలైట్ ఆర్డర్లతో ఎనర్జీ సెగ్మెంట్ రూ.50 కోట్ల ఆర్డర్ ఇన్ టేక్ ను దాటింది. ఆ ఆర్డర్లు... జనరల్ ఎలక్ట్రిక్ నుంచి రూ.4.1 కోట్లు, హల్దియా పెట్రోకెమికల్స్ లిమిటెడ్ నుంచి హెచ్ జీ పంవుల కోసం రూ.5.6 కోట్ల ఎఫ్ జీడీ. ఏక్రెక్స్ 2024లో సుప్రీమ్ మోటార్ పంప్ డ్రైవ్ 2 తో క్యాలియో ప్రో, ఎటాలిన్ ఆవిష్కరణ, కేరళలోని కొచ్చిలో వన్ టీమ్, వన్ డ్రీమ్ అనే థీమ్ తో 33వ ఆలిండియా డీలర్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. డన్ అండ్ బ్రాడ్ స్ట్రీట్ 'ఈఎస్జీ లీడర్ షిప్ సమ్మిట్ 2024సలో 'ఈఎస్జీ ఛాంపియన్ ఆఫ్ ఇండియా 2024' అవార్డును గెలుచుకుంది.

ముంబై మరియు జైపూర్ లలో వునరుద్ధరించిన కార్యాలయాలను ప్రారంభించడం, భువనేశ్వర్ కోసం కొత్త కార్యాలయ ప్రదేశానికి అప్ గ్రేడ్ చేయడం, డైనమిక్ పని వాతావరణాన్ని సృష్టించడంలో మా ఎదుగుదల, అంకితభావాన్ని సూచిస్తుంది. 20204 మొదటి త్రైమాసికం ఫలితాలను సమగ్రంగా తెలియజేస్తూ కేఎస్బీ లిమిటెడ్ సేల్స్ అండ్ మార్కెటింగ్ విభాగాల వైస్ ప్రెసిడెంట్ ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ ఈ త్రైమాసికంలో మేము అమ్మకాల ఆదాయంలో స్థిరమైన వృద్ధిని నమోదు చేశాము. ఇది 2023 క్యూ1తో పోలిస్తే 11.2% ఎక్కువ. న్యూక్లియర్ ప్లాంట్ సెగ్మెంట్ యొక్క లైట్ వాటర్ అప్లికేషన్ లో మా ఇటీవలి ప్రయత్నం మా కొనసాగుతున్న విస్తరణ ప్రయత్నాలను తెలియజేస్తుంది. మా సోలార్ విభాగం కూడా గణనీయమైన వృద్ధిని సాధించింది, మెరుగైన, స్థిరమైన పరిష్కారాలను ప్రవేశపెట్టడంపై దృష్టి సారించిన భవిష్యత్తు వైపు మమ్మల్ని నడిపిస్తుంది. అనిఅన్నారు.

## ప్రీవేను ప్రవేశపెట్టిన బజాజ్ అలియంజ్ జనరల్ ఇన్సూరెన్స్




పుణే : భారతదేశంలోని ప్రముఖ ప్రైవేట్ జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీలలో ఒకటైన బజాజ్ అలియంజ్ జనరల్ ఇన్సూరెన్స్, నేడు ప్రీవే లాంచ్ను ప్రకటించింది, ఇది మరింత మరియు సాటిలేని కస్టమర్ సర్వీస్ ఎక్సలెన్స్కు యాక్సెస్ను అందించే ప్రత్యేక కస్టమర్ అనుభవ కార్యక్రమం. సాంప్రదాయకంగా, భారతదేశంలో, గత కొన్ని సంవత్సరాలుగా ఇన్సూరెన్స్ వ్యాప్తిని పెంచడం అనేది ప్రధానంగా మధ్యతరగతి, ఎగువ మధ్యతరగతి మరియు గ్రామీణ కస్టమర్లు ఉన్న టైర్ 2/టైర్ 3 ప్రాంతాలు మరియు గ్రామీణ మార్కెట్లలో గల కస్టమర్ బేస్పై ఎక్కువగా దృష్టి సారించింది. పైన పేర్కొన్న అన్ని కస్టమర్ విభాగాలలో ఇన్సూరెన్స్ వ్యాప్తి పెంచడంపై బజాజ్ అలియంజ్ జనరల్ ఇన్సూరెన్స్ దాని బలమైన దృష్టితో పాటు, ఇప్పుడు మెరుగైన కవరేజ్ పరిమితులతో సాధారణంగా ఇన్సూరెన్స్ పరిష్కారాలు అవసరమయ్యే ప్రత్యేక విభాగాన్ని కూడా కస్టమర్లకు అందిస్తుంది. అటువంటి వివేకవంతమైన కస్టమర్ల ఆర్థిక మరియు జీవనశైలి ప్రాధాన్యతలతో అనుగుణంగా ఉండే బహుముఖ అవసరాలు మరియు సమగ్ర రక్షణను గుర్తిస్తూ, ప్రీవే సాంప్రదాయక ఇన్సూరెన్స్ ఆఫర్లకు మించి ఉంటుంది. ప్రీవేలో భాగంగా ఉండటం ద్వారా, కస్టమర్లు ప్రత్యేకమైన మరియు ప్రాధాన్యతగల ఇన్సూరెన్స్ సేవలకు యాక్సెస్ పొందుతారు, వారి అవసరాలు ఖచ్చితంగా నెరవేర్చబడతాయి.

ప్రీవేలో భాగం కావడానికి, కస్టమర్లు తమ నిర్దిష్ట అవసరాలకు అనుగుణంగా హెల్త్, హోమ్, మోటార్, పర్సనల్ యాక్సిడెంట్ మరియు సైబర్, ఇన్సూరెన్స్ వ్యాప్తంగా అనేక ప్రోడక్టుల నుండి ఎంచుకునే సౌలభ్యం కలిగి ఉంటారు.

## టైటాన్ నుంచి సిరామిక్ ఫ్యూజన్ కొత్త కలెక్షన్ విడుదల



టైటాన్ తన సిరామిక్ ఫ్యూజన్ ఆటోమేటిక్స్ కలెక్షన్ కు కొత్త వాచీలను పరిచయం చేసింది, ఇక్కడ అధునాతనత సజావుగా ఆవిష్కరణలను కలుస్తుంది. ఈ సంవత్సరం ఆటోమేటిక్స్కి దృఢమైన దృష్టితో, ఈ కలెక్షన్ ఒక ముఖ్యమైన మైలురాయిని సూచిస్తుంది, బ్రాండ్ దాని యొక్క రెండు బలమైన నైపుణ్యాలు - సిరామిక్ బిల్డ్ మరియు ఇన్-హౌస్ ఆటోమేటిక్ మూవ్మెంట్ లను మిళితం చేసి , సరికొత్త డిజైన్ల ను విడుదల చేసింది. ఈ కలెక్షన్ టైటాన్ యొక్క పనితనం పట్ల అంకితభావాన్ని ప్రదర్శించడమే కాకుండా అంతర్గత ఆటోమేటిక్ క్యాలిబర్తో సిరామిక్ ఫ్యూజన్ను కూడా పరిచయం చేస్తుంది. సిరామిక్ ఫ్యూజన్ ఆటోమేటిక్స్ వాచ్ కలెక్షన్ సిరామిక్ యొక్క ప్రత్యేక లక్షణాలను-మన్నిక, స్క్రాచ్ రెసిస్టెన్స్, తేలికపాటి అనుభూతి, హైపోఅలెర్జెనిక్ లక్షణాలు మరియు రంగు ఎంపికల శ్రేణిని వాటి యాజమాన్య ఆటోమేటిక్ కదలికతో మిళితం చేస్తుంది. ఈ కలెక్షన్ లోని ప్రతి టైమ్పీస్ కేవలం నమ్మదగిన అనుబంధం కంటే ఎక్కువ ప్రాతినిధ్యం వహిస్తుంది; ఇది ఒక స్టేట్మెంట్ను కలుపుతుంది-డిజైన్, టెక్నాలజీ మరియు కాలాతీత చక్కదనం యొక్క కలయిక గా ఉంటుంది. దీని ధర రూ. 24,995 మరియు రూ. 26,995 మధ్య ఉంటుంది. సెరామిక్ ఫ్యూజన్ ఆటోమేటిక్స్ వాచ్ కలెక్షన్ అద్భుతమైన ఆటోమేటిక్ వాచ్లతో నిండిన సంవత్సరానికి మార్గం సుగమం చేస్తోంది.

## భారత్‌లో డ్రగ్ సొలిక్వా

సనోఫీ ఇండియా లిమిటెడ్ గత ఏడాది ప్రారంభంలో సెంట్రల్ డ్రగ్స్ స్టాండర్డ్ కంట్రోల్ ఆర్గనైజేషన్ నుండి మార్కెటింగ్ అనుమతిని పొందిన తర్వాత తన కొత్త డయాబెటిస్ డ్రగ్ సొలిక్వాని విడుదల చేసింది. స్థూలకాయం, టైప్ 2 డయాబెటిస్ మెల్లిటస్ ఉన్న పెద్దలకు ఆహారం, వ్యాయామానికి అను బంధంగా గ్లైసెమిక్ నియంత్రణను మెరుగుపరచడానికి, నోటి మాత్రలు లేదా ఇంజెక్షన్ చికిత్సలపై తగినంతగా నియంత్రించబడని వారిలో చికిత్స గా సొలిక్వా సూచించబడుతుంది. టైప్ 2 డయాబెటిస్తో జీవించడం సంక్లిష్టంగా మరియు భారంగా మారవచ్చు. అనేక ఔషధాలను తీసుకునే ఓ పెద్ద విభాగానికి చెందిన రోగులు వారు తమ రక్తంలో చక్కెరను నియంత్రణలో ఉంచుకోవడానికి కష్టపడుతు న్నప్పటికీ. బరువు పెరగడం, హైపోగ్లైసీమియా, పలు ఇంజెక్షన్ ప్రిక్స్ లను ఎదుర్కోవలసి ఉంటుంది. సరైన గ్లైసె మిక్ (బ్లడ్ షుగర్) నియంత్రణను చేరుకోవడంలో, నిర్వహించడంలో వారికి సహాయపడటం, అటువంటి ఆందోళన లను అదుపులో ఉంచుకోవడం ఈ సమయవు అవసరంగా మారింది. సొలిక్వా రోగులకు నిరంతర రక్త చక్కెర ని యంత్రణను అందించడం ద్వారా ఈ సంక్లిష్టతలను సులభతరం చేస్తుంది. ఒకసారి తీసుకునే రోజువారీ ఇంజెక్షన్ సరళంగా ఉంటూ, రోజంతా పని చేస్తూ వారి జీవనశైలికి సజావుగా సరిపోతుంది. వారి మధుమేహ నిర్వహణ యొక్క సంక్లిష్టతను అధిగమించడంలో వారికి సహాయపడుతుంది.

## లైఫ్ స్టైల్‌లో కారెరా ఐవేర్‌ను విడుదల చేసిన ప్యాట్ కమ్మిన్స్



హైదరాబాద్ః భారతదేశంలోని ప్రముఖ ఫ్యాషన్ డెస్టినేషన్లలో ఒకటైన లైఫ్స్టైల్, హైదరాబాద్ లోని బేగంపేట్ స్టోర్లో కారెరా ఐవేర్ను విడుదల చేస్తున్నట్లు వెల్లడించింది . ఇది భారతదేశ వ్యాప్తంగా లైఫ్స్టైల్లో బ్రాండ్ యొక్క అరంగేట్రంను సూచిస్తుంది. ప్రముఖ ఆస్ట్రేలియన్ క్రికెటర్ మరియు కారెరా బ్రాండ్ అంబాసిడర్ - పాట్ కమ్మిన్స్ చేత ఇది ప్రారంభించబడింది. ఇనార్బిట్ స్టోర్లో కూడా ప్రత్యేకంగా కమ్మిన్స్ కనిపించారు, లైఫ్స్టైల్లో కారెరా ఆవిష్కరణకు మరింత ఉత్సాహాన్ని తీసుకువచ్చారు. ప్రపంచవ్యాప్తంగా అత్యంత ప్రజాదరణ పొందిన కళ్లజోడు బ్రాండ్లలో ఒకటిగా ప్రసిద్ధి చెందిన కారెరా ఐవేర్, అధిక-నాణ్యత, ధరించేవారికి తేలికైన అనుభవాన్ని అందించడంతో పాటుగా గర్వాన్ని అందిస్తుంది. విలక్షణమైన డిజైన్లు మరియు శ్రేష్ఠత పట్ల అచంచలమైన నిబద్ధతకు ప్రసిద్ధి చెందిన కారెరా, భారతదేశంలో లైఫ్స్టైల్ యొక్క ఫ్యాషన్ ఆఫర్లను మరింత మెరుగుపరుస్తూ, ఆకట్టుకునే స్టైలిష్ సన్గ్లాసెస్ మరియు రోజువారీ కళ్లద్దాలను పరిచయం చేసింది.ఈ ప్రారంభం గురించి లైఫ్స్టైల్ మార్కెటింగ్ అసిస్టెంట్ వైస్ ప్రెసిడెంట్ రోహిణి హల్దియా మాట్లాడుతూ, హైదరాబాద్లోని మా లైఫ్స్టైల్ స్టోర్ ద్వారా భారతదేశంలోని మా కస్టమర్లకు కారెరా ఐవేర్ను పరిచయం చేయడానికి మేము సంతోషిస్తున్నాము. కారెరా యొక్క స్పోర్ట్స్ హెరిటేజ్ మరియు ఫ్యాషన్-ఫార్వర్డ్ డిజైన్ల సమ్మేళనం సరికొత్త ట్రెండ్లు మరియు ప్రీమియం బ్రాండ్లను అందించాలనే లైఫ్స్టైల్ యొక్క నిబద్ధతతో సంపూర్ణంగా సమలేఖనం చేయబడింది. కళ్లజోడులో స్టైల్ మరియు ఫంక్షనాలిటీ రెండింటినీ కోరుకునే మా కస్టమర్ల నడుమ కారెరా గట్టిగా ప్రతిధ్వనిస్తుందని మేము నమ్ముతున్నాము అని అన్నారు. ఆస్ట్రేలియన్ క్రికెటర్ పాట్ కమ్మిన్స్ మాట్లాడుతూ , లైఫ్స్టైల్ వద్ద కారెరా అందుబాటులోకి వస్తోన్న వేళ, ఈ ప్రయాణంలో నేను భాగమైనందుకు థ్రిల్గా ఉన్నాను. హద్దులు అధిగమించటం లో కారెరా వారసత్వం మరియు శ్రేష్ఠత పట్ల దాని నిబద్ధత నాతో లోతుగా ప్రతిధ్వనిస్తుంది. లైఫ్ స్టైల్ యొక్క వినియోగదారులు కారెరా యొక్క ఐకానిక్ కళ్లజోడును స్వీకరిస్తారని , ప్రత్యేకంగా నిలబడటానికి ధైర్యం చేసే వారి కోసం రూపొందించబడిన వీటిని ఆదరిస్తారని నేను నమ్ముతున్నాను.. అని అన్నారు.

## డిజిటల్ బ్యాంకింగ్‌పై హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ అవగాహన

డిజిటల్ బ్యాంకింగ్ అవగాహన డ్రైవ్లో భాగంగా హెచ్డీఎఫ్సీ బ్యాంక్, భారతదేశంలో సురక్షిత బ్యాంకింగ్ వరాప్లను నిర్వహించింది. సురక్షితమైన డిజిటల్ బ్యాంకింగ్ పద్ధతులపై 2,00,224 మంది పౌరులకు అవగాహన కల్పించేందుకు బ్యాంక్ దేశవ్యాప్తగా16,600 వరాప్లను నిర్వహించింది. ఈ వరాప్లను పాఠశాల, కళాశాలల విద్యార్థులకు, చట్టాలను జారీ చేసే సంస్థలకు, సీనియర్ సిటిజన్లకు, స్వయం సహాయక బృందాలకు, వినియోగదారులకు మరియు ఉద్యోగులకు అవగాహన కల్పించేందుకు నిర్వహించారు. ఈ క్రియాశీలక వరాప్ల ద్వారా ఇందులో పాల్గొన్న వారు సైబర్ మోసాల బారిన పడకుండా, సురక్షితమైన డిజిటల్ బ్యాంకింగ్ పద్ధతులపై విలువైన విషయాలను తెలుసుకున్నారు.వరాప్లలో నిజ జీవిత ఉదాహరణలు, కథనాలు మరియు వీడియోలు ఉన్నాయి. మోసగాళ్లు ఉపయోగించే వివిధ రకాల మోసాలను అర్థం చేసుకోవడంలో సహాయపడేలా నిర్వహించిన కార్యశాలలో అటువంటి మోసాల నుంచి ఎలా సురక్షితంగా ఉండాలనే దానిపై చిట్కాలు ఉన్నాయి. హెచ్డీఎఫ్సీ బ్యాంక్ గత నాలుగేళ్లుగా దేశవ్యాప్తంగా వివిధ ప్రదేశాలలో సెక్యూర్ బ్యాంకింగ్ ప్రయత్నాలలో భాగంగా సైబర్ ఫ్రాడ్ అవేర్నెస్ వరాప్లను నిర్వహిస్తోంది. వరాప్ సంబంధిత అంశాల శ్రేణిని కవర్ చేసి, డిజిటల్ భద్రతపై చక్కని అవగాహనను కల్పించింది.




## క్యాటలిస్ట్ జెమ్‌తో ఎంపవర్ ఫైనాన్సింగ్ భాగస్వామ్యం



బెంగుళూరు : ఎంపవర్ ఫైనాన్సింగ్, ఒక మిషన్-ఆధారిత ఫిన్టెక్ సంస్థ మరియు అంతర్జాతీయ విద్యార్థులకు నో-కాసిగ్నర్ లోన్లను అందించే ప్రముఖ ప్రొవైడర్, అంతర్జాతీయ విద్యార్థుల విద్యా ప్రయాణాలను సులభతరం చేసే క్యాటలిస్ట్ జెమ్ సంస్థతో భాగస్వామ్యాన్ని ప్రకటించింది. యుఎస్ . ఆధారిత సంస్థలు ఈ వ్యూహాత్మక కూటమి యుఎస్ వీసా దరఖాస్తు ప్రక్రియను నావిగేట్ చేయడంలో మరియు వారి ఎఫ్-1 విద్యార్థి వీసాలను సురక్షితం చేయడంలో ప్రపంచవ్యాప్తంగా అధిక-సాధించే విద్యార్థులకు సహాయం చేయడం లక్ష్యంగా పెట్టుకుంది. క్యాటలిస్ట్ జెమ్ తో మా భాగస్వామ్యం ఎంపవర్ వినియోగదారులకు నిధులకు మించిన ప్రయోజనాలను ఎలా అందిస్తుంది అనేదానికి మరో ఉదాహరణ అని ఎంపవర్ఫైనాన్సింగ్లో ఉత్పత్తి మరియు డిజిటల్ ప్లాట్ఫారమ్ల అధిపతి లిసా కప్లాన్ అన్నారు. కాటలిస్ట్ జెమ్ వ్యవస్థాపకుడు సిఈఓ జాన్ ఎవాన్స్ మాట్లాడుతూ క్యాటలిస్ట్ జెమ్ ప్రపంచ స్థాయి నైపుణ్యం మా కస్టమర్లు వారి వీసా ఇంటర్వ్యూల కోసం సిద్ధం చేయడంలో సహాయపడుతుంది, ఇది విదేశాల్లో చదువుకోవాలనే వారి కలను సాకారం చేసుకోవడంలో కీలక దశ. ఈ సహకారం ప్రపంచవ్యాప్తంగా ఉన్న వేలాది మంది అంతర్జాతీయ విద్యార్థులకు సంక్లిష్టమైన వీసా ప్రక్రియను విశ్వాసంతో నావిగేట్ చేయడంలో సహాయపడుతుందన్నారు.

## విభిన్న వ్యాపారాలలో కెఫిన్ టెక్నాలజీస్ మార్జిన్ విస్తరణ

ముంబై : కెఫిన్ టెక్నాలజీస్ లిమిటెడ్ ఈ రోజు మార్చి 31, 2024తో ముగిసిన త్రైమాసికం మరియు సంవత్సరానికి ఆర్థిక ఫలితాలను ప్రకటించింది. తన కార్యకలాపాల ద్వారా వచ్చే ఆదాయం 24.7% వృద్ధితో రూ 2,283.4 మిలియన్లకు చేరుకుంది ఈబిఐటిడిఏ రూ 1,046.0 మిలియన్లు, 24.8% మార్జిన్ 45.8%గా ఉంది. పాట్ 744.7 మిలియన్లు, 30.6% మార్జిన్ 32.6% కాగా డైల్యూటెడ్ ఈపీఎస్ రై 4.32, 30.2% తన కార్యకలాపాల ద్వారా వచ్చే ఆదాయం 16.3% వృద్ధితో రూ 8,375.3 మిలియన్లకు చేరుకుంది. అలాగే అంతర్జాతీయ మరియు ఇతర పెట్టుబడిదారుల పరిష్కారాల ఆదాయం 35.3% వాస్ ఆదాయం 32.8% పెరిగింది , ప్రతి షేరుకు రూ 5.75 డివిడెండ్ ప్రతిపాదిత మరియు బోర్డు ద్వారా ప్రకటించబడింది, షేర్ హోల్డర్ల ఆమోదానికి లోబడి మొత్తం ఆదాయంలో దేశీయేతర మ్యూచువల్ ఫండ్ రాబడి వాటా ఆర్థిక ఏడాది 24లో 31%గా ఉంది.

## చౌమాన్‌లో సరికొత్త రుచుల పరిచయం




తీపి ముగింపు లేకుండా భోజనం ఎప్పుడూ పూర్తి కాదు. జీవితం యొక్క మధురమైన పార్శ్వం పట్ల మక్కువ ఉన్నవారి కోసమే , చౌమాన్ హైదరాబాద్ మొట్టమొదటిసారిగా రుచికరమైన డెజర్ట్ల శ్రేణిని ఆవిష్కరించింది! ఐదు కొత్త ఆహ్లాదకరమైన స్వీట్ ట్రీట్లను ప్రారంభించడంతో, చౌమాన్ తమ డైనింగ్ అనుభవాన్ని వునర్నిర్వచించటానికి సిద్ధంగా వుంది, తమ మాస్టర్ చెఫ్లచే అత్యంత సూక్ష్మంగా రూపొందించబడిన రుచుల కలయికను పరిచయం చేసింది. హనీకాంబ్ తో కోకోనట్ పైనాపిల్ పన్నాకోటా, స్ట్రాబెర్రీ పన్నాకోటా, దర్సాన్తో వైట్ చాక్లెట్ మూసీ, చాక్లెట్ మూసీ మరియు కాఫీ పర్ఫెట్లతో కూడిన మా సరికొత్త డెజర్ట్ కలెక్షన్ లో మీ తియ్యటి రుచులను ఆస్వాదించండి . తియ్యందనాలతో కూడిన కలినరీ ప్రయాణాన్ని ప్రారంభించమని చౌమాన్ మిమ్మల్ని ఆహ్వానిస్తున్నాడు. మీరు క్లాసిక్ చాక్లెట్ను ఇష్టపడుతున్నా లేదా మరింత సాహసోపేతమైనదాన్ని కోరుకున్నా, మా కొత్త డెజర్ట్ ఎంపిక ప్రతి ఒక్కరినీ సంతృప్తిపరుస్తుంది. ఈ రోజే చౌమాన్ హైదరాబాద్లో రుచుల కలయికను ఆస్వాదించండి !

## హై-టెక్ సిటీ కేర్‌లో ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డైజెస్టివ్ డిసీజెస్ అండ్ లివర్ ట్రాన్స్‌ప్లాంటేషన్



హైదరాబాద్ - భారతదేశంలోని ప్రముఖ మల్టీ-స్పెషాలిటీ హెల్త్కేర్ గ్రూప్ అయిన కేర్ హాస్పిటల్స్, కేర్ఇన్స్టిట్యూట్ ఆఫ్ డైజెస్టివ్ డిసీజెస్ మరియు లివర్ ట్రాన్స్ప్లాంటేషన్ని వారి హైటెక్ సిటీ, హైదరాబాద్ ఫెసిలిటీలో ప్రారంభించింది. కేర్ హాస్పిటల్స్ గ్రూప్ సిఈఓ జస్దీప్ సింగ్ మరియు కేర్ ఇన్స్టిట్యూట్ యొక్క క్లినికల్ డైరెక్టర్ హెచ్ఓడి డాక్టర్ మహమ్మద్ అబ్దున్ నయీం సమక్షంలో క్వాలిటీ కేర్ ఇండియా లిమిటెడ్ చైర్మన్ మరియు నాన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ కె. హరి ప్రసాద్ ఈ సంస్థను ప్రారంభించారు. డైజెస్టివ్ డిసీజెస్ మరియు లివర్ ట్రాన్స్ప్లాంట్, కేర్ హాస్పిటల్స్ మరియు ఇతర ముఖ్య ప్రముఖులు. ఈ పొడిగింపు భారతదేశం అంతటా కేర్ హాస్పిటల్స్ గ్రూప్ కోసం ఆరవ కాలేయ మార్పిడి కేంద్రం, ఇది కేర్ హాస్పిటల్స్ అందించే అసాధారణమైన ఆరోగ్య సంరక్షణ సేవల నిరంతరాయంగా ఒక ముఖ్యమైన మైలురాయిని సూచిస్తుంది.ఈ కేర్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ డైజెస్టివ్ డిసీజెస్ అండ్ లివర్ ట్రాన్స్ప్లాంటేషన్, లో కాలేయ మార్పిడి, హెపాటో-ప్యాంక్రియాటో-బిలియరీ , గ్యాస్ట్రోఇంటెస్టినల్ సర్జరీలలో నిపుణత కలిగిన భారతదేశం యొక్క అత్యంత అర్హత కలిగిన మరియు అత్యంత అనుభవజ్ఞులైన సర్జన్ల బృందంచే ఆధారితమైనది, ఇది ప్రముఖ కేంద్రాలలో ఒకటి. భారతదేశంలో కాలేయ మార్పిడి కోసం. ఇది కాలేయం, జీర్ణకోశ మరియు ప్యాంక్రియాటిక్ వ్యాధులకు అత్యంత ఖచ్చితత్వంతో సమగ్ర సంరక్షణను అందిస్తుంది, రోగులకు సాధ్యమైనంత ఉత్తమమైన ఫలితాలను అందిస్తుంది.క్వాలిటీ కేర్ ఇండియా లిమిటెడ్ ఛైర్మన్ మరియు నాన్-ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ కె. హరి ప్రసాద్ మాట్లాడుతూ, కేర్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ డైజెస్టివ్ డిసీజెస్ అండ్ లివర్ ట్రాన్స్ప్లాంటేషన్ ప్రారంభం ప్రపంచ స్థాయి ఆరోగ్య సంరక్షణ సేవలను అందించడంలో మా నిబద్ధతను నొక్కి చెబుతుంది. ఈ విస్తరణ మా అంకితభావాన్ని వునరుద్ఘాటిస్తుంది. మా కమ్యూనిటీల పెరుగుతున్న ఆరోగ్య సంరక్షణ అవసరాలను పరిష్కరించడానికి మా శ్రేష్ఠత మరియు ఆవిష్కరణలు మా ఆరోగ్య సంరక్షణ సేవల నాణ్యతను నిరంతరం పెంచడానికి మమ్మల్ని నడిపిస్తాయి. అని వివరించారు.

## ఐఎండీబీ పాపులర్ ఇండియన్ సెలబ్రిటీల జాబితా సమంత



ఈ వారం ఐఎండీబీ పావులర్ ఇండియన్ సెలబ్రిటీస్ లిస్ట్ లో నటి సమంత రూత్ ప్రభు 4వ స్థానంలో నిలిచారు. సమంత ఈ మధ్యనే తన బర్త్ డే సందర్భంగా బంగారం సినిమా పోస్టర్ ను షేర్ చేసింది. దీంతో పాటు సమంత, వరుణ్ ధావన్ తో కలిసి ఇండియన్ స్పై థ్రిల్లర్ సిటాడెల్: హనీ బన్నీ లో నటిస్తోంది. ఇది అమెరికన్ సిరీస్ సిటాడెల్ స్పిన్-ఆఫ్. 'లపాటా లేడీస్' లో ఫూల్ కుమారి పాత్రతో గుర్తింపు తెచ్చుకున్న నటి నితాన్షి గోయల్ ఇటీవల ఓటీటీ ప్లాట్ఫామ్ లో విడుదలైన చిత్రంతో 8వ స్థానాన్ని దక్కించుకుంది. శోభితా ధూళిపాళ వరుసగా నాలుగో వారం అగ్రస్థానంలో నిలవగా, షారుఖ్ ఖాన్, దీపికా పదుకొణె, అమీర్ ఖాన్ వరుసగా రెండు, ఏడు, పదో ర్యాంకులు దక్కించుకున్నారు.

# ముస్లింల మద్దతు ఎప్పటికీ కాంగ్రెస్‌కే ఉంటుంది

తెలంగాణ బ్యూరో్ ప్రతినిధి:లోక్ సభ ఎన్నికలకు రెండు వారాల సమయం కూడా లేదు. అన్ని పార్టీలు ఎన్నికల్లో విజయం కోసం సర్వ శక్తులు ఒడ్డుతున్నాయి. సాధారణంగానే బీజేపీకి హిందూ ఓట్ బ్యాంక్ ఉంటుంది. కాంగ్రెస్ పార్టీతో పాటు ఇతర ప్రాంతీయ పార్టీలు ముస్లిం ఓటర్లను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తుంటాయి. ముస్లిం ఓట్లు పడితే విజయావకాశాలు ఎక్కువగా ఉంటాయని అన్ని పార్టీలు భావిస్తుంటాయి. తాజాగా తెలంగాణ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కూడా ముస్లింలను ప్రసన్నం చేసుకునేలా వ్యాఖ్యలు చేశారు. ఖమ్మం లోక్ సభ నియోజకవర్గ పరిధిలో జరిగిన ప్రచార కార్యక్రమంలో తుమ్మల పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ముస్లింలు ఎప్పుడూ కాంగ్రెస్ పార్టీకి అండగానే ఉన్నారని చెప్పారు. ముస్లింల మద్దతు ఎప్పటికీ కాంగ్రెస్ కేనని తెలిపారు. కాంగ్రెస్ అంటేనే ముస్లింల పార్టీ అని... ఈ పార్టీ ముస్లింలకే సొంతమని చెప్పారు. ముస్లింల అండతో ఈ లోక్ సభ ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని అన్నారు. ముస్లింల త్యాగఫలంతోనే కాంగ్రెస్ పార్టీ ఈ స్థానంలో ఉందని తుమ్మల చెప్పారు. ముస్లింలు ఎక్కడ ఉంటే అక్కడ కాంగ్రెస్ గెలువు ఖాయమని అన్నారు. అల్లాహ్ దయ, కృపవ కాంగ్రెస్ పై ఉంటాయని చెప్పారు. తెలంగాణలో మెజార్టీ ఎంపీ స్థానాలను కాంగ్రెస్ గెలుచుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు.



# బతికున్నంత వరకు రాజ్యాంగాన్ని కాపాడుతాను



● బీజేపీ మూడోసారి అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని మారుస్తుందన్న కాంగ్రెస్‌కు మోడీ కౌంటర్ ● నేను బతికున్నంత వరకు దళితులు, ఎస్టీలు, ఓబీసీలకు రిజర్వేషన్లు కాపాడుతాం ● నేను ఉన్నంత వరకు ముస్లిం రిజర్వేషన్లను అమలు కానివ్వం ● కాంగ్రెస్ ఓటు బ్యాంకు రాజకీయాలు చేస్తోందని ఆగ్రహం ● కాంగ్రెస్ మొదటి నుంచి రాజ్యాంగాన్ని, అంబేద్కర్‌పు అవమానిస్తున్నారు ● తెలంగాణలో ప్రధాని మోడీ

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి:'నాకు రాజ్యాంగమే ధర్మగ్రంథం. నేను బతికి ఉన్నంత వరకు రాజ్యాంగాన్ని కాపాడుతాను. నేను బతికున్నంత వరకు దళితులు, ఎస్టీలు, ఓబీసీలకు రిజర్వేషన్లను కాపాడుతాను. నేను ఉన్నంత వరకు ముస్లిం రిజర్వేషన్లను అమలు కానిచ్చే ప్రసక్తి లేదు. కానీ కాంగ్రెస్ వస్తే రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీస్తుంద'ని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. బీజేపీ మూడోసారి అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని రద్దు చేస్తుందన్న విమర్శలకు దీటుగా కౌంటర్ ఇచ్చారు. మెదక్ జిల్లా అల్లాదుర్గంలో బీజేపీ ఎన్నికల ప్రచార సభలో ప్రధాని మోదీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ఓటు బ్యాంకు రాజకీయాలు చేస్తోందని ఆయన ఆరోపించారు. ముదిరాజ్, లింగాయత్లకు కాంగ్రెస్ పార్టీ తీవ్ర అన్యాయం చేసిందని మండిపడ్డారు. ముస్లింలకు రిజర్వేషన్ల ద్వారా రాజ్యాంగ వ్యతిరేక మతపర రిజర్వేషన్లకు పూనుకుందన్నారు.

**కాంగ్రెస్ మొదటి నుంచి రాజ్యాంగాన్ని, అంబేద్కర్ను అవమానించింది**

బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు బంజారా సమాజాన్ని కూడా మోసం చేశాయన్నారు. లింగాయత్ల రిజర్వేషన్లకు కాంగ్రెస్ వ్యతిరేకమని ఆరోపించారు. 2004లో కాంగ్రెస్ పార్టీకి ఉమ్మడి ఏపీలో రికార్డ్ స్థాయి ఎంపీ సీట్లు వచ్చాయని, అయినా దళితులు, ఓబీసీలకు అన్యాయం చేసిందన్నారు. రాజ్యాంగం అంటే కాంగ్రెస్ పార్టీకి గౌరవం లేదన్నారు. అంబేద్కర్ విషయంలోనూ అవమానకరంగా వ్యవహరించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ మొదటి నుంచి రాజ్యాంగానికి వ్యతిరేకమే అన్నారు. నెహ్రూ, ఇందిరాగాంధీ రాజ్యాంగాన్ని పలుమార్లు అవమానించారన్నారు. ఎమర్జెన్సీ విధించిన చరిత్ర కాంగ్రెస్ పార్టీది అని దుయ్యబట్టారు. నాడు ప్రధాని మన్మోహన్ సింగ్ తీసుకువచ్చిన ఆర్డినెన్సును యువరాజు మీడియా ముందే చించివేయడం ద్వారా ప్రధానిని... రాజ్యాంగాన్ని అవమానించారన్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీల హక్కులను కాలరాస్తూ మతపరమైన రిజర్వేషన్లను పెట్టి రాజకీయాలు చేస్తూ రాజ్యాంగాన్ని అవమానించారని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ రాజకీయ అవసరాల కోసం రాజ్యాంగాన్ని ఉపయోగించుకుందని ఆరోపించారు. రాజీవ్ గాంధీ హయాంలో స్వేచ్ఛ లేకుండా పోయిందన్నారు.

**పవిత్ర గ్రంథంలా భావిస్తాను**

రాజ్యాంగాన్ని తాను పవిత్ర గ్రంథంలా భావిస్తానని ప్రధాని అన్నారు. తాను మొదటిసారి ప్రధాని అయినప్పుడు పార్లమెంట్ భవనం ముందు మోకరిల్లానని గుర్తు చేసుకున్నారు. 2019లో రెండోసారి ప్రధాని అయ్యాక రాజ్యాంగ పవిత్ర గ్రంథాన్ని సెంట్రల్ హాలులో ఏర్పాటు చేసినట్లు చెప్పారు. తాను గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు రాజ్యాంగాన్ని ఏనుగు అంబారీపై ఊరేగించానని... ఆ ఊరేగింపుతో తాను నడిచానన్నారు. తాను తొలి రోజు నుంచీ రాజ్యాంగానికి కట్టుబడి ఉన్నానన్నారు. రాజ్యాంగానికి గౌరవం ఇచ్చిన ఒకే ఒక్క ముఖ్యమంత్రిని తానేనన్నారు. రాజ్యాంగం అంటే తనకు మహాభారతం, రామాయణం, బైబిల్, ఖురాన్ వంటి పవిత్ర గ్రంథాలన్నారు. రాజ్యాంగాన్ని కాపాడే బాధ్యతను తాను తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఎస్సీ, ఎస్టీ, బీసీలకు అన్యాయం చేసే మతపరమైన రిజర్వేషన్లకు తాము వ్యతిరేకమని పునరుద్ఘాటించారు. రాజ్యాంగంపై తన చిత్తశుద్ధిని ఎవరూ శంకించలేరన్నారు. 'తెలంగాణ నుంచి ప్రకటిస్తున్నాను... నేను మూడోసారి ప్రధాని అయ్యాక 75 ఏళ్ల రాజ్యాంగం సందర్భంగా అంగరంగ వైభవంగా ప్రతి పల్లెలో, ప్రతి పట్టణంలో రిపబ్లిక్ డేను నిర్వహిస్తాం' అన్నారు. ఈ దేశాన్ని పాలించే హక్కు తమకు ఉందని కొందరు రాజవంశీకులు భావిస్తున్నారని చురక అంటించారు. ఎస్సీ వర్గీకరణకు కట్టుబడి ఉన్నామని ప్రధాని హామీ ఇచ్చారు.

# భారత్ సూపర్ పవర్ కావాలని కలలుకంటోంది

● మనం మాత్రం అడుక్కుంటున్నాం
● పాకిస్థాన్ అతివాద ఇస్లామిక్ నాయకుడు మౌలానా ఫజ్లుర్ రెహ్మాన్
● భారత్ అభివృద్ధి చెందుతున్న తీరుపై జాతీయ అసెంబ్లీలో ప్రశంసలు



ఇస్లామాబాద్: పాకిస్థాన్లోని అతివాద ఇస్లామిక్ నాయకుడు మౌలానా ఫజ్లుర్ రెహ్మాన్ సోమవారం జాతీయ అసెంబ్లీలో ప్రసంగిస్తూ భారత్ అభివృద్ధి చెందుతున్న తీరును కొనియాడారు. పరోక్షంగా న్యూఢిల్లీ గురించి ఆయన ప్రస్తావిస్తూపొరుగు దేశంతో మనల్ని పోల్చుకోండి. రెండూ ఒకే రోజు స్వాతంత్ర్యం పొందాయి. కానీ, నేడు వారు సూపర్ పవర్ కావాలని కలలు కంటున్నారు. మనమేమో దివాలా తీయకుండా ఉంటే చాలని ప్రయత్నిస్తున్నాముఅని పాక్ ఆర్థిక పరిస్థితిపై వ్యాఖ్యానించారు. తమ దేశం దివాలా తీయకుండా ఉండేందుకు అంతర్జాతీయ ద్రవ్య నిధి(ఐ.ఎం.ఎఫ్)ని వేడుకుంటోందన్నారు.పాకిస్థాన్ మాజీ ప్రధాని నవాజ్ షరీఫ్ సైతం గతంలో ఇదే విధంగా భారత్ అభివృద్ధిని కొనియాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. ఓ వైపు వారు చంద్రయాన్లు, జీ20 సమావేశాలు జరుపుతుంటే..పాక్ మాత్రం ప్రపంచం ముందు అడుక్కుంటోంది. భారత్ వలే అభివృద్ధిని పాక్ ఎందుకు సాధించలేకపోయింది. దీనికి బాధ్యులు ఎవరు?అని అప్పట్లో ఆయన ప్రశ్నించారు.ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న పాక్కు మరో 1.1 బిలియన్ డాలర్ల రుణాన్ని ఇచ్చేందుకు అంతర్జాతీయ ద్రవ్య నిధి ఎగ్జిక్యూటివ్ బోర్డు మంగళవారం ఆమోదముద్ర వేసింది. 3 బిలియన్ డాలర్ల ప్యాకేజీపై పాకిస్థాన్, ఐఎంఎఫ్ మధ్య జరిగిన ఒప్పందం ఈ నెలతో ముగియనుంది. ఈ క్రమంలోనే చివరి విడతగా రుణాన్ని మంజూరుచేసేందుకు అంగీకారం లభించింది. కాగా.. ఒప్పందంలో భాగంగా ఇప్పటికే పాక్ రెండు విడతల్లో 1.9 బిలియన్ డాలర్లను అందుకుంది.

# శరద్‌పవార్ వల్లే మహా రాజకీయాల్లో అస్థిరత



● రైతుల అభివృద్ధి కోసం ఎలాంటి కృషి చేయని పవార్ ● తనకి విజయం దక్కకపోతే ఇతరులు చేసిన మంచిని కూడా చెడగొడుతారు ● మల్షిరాస్ ఎన్నికల ర్యాలీలో ప్రధాని విమర్శలు ● నకిలీ వీడియోలను విపక్షాలు సర్క్యులేట్ చేస్తున్నాయని ఆరోపణ ● 'డీప్ ఫేక్' వీడియోలను సృష్టించడంపై ప్రధాని ఆందోళన ● జాతి ఆత్మగౌరవ ఎన్నికలు

ముంబయి: ఆయనకు విజయం లభించకపోతే.. ఇతరుల మంచి పనులను కూడా శరద్పవార్ చెడగొడతారని ప్రధాని నరేంద్ర మోదీ ఆరోపించారు. మహారాష్ట్రలోని షోలాపూర్ జిల్లా మల్షిరాస్లో ఏర్పాటు చేసిన ఎన్నికల ర్యాలీలో పాల్గొన్న సందర్భంగా ఈ వ్యాఖ్యలు చేశారు. వ్యవసాయానికి ఏమీ చేయలేదని ఎన్సీపీ (ఎస్పీ) అధినేత పై ప్రధాని విమర్శనాస్త్రాలు ఎక్కుపెట్టారు.

మహారాష్ట్రలోని అగ్రనాయకుడు ఒకరు కేంద్ర వ్యవసాయశాఖ మంత్రిగా చేసిన రోజుల్లో రైతుల అభివృద్ధి కోసం ఎలాంటి కృషి చేయలేదని పవార్ను ఉద్దేశించి మోదీ పరోక్షంగా విమర్శించారు. వారు అధికారంలో ఉన్నప్పుడు బకాయిల కోసం రైతులు చెరకు కమిషన్ చుట్టూ ప్రదక్షిణలు చేయాల్సి వచ్చిందన్నారు. రాష్ట్రంలో ఓ ఆత్మ సంచరిస్తోంది (శరద్ పవార్ను ఉద్దేశిస్తూ). దానికి విజయం దక్కకపోతే ఇతరులు చేసిన మంచిని కూడా చెడగొడుతుంది. దాని చర్యలకు మహారాష్ట్ర ఓ బాధిత ప్రదేశం అని ఆయన వ్యాఖ్యానించారు.

**ఓట్లను వృథా చేసుకోవద్దు..**

ఆ నాయకుడు 45 ఏళ్ల క్రితమే ఈ గేమ్ను ప్రారంభించారు. స్వలాభం కోసం రాష్ట్రాన్ని అస్థిర పర్చేందుకు ప్రయత్నిస్తున్నారు. ఫలితంగా మహారాష్ట్రలోని చాలా మంది ముఖ్యమంత్రులు తమ పదవీకాలాన్ని కూడా పూర్తి చేయలేకపోయారు అని మోదీ ఆరోపించారు. లోక్సభలో సాధారణ మెజారిటీకి అవసరమైన కనీస స్థానాల్లో పోటీ చేయని వారిని ఎన్నుకుని ఓట్లను వృథా చేసుకోవద్దంటూ ప్రజలను ప్రధాని కోరారు. దేశంలో బలమైన ప్రభుత్వం ఉన్నట్లయితే.. అది వర్తమానంతో పాటు భవిష్యత్తుపై దృష్టి సారించగలదని ప్రధాని పేర్కొన్నారు. 60 ఏళ్లు పాలించిన కాంగ్రెస్ పనితీరు.. 10 ఏళ్లలో మోదీ సర్కార్ అభివృద్ధి మధ్య తేడాను గమనించాలన్నారు. పేదరిక నిర్మూలన గురించి హస్తం పార్టీ చెప్పేవన్ని ఉత్తిమాటలేనని ఎద్దేవా చేశారు. పదేళ్లలో తమ ప్రభుత్వం 25 కోట్ల మందికి పేదరికం నుంచి విముక్తి కలిగించిందని.. 80 కోట్ల మందికి ఉచిత రేషన్ అందిస్తోందని పేర్కొన్నారు.

మరోవైపు మహారాష్ట్రలోని ధారాశివ్ జిల్లాలో మంగళవారంనాడు జరిగిన ఎన్నికల ప్రచార సభలో 'డీప్ ఫేక్' వీడియోలపై విపక్షాలను టార్గెట్ చేస్తూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విమర్శలు గుప్పించారు. సామాజిక మాధ్యమాల ద్వారా నకిలీ వీడియోలను విపక్షాలు సర్క్యులేట్ చేస్తున్నాయని ఆరోపించారు. బీజేపీ సారథ్యంలోని ప్రభుత్వాన్ని ఎదుర్కొనే సత్తా లేకనే సాంకేతికతను దుర్వినియోగం చేస్తూ తప్పుడు సమాచారాన్ని విపక్షాలు వ్యాప్తి చేస్తున్నాయని అన్నారు.

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా వీడియోలను సృష్టించడంపై ప్రధాని ఆందోళన వ్యక్తం చేస్తూ, విపక్షాలు ప్రధానంగా తనను టార్గెట్ చేస్తున్నాయని అన్నారు. "ఇప్పుడు వారి అబద్ధాలు ఎవరూ నమ్మడం లేదు. దానితో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్తో నా ఫేస్ ఉపయోగించుకుని తమ ప్రేమ దుకాణాల్లో అమ్మకానికి పెడుతున్నారు" అని మోదీ విమర్శించారు. ప్రస్తుతం జరుగుతున్న లోక్సభ ఎన్నికలు జాతి ఆత్మగౌరవం కోసం జరుగుతున్న పోరాటమని ప్రధానమంత్రి అభివర్ణించారు. బలహీన ప్రభుత్వం ఏర్పడితే అది ఎప్పుడైనా కూలిపోతుందని అన్నారు. ఆరు దశాబ్దాలు అధికారంలో ఉన్నప్పటికీ దేశం ఎదుర్కొంటున్న నీటి సరఫరా సవాళ్లను కాంగ్రెస్ సమర్థవంతంగా పరిష్కరించడంలో విఫలమైందని ఆయన ఆరోపించారు. గత పదేళ్లలో తమ ప్రభుత్వం నీటి సరఫరా మౌలిక వసతుల మెరుగుకు సమర్థవంతమైన చర్యలు తీసుకుందని వివరించారు.

# నా రైతుబంధు ఇంకా రావాలి

● మంత్రి తుమ్మల వ్యాఖ్యల వీడియోను ట్వీట్ చేసిన కేసీఆర్ ● ఉద్యోగులకు వేతనాలు ఇచ్చాక తన మిగిలిన రైతుబంధు ఇస్తానని చెప్పారన్న తుమ్మల వీడియో ● తన రైతుబంధు గురించి మాట్లాడిన తుమ్మల ● కాంగ్రెస్ ప్రభుత్వం రైతుబంధు ఇవ్వకుండా ఎలా ద్రోహం చేసిందో మంత్రి ప్రకటనతో తెలిసిపోతుందని వ్యాఖ్య



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తనకు రైతుబంధు రాలేదన్న మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడిన మాటలకు సంబంధించిన వీడియోను తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ ట్వీట్ చేశారు. తెలంగాణలో రైతుబంధు పడటం లేదని బీఆర్ఎస్ విమర్శలు గుప్పిస్తోంది. అయితే విపక్షాలు అబద్దాలు చెబుతున్నాయని కాంగ్రెస్ ప్రభుత్వం కౌంటర్ ఇస్తోంది. ఈ క్రమంలో స్వయంగా మంత్రి తుమ్మల మాట్లాడిన వీడియోను బీఆర్ఎస్ అధినేత ట్వీట్ చేశారు. ఈ వీడియోలో 'నా రైతుబంధు ఇంకా కొద్దిగా రావాలి ఇవ్వమంటే ఉద్యోగులకు జీతాలు ఇచ్చిన తర్వాత ఇస్తానని చెప్పారు పెద్దాయన' అంటూ తన పక్కనే ఉన్న ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్కను చూపిస్తూ అన్నారు. దీనిని ట్వీట్ చేసిన కేసీఆర్.. కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రైతులకు రైతుబంధు ఇవ్వకుండా ఎలా ద్రోహం చేసిందో వ్యవసాయ మంత్రి ప్రకటనతో తెలిసిపోతుందని పేర్కొన్నారు.

# బీజేపీ నాయకులే సిగ్గుతో తల దించుకోవాలి

● రాహుల్ గాంధీ స్పీచ్‌లు చూసి బీజేపీ నాయకుల్లో దడ
● కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి



హైదరాబాద్ : పేదలకు న్యాయం చేయాలనే ఉద్దేశంతో రాహుల్ గాంధీ స్పీచ్లు చూసి బీజేపీ నాయకుల్లో దడ మొదలైందని కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి అన్నారు. మంగళవరం మీడియాతో మాట్లాడుతూ.. ఎస్సీ, ఎస్టీ, బీసీలకు వ్యతిరేకం కాదని బాఘవత్ ప్రెస్ రిలీజ్కి కారణం రాహుల్ గాంధీ స్పీచ్ అని చెప్పుకొచ్చారు. గాంధీ భవన్కు ఢిల్లీ పోలీసులు నోటీసులు తీసుకురావటం కూడా దీనిలో భాగమే అని మండిపడ్డారు. బీసీలు, ఎస్సీ ఎస్టీలు దీన్ని గమనించాలన్నారు. మోదీ పదేళ్లు ప్రధానిగా ఉండి ఇన్ని అబద్ధాలు ఆడుతున్నారని వ్యాఖ్యలు చేశారు.ప్రజలు దృష్టిని ఆకర్షించడంలో భాగంగా అమిత్ షా గీసిన స్కెచ్ ఏ ఢిల్లీ పోలీసులు గాంధీ భవన్కు రావడం అంటూ విరుచుకుపడ్డారు. ప్రధాన మంత్రి హోదాలో వుస్తేల మీద దిగజారుడు రాజకీయాలకు బీజేపీ నాయకులే సిగ్గుతో తల దించుకోవాలన్నారు. ఆస్తులపై, వుస్తెలపై ఒక్క ఫిర్యాదు హిందువులు ఇచ్చినా తాము ముక్కు నేలకు రాస్తామన్నారని.. ఇన్ని అబద్దాల ప్రచారం చెయ్యమని మోదీకి నేర్పిస్తున్న వాళ్ళు ఎవరని ప్రశ్నించారు. ఎన్నిక కమిషన్ రాజస్థాన్లో మోదీ ప్రసంగం మీద ఎందుకు నోటీస్ ఇవ్వలేదని నిలదీశారు. ఎన్నికల కమీషన్ డమ్మీగా మారిందని జగ్గారెడ్డి విమర్శలు గుప్పించారు.

# ఇప్పటికి నిద్ర లేచారు..

● పతంజలి ఉత్పత్తుల లైసెన్సు రద్దుపై సుప్రీం ● లైసెన్సింగ్ అథారిటీ తీరుపై సర్వోన్నత న్యాయస్థానం అసహనం ● 14 ఉత్పత్తులు, దివ్య ఫార్మసీ ఉత్పత్తుల తయారీ లైసెన్సు రద్దు

న్యూఢిల్లీ: తప్పుదోవ పట్టించే పతంజలి ప్రకటనల కేసు లో సుప్రీంకోర్టు మంగళవారం మరోసారి విచారణ జరిపింది. ఈసందర్భంగా ఉత్తరాఖండ్ రాష్ట్ర లైసెన్సింగ్ అథారిటీ తీరుపై సర్వోన్నత న్యాయస్థానం అసహనం వ్యక్తంచేసింది. సుప్రీం తీర్పు వచ్చిన తర్వాతే పతంజలిపై చర్యలు తీసుకోవడాన్ని ధర్మాసనం తప్పుబట్టింది.

ప్రజలను తప్పుదోవ పట్టించేలా వాణిజ్య ప్రకటనలు ఇచ్చారని నిర్ధరణ అయిన నేపథ్యంలో పతంజలిపై ఉత్తరాఖండ్ ప్రభుత్వం చర్యలు తీసుకున్న విషయం తెలిసిందే. ఈ సంస్థకు చెందిన 14 ఉత్పత్తులు, అనుబంధ విభాగం దివ్య ఫార్మసీ ఉత్పత్తుల తయారీ లైసెన్సును రద్దు చేసింది. ఈవిషయాన్ని రాష్ట్ర లైసెన్సింగ్ అథారిటీ నేడు కోర్టుకు తెలియజేసింది.దీనిపై ధర్మాసనం స్పందిస్తూ.. ఏప్రిల్ 10న మేము ఇచ్చిన ఆదేశాల తర్వాతే ఉత్తరాఖండ్ అధికారులు నిద్ర నుంచి మేలుకొన్నట్లు కన్పిస్తోంది. మీరు చేయాలనుకుంటే ఎంత వేగంగానైనా చేస్తారు. కాదనుకుంటే పక్కన పెట్టేస్తారు. తొమ్మిది నెలల నుంచి సంస్థపై మీరెందుకు చర్యలు తీసుకోలేదు? మీకు సానుభూతి కావాలంటే కోర్టుకు నిజాయతీగా ఉండండి అంటూ మందలించింది. అయితే, ఈ చర్యలను చట్టప్రకారం తీసుకున్నారా? లేదా అన్నది పరిశీలించాల్సి ఉందని ధర్మాసనం పేర్కొంది.ఇక, నేటి విచారణకు కూడా పతంజలి వ్యవస్థాపకుడు రామ్దేవ్బాబా, సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ఆచార్య బాలకృష్ణ వ్యక్తిగతంగా కోర్టుకు హాజరయ్యారు. ఈసందర్భంగా తప్పుదోవ పట్టించే ప్రకటనల విషయంలో తాము పత్రికల్లో ఇచ్చిన బహిరంగ క్షమాపణల డిజిటల్ కాపీలను న్యాయస్థానానికి అందజేశారు. దీనిపై కోర్టు మరోసారి ఆగ్రహం వ్యక్తంచేసింది. ఒరిజినల్ రికార్డులను సమర్పించమంటే ఈ-కాపీలు ఎలా ఇస్తారని ప్రశ్నించింది. ఇది కోర్టు ఉల్లంఘన కిందకే వస్తుందని పేర్కొంది. ఈ కేసులో చివరి అవకాశం కల్పిస్తున్నామని, ప్రతీ పత్రికలో ఇచ్చిన క్షమాపణల ఒరిజినల్ పేజీలను సమర్పించాలని ఆదేశించింది. అనంతరం తదుపరి విచారణను వాయిదా వేసింది.



# డ్రైవర్ ఆత్మహత్యపై దుష్ప్రచారం తగదు



**ఆర్టీసీ ఎండీ సజ్జనార్**

హైదరాబాద్... వికారాబాద్ జిల్లా తాండూరు డిపోలో శ్రామిక్గా పనిచేస్తోన్న టి.రాజప్ప ఆత్మహత్యపై టీఎస్ ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్ స్పందించారు. సిబ్బంది రాజప్ప ఆత్మహత్యపై వస్తోన్న వార్తలు పూర్తి అవాస్తవం అన్నారు. టీఎస్ ఆర్టీసీ అధికారులు వేధించడం వల్లే ఆయన ఆత్మహత్య చేసుకున్నారనడంలో ఏమాత్రం నిజం లేదని స్పష్టం చేశారు. ఈ నిరాధారమైన వార్తలను టీఎస్ఆర్టీసీ యాజమాన్యం ఖండించింది.

**అనారోగ్యం కారణంగా డ్రైవర్ నుంచి శ్రామిక్గా..**

2013లో డ్రైవర్గా ఆర్టీసీలో చేరిన రాజప్ప ఈ క్రమంలో ఆరోగ్య సమస్యల కారణంగా అన్ఫిట్ అయ్యారని సజ్జనార్ తెలిపారు. 2018 నుంచి రాజప్ప శ్రామిక్ గా డిపోలో పనిచేస్తున్నారు. గత నెలలో అధికారులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండానే రాజప్ప 12 రోజులు విధులకు గైర్హాజరు అయ్యారు. అయినా డిపో యాజమాన్యం ఆయనకు డ్యూటీని కేటాయించారు. గత మూడు రోజులు నుంచి సైతం ఆయన విధులకు హాజరుకావడం కాలేదని సజ్జనార్ వెల్లడించారు.

వికారాబాద్ జిల్లా యాలాల మండలంలోని తన స్వగ్రామం దౌలపూర్లో సోమవారం రాత్ర రాజప్ప ఆత్మహత్య చేసుకున్నారని తెలిసిందన్నారు సజ్జనార్. రాజప్ప ఆత్మహత్య చేసుకోవడం బాధాకరం అన్నారు. రాజప్ప మృ ఎతికి టీఎస్ ఆర్టీసీ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేసింది. రాజప్ప ఆత్మహత్యకు వ్యక్తిగత విషయాలే కారణమని తెలుస్తోందని చెప్పారు. కుటుంబ సమస్యల వల్ల ఆత్మహత్య చేసుకుంటే దానికి సంస్థ అధికారులు బాధ్యులని ఆరోపించడం సరైంది కాదన్నారు. రాజప్ప ఆత్మహత్య ఘటనపై స్థానిక పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నారని చెప్పారు. ఆర్టీసీ అధికారులు వేధించడం వల్లే శ్రామిక్ రాజప్ప ఆత్మహత్య చేసుకున్నారని వస్తోన్న వార్తలు పూర్తిగా నిరాధారమైనవి, అవాస్తవమైనవి అని సజ్జనార్ స్పష్టం చేశారు.

ప్రజల కోసం ఎంతో అంకిత భావంతో సేవ చేస్తున్న ఆర్టీసీ సిబ్బందిపై దాడులు జరిగితే ఉపేక్షించేది లేదన్నారు. సిబ్బందిపై దాడి జరిగితే బాధ్యులకు రెండేళ్లు జైలుశిక్షతో పాటు జరిమానా సైతం విధిస్తామని సజ్జనార్ ఇటీవల హెచ్చరించారు. పోలీసుల సహకారం తీసుకుని ఆర్టీసీ సిబ్బందిపై దాడులకు పాల్పడే వారిపై చర్యలు తీసుకుంటామన్నారు.

# మోడీ ఏపీకి మట్టి, తెలంగాణకు గాడిద గుడ్డు ఇచ్చారు : రేవంత్ రెడ్డి



● హామీల గురించి అడిగితే తనపై అక్రమ కేసులు పెట్టాలని చూస్తున్నారని ఆవేదన ● ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ రిజర్వేషన్ల రద్దుకు బీజేపీ కుట్రలు చేస్తోందని ఆరోపణ ● రిజర్వేషన్ల రద్దు కోసమే బీజేపీ 400 సీట్లలో గెలిపించాలని అడుగుతోందని వ్యాఖ్య

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: ప్రధాని నరేంద్రమోదీ అధికారంలోకి వచ్చాక కర్ణాటకకు చెంబు, ఆంధ్రప్రదేశ్కు మట్టి, చెంబు నీళ్లు, తెలంగాణకు గాడిద గుడ్డు ఇచ్చారని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విమర్శించారు. తెలంగాణకు ఈ గుడ్డు ఇచ్చినందుకు బీజేపీకి ఓటు వేయాలా? అని ప్రశ్నించారు. మంగళవారం ఆయన భూపాలపల్లి జనజాతర సభలో మాట్లాడుతూ... అమిత్ షాను కేసీఆర్ ఆవహించినట్లున్నారని ఎద్దేవా చేశారు. వరంగల్కు ఔటర్ రింగ్ రోడ్డు, ఎయిర్ పోర్టు రాకుండా ప్రధాని మోదీ అడ్డుకున్నారని ఆరోపించారు. హామీల గురించి అడిగితే తనపై అక్రమ కేసులు పెట్టాలని చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ రిజర్వేషన్ల రద్దుకు బీజేపీ కుట్రలు చేస్తోందని ఆరోపించారు. రిజర్వేషన్ల రద్దు కోసమే బీజేపీ 400 సీట్లలో గెలిపించాలని అడుగుతోందన్నారు. రాముడి పేరు చెప్పి బీజేపీ ఓట్లు అడుగుతోందన్నారు.సాధారణంగా సీతారాముల కల్యాణం చేసిన తర్వాత అక్షితలు ఇస్తారని, కానీ కల్యాణం జరగకముందే బీజేపీ నేతలు ఇక్కడ అక్షితలు పంచారని మండిపడ్డారు. రాముడిని బీజేపీ అవమానించిందన్నారు. తామంతా రాముని భక్తులమేనని స్పష్టం చేశారు. తమకంటే గొప్ప హిందువులు ఉన్నారా? అని ప్రశ్నించారు. హిందువులను తాము ఓటు బ్యాంకులాగా ఉపయోగించుకునేది లేదన్నారు.

సెమీఫైనల్స్లో కేసీఆర్ను చిత్తుగా ఓడించాం... : మొన్న జరిగిన సెమీ ఫైనల్స్ వంటి అసెంబ్లీ ఎన్నికల్లో కేసీఆర్ను చిత్తుగా ఓడించారని, ఫైనల్స్లో నరేంద్ర మోదీని ఓడించాల్సిన బాధ్యత తెలంగాణ ప్రజలపై ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. జమ్మికుంటలో జరిగిన జనజాతర సభలో ఆయన మాట్లాడుతూ కరీంనగర్ జిల్లా చైతన్యవంతమైనదన్నారు. తెలంగాణ ఉద్యమానికి ఈ గడ్డ ఊపిరులూదిందన్నారు. తెలంగాణ సాధనలో కరీంనగర్ ప్రజలు కీలక పాత్ర పోషించారని గుర్తు చేసుకున్నారు. ఉద్యమం సమయంలో కేసీఆర్కు కరీంనగర్ ప్రజలు అండగా నిలిచారని తెలిపారు. మొన్నటి అసెంబ్లీ ఎన్నికలు సెమీ ఫైనల్స్ అయితే లోక్ సభ ఎన్నికలు ఫైనల్స్ వంటివి అన్నారు. కరీంనగర్ నుంచి బండి సంజయ్ను ఎంపీగా గెలిపిస్తే ఆయన ఏం తెచ్చాడో చెప్పాలని ప్రశ్నించారు. పదేళ్లలో తెలంగాణకు మోదీ ఇచ్చింది ఏమీ లేదన్నారు.

# ప్రధాని మోడీ సైనికుల పక్షపాతి

● దేశంలో అత్యధికంగా సైనికులు ● నివసించే నియోజక వర్గం మల్కాజ్ గిరి ● ఇతర దేశాలకు కూడా వ్యాక్సిన్‌ను అందించారు ● ఈటల రాజేందర్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సైనికుల పక్షపాతి అని మల్కాజ్ గిరి పార్లమెంట్ బిజెపి అభ్యర్థి ఈటెల రాజేందర్ అన్నారు. మాజీ సైనికులతో ఈటల రాజేందర్ ఆత్మీయ సమ్మేళనం. నాగోలులో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పదేళ్లక్రితం యువకులు సైన్యంలో చేరడమంటే కుటుంబాలకు చాలా బాధగా ఉండేది. వారు కుటుంబాలకు తెలియకుండా సైన్యంలో చేరేవారు. కానీ 2014లో ప్రధాని మోదీ వచ్చాక పరిస్థితి మారింది. తమ పిల్లలకు ఇతర ఉద్యోగాలు వచ్చినప్పుడు ఎంత సంతోషపడేవారో సైన్యంలో చేరినప్పుడు కూడా అంతకంటే ఎక్కువే సంతోషపడుతున్నారు. సైనికులు ధైర్యంగా బోర్డర్లో పనిచేసే పరిస్థితి కల్పించారు ప్రధాని మోదీ. సైనికుల భద్రత విషయంలో వారికి అన్ని రకాల హక్కులు కల్పించారు. తుపాకులు, యుద్ధ సామాగ్రి కూడా మేడిన్ ఇండియా నినాదంతో ఇక్కడే తయారవుతున్నాయి. అంతే కాదు, ఇతర దేశాలకు కూడా ఎగుమతులు చేయగలిగే స్థితి వచ్చింది.

జమ్ముకాశ్మీర్లో గతంలో ఎప్పుడు ఎక్కడ ఏ బాంబు పేలుతుందో తెలియదు. 24 గంటలూ సైనికులు కాపలా కాసినా హింసాత్మక సంఘటనలు జరుగుతూ ఉండేవి. కానీ మోదీ ప్రధానిగా వచ్చాక, అక్కడ భద్రత పెరిగింది. 370 ఆర్టికల్ రద్దుతో కాశ్మీర్ స్వేచ్ఛా వాయువులు పీల్చుకుంటోంది. మొదటి, రెండవ ప్రపంచ యుద్ధాలలో భారత్ మూడవ ప్రపంచ దేశంగా ఉండేది. కానీ నరేంద్రమోదీ ప్రధాని అయ్యాక, దేశం ఎంతగా అభివృద్ధి చెందిందంటే ఇతర దేశాలు కూడా భారత్ను వారిమధ్య రాయబారిగా సంధి చేయాలని అభ్యర్థిస్తున్నాయి. రష్యా, ఉక్రెయిన్ యుద్ధంలో వారికి మధ్యవర్తిగా వ్యవహరించాలని, తగిన సలహాలను ఇవ్వాలని స్వయంగా రష్యా అధ్యక్షుడు అడిగారు. ప్రపంచం అంతా నేడు ఉద్యోగాల కొరత, ఆహార ధాన్యాల కొరతను ఎదుర్కొంటోంది. ఇలాంటి పరిస్థితులలో 11 వ ఆర్థిక వ్యవస్థగా ఉన్న భారత్ను ఐదవ ఆర్థిక వ్యవస్థగా మార్చిన ఘనత మోదీదే. మరోసారి బీజేపీ ప్రభుత్వ అధికారంలోకి వస్తే 3వ ఆర్థిక వ్యవస్థగా మారుస్తానని ప్రమాణం చేశారు.

# కవులు, రచయితలపై జరిగిన దాడిని ఖండించిన టిపిటిఎఫ్

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: సెక్యులర్ రైటర్స్ ఫోరం సమూహ ఆధ్వర్యంలో కాకతీయ యూనివర్సిటీ సెనేట్ హాల్లో లౌకిక విలువలు-సాహిత్యం ప్రధాన ఎజెండాగా సదస్సు జరిగింది. ఈ సదస్సుకు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న కవులు, రచయితలు, కళాకారులు పెద్ద సంఖ్యలో హాజరైనారు. దేశంలో లౌకిక ప్రజాస్వామ్య విలువలను కాపాడుకోవాలని, ప్రజలందరికీ స్వేచ్ఛ సమానత్వం దక్కాలనే రాజ్యాంగ స్ఫూర్తితో జరుగుతున్న ఈసదస్సు లోకి అనుమతి లేకుండా మతోన్మాద ఫాసిస్టు అల్లరిమూకలు ప్రవేశించి ప్రముఖ కవులు డాక్టర్ పసునూరి రవీందర్, మెర్సి మార్గరేట్ , నరేష్ కుమార్ సూఫీలను లక్ష్యంగా చేసుకొని భౌతిక దాడులకు పాల్పడటం, హాజరైన కవులు, కళాకారుల, రచయితలను దుర్భాషలాడే ఫాసిస్టు వి ధానాలను తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నామని రాష్ట్ర అధ్యక్షులు వై. అశోక్ కుమార్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి .నాగిరెడ్డిలు తెలిపారు. దేశంలో ఒకే మతం,ఒకే అభిప్రాయం ఉండాలని ,భిన్న అభిప్రాయాలకు, భిన్న మతాలకు చోటు లేదని కమ్యూనిజం నశించాలని నినాదాలు చేస్తూ భారత రాజ్యాంగాన్ని అపహాస్యం చేయడం, భారత రాజ్యాంగం ఇచ్చిన భావ ప్రకటన స్వేచ్ఛను హరించి వేయడం సరైన పద్ధతి కాదని వారన్నారు. అల్లరి మూకలపై చట్టపరమైన చర్యలు తీసుకొని రాజ్యాంగం కల్పించిన భావ ప్రకటనా స్వేచ్ఛను కాపాడాలని ప్రకటన ద్వారా ప్రభుత్వాన్ని కోరారు.



# సింగరేణిని కూడా ముంచే పనిలో కాంగ్రెస్

● గిరిజనులకు పోడు పట్టాలు ఇచ్చింది మేమే ● ఆ పోడు భూములకు రైతుబంధు ఇవ్వడం లేదు ● కొత్తగూడెం రోడ్ షోలో బిఆర్ఎస్ అధినేత కేసీఆర్

కొత్తగూడెం ... బీఆర్ఎస్ ప్రభుత్వం కొత్తగూడెం జిల్లాలో గిరిజనులకు పోడు పట్టాలు ఇచ్చిందని ఆ పార్టీ అధినేత కేసీఆర్ గుర్తుచేశారు. పోడు పట్టాలతోపాటు రైతుబంధు, రైతు బీమా సౌకర్యాలు కల్పించామని, కానీ ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం పోడు భూములకు రైతుబంధు ఇవ్వడం లేదని విమర్శించారు. లోక్సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా కొత్తగూడెం రోడ్ షోలో కేసీఆర్ మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వ ఇప్పుడు సింగరేణిని కూడా ముంచే పనిలో ఉన్నదని మండిపడ్డారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో రాష్ట్రంలోని గిరిజనులకు పోడు పట్టాలు అందజేసినం. అందులో కొత్తగూడెం జిల్లాకే అతి ఎక్కువ పోడు పట్టాలు ఇచ్చినం. ఈ జిల్లాలో 1.55 లక్షల ఎకరాలకు పోడు పట్టాలు వచ్చినయ్. పోడు పట్టాలు ఇవ్వడంతోపాటు వెంటనే రైతుబంధు ఏసినం. రైతు బీమా కల్పించినం. ఇయ్యాల గిరిజన రైతులకు రైతుబంధు వచ్చిందా..? పోడు భూములకు రైతుబంధు వచ్చిందా..? అని రోడ్ షోకు వచ్చిన జనాన్ని కేసీఆర్ ప్రశ్నించారు. వాళ్లు రైతుబంధు రాలేదని చెప్పడంతో మరె పోరాటం చేద్దామా..? అన్నారు. అందరూ చేద్దాం.. చేద్దాం.. అనడంతో అయితే మీరందరూ సిద్ధంగా ఉండండి అని చెప్పారు. సింగరేణి బిడ్డలకు కూడా బీఆర్ఎస్ హయాంలో ఎలాంటి లాభాలు చేకూర్చినమో మీకు తెలుసు. ఒక్క టన్ను కూడా కొనం అని ఖరాఖండిగా చెప్పిన. ఇవన్నీ మీరు ఆలోచించాలె అని కేసీఆర్ సూచించారు.

## అంగన్వాడీ టీచర్లు, హెల్పర్లకు

# పదవీ విరమణ వయసు పెంపు

### 65 సంవత్సరాలకు పెంచుతున్న రేవంత్ సర్కారు



హైదరాబాద్ : తెలంగాణలోని అంగన్వాడీ కేంద్రాల్లో పనిచేస్తున్న టీచర్లు, హెల్పర్లకు ప్రభుత్వం శుభవార్త తెలిపింది. వారి పదవీ విరమణ వయసుకు సంబంధించి కీలక నిర్ణయం తీసుకుంది. అంగన్వాడీ టీచర్లు, హెల్పర్ల పదవీ విరమణ వయసును 65 సంవత్సరాలకు పెంచుతున్నట్లు ప్రకటించింది. సిబ్బంది పుట్టిన తేదీని పాఠశాల బోనఫైడ్ సర్టిఫికెట్ లేదా టీసీ లేదా మార్కుల మెమో ప్రకారం గుర్తించాలని శిశు సంక్షేమశాఖ సూచించింది. ఈ ధ్రువీకరణ పత్రాలు లేకుంటే గుర్తింపు పొందిన జిల్లా వైద్యాధికారి జారీచేసిన బోన్ డెన్సిటోమెట్రీ నివేదిక లేదా మెడికల్ సర్టిఫికెట్ ఇవ్వాలని పేర్కొంది. పదవీ విరమణ పొందే అంగన్వాడీ టీచర్కు రూ.లక్ష, మినీ అంగన్వాడీ టీచర్లు, సహాయకులకు రూ.50 వేల చొప్పున ప్రభుత్వం ప్రోత్సాహకాలు ఇవ్వనుంది. అలాగే సర్వీసులో ఉన్న అంగన్వాడీ టీచర్ మరణిస్తే రూ.20 వేలు, మినీ అంగన్వాడీ టీచర్/హెల్పర్కు రూ.10 వేలు దహన సంస్కారాల నిమిత్తం అందజేయనున్నారు. పదవీ విరమణ చేసిన వారికి ఆసరా పింఛన్లు మంజూరు చేయనున్నారు. రాష్ట్రంలోని 3,989 మినీ అంగన్వాడీ కేంద్రాల స్థాయిని పెంచిన సంగతి తెలిసిందే. ఈ మినీ అంగన్వాడీలను ప్రధాన అంగన్వాడీ కేంద్రాలుగా మార్చారు. తెలంగాణ రాష్ట్రం సిద్ధించాక అంగన్వాడీ ఉద్యోగుల ఆత్మగౌరవాన్ని పెంచేలా అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. అంగన్వాడీ ఉద్యోగుల కుటుంబాల్లో వెలుగులు నింపారు. వారికి మూడుసార్లు వేతనాలను పెంచింది. అదేవిధంగా అంగన్వాడీ టీచర్లు, హెల్పర్ల ఉద్యోగ విరమణ వయోపరిమితిని 65 సంవత్సరాలకు పెంచారు. పదవీ విరమణ సమయంలో ప్రత్యేక ఆర్థికసాయం కింద అంగన్వాడీ టీచర్లకు రూ.లక్ష, హెల్పర్లకు రూ.50 వేలు సాయంగా అందించనున్నారు.

50 సంవత్సరాలలోపు వయసున్న వారికి రూ.2 లక్షల బీమా సదుపాయం కల్పిస్తుంది ప్రభుత్వం. 50 సంవత్సరాలు దాటిన వారికి రూ.2 లక్షల ఎక్స్గ్రేషియా అందించాలని గత ప్రభుత్వం నిర్ణయించింది. ప్రస్తుతం అంగన్వాడీ టీచర్లకు రూ.13,650, మినీ టీచర్లు రూ.7,800లు, హెల్పర్లు రూ.7,800 వేతనంగా ఇస్తున్నారు. తెలంగాణలో ఖాళీగా ఉన్న అంగన్వాడీ పోస్టులను భర్తీ చేసేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. అంగన్వాడీ కేంద్రాల్లో ఖాళీగా ఉన్న టీచర్లు, హెల్పర్ల ఖాళీల భర్తీని చేపట్టాలని ప్రభుత్వం యోచిస్తున్నట్లు తెలుస్తోంది. చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారం అందించే అంగన్వాడీ కేంద్రాల్లో టీచర్లు, ఆయాల పోస్టులు ఖాళీగా ఉన్నట్లు తెలుస్తోంది. ప్రభుత్వం నుంచి అనుమతులు వచ్చిన వెంటనే జిల్లాల వారీగా ఉద్యోగ ప్రకటనలు విడుదల అయ్యే అవకాశం ఉంది. అంగన్వాడీలోని టీచర్లు, ఆయాల పోస్టులకు 7, 10వ తరగతి ఉత్తీర్ణులైన మహిళా అభ్యర్థులు మాత్రమే అర్హులు. ఈ పోస్టులకు విద్యార్హత మార్కులు, స్థానికత, ఇంటర్వ్యూ తదితరాల ఆధారంగా మాత్రమే అభ్యర్థులను ఎంపిక చేయడం జరుగుతుంది. రాష్ట్రంలో మొత్తం 35,700 అంగన్వాడీ కేంద్రాలున్నాయి. ఒక్కో కేంద్రంలో టీచర్తోపాటు, ఒక హెల్పర్ కూడా ఉంటారు. ఇప్పటికే పనిచేస్తున్నవారికి పదోన్నతులు రావడం, చాలామంది రిటైర్మెంట్ అయిపోవడం వంటి వాటితో చాలా పోస్టులు ఖాళీగా ఉన్నట్లు తెలుస్తోంది. వీటి భర్తీకి కేంద్ర ప్రభుత్వం నూతన మార్గదర్శకాలు జారీ చేసింది. ఖాళీల్లో 50 శాతం హెల్పర్లకు పదోన్నతులు కల్పించి భర్తీ చేయాల్సి ఉంటుంది. సూపర్వైజర్ పోస్టుల్లోనూ 50 శాతం పదోన్నతుల ద్వారా భర్తీ చేయాలి.

## సీఎం రేవంత్ రెడ్డికి నోటీసులు కక్ష సాధింపే

### మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



తెలంగాణ బ్యూరోప్రతినిధిః సీఎం రేవంత్ రెడ్డి పోలీసుల నోటీసులు కక్ష సాధింపు చర్యలే అని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడారు. బీజేపీ దేశంలో ఓటమి భయంతో కాంగ్రెస్ నాయకులను పోలీసులు, ఈడి, సీబీఐ లతో బెదిరించాలని చూస్తుంది.

ఫేక్ వీడియోలో అంటూ నోటీసులు పంపుతున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ఆ వీడియోలతో సంబంధం ఏమిటి. నోటీసులకు, బీజేపీ బెదిరింపులకు భయపడేది లేదు. కేంద్రంలో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే.. రాహుల్ గాంధీ ప్రధాన మంత్రి అవ్వడం ఖాయమని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు.

## కేసీఆర్కు ఎండ దెబ్బ తగిలింది

### కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ నిరంజన్




తెలంగాణ బ్యూరోప్రతినిధిః కేసీఆర్ ఎండ దెబ్బ తగిలి మాట్లాడు తున్నాడని కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ నిరంజన్ అన్నారు. మంగళవారం గాంధీ భవన్లో ఆయన మీడియాతో మాట్లాడారు. ఇరిగిన తొంటి ఎముక ఇంకా సెట్ అయ్యిందో లేదో కూతురు కవిత కు బెయిల్ దొరుతుందో లేదో అని కేసీఆర్ కు అనిచ్ఛితి పట్టుకుంది తెలంగాణ ను ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ కేసీఆర్ తేలేదు. ప్రజలను మభ్యపెట్టి వందల ఎకరాలు ఆంధ్రవారికి ధారాదత్తం చేసిండు. చేసిన తప్పులకు శిక్ష తప్పదు అని నిరంజన్ హెచ్చరించారు.




# కేసీఆర్ నోరు తెరిస్తే అబద్ధమే

● బీఆర్ఎస్ అబద్ధాల పునాదులపై నిర్మించబడింది ● ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క

తెలంగాణ బ్యూరోప్రతినిధిః అబద్ధాల పునాదులపై బీఆర్ఎస్ పార్టీ నిర్మించబడిందని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. మంగళవారం పాలేరు కార్నర్ మీటింగ్లో ఆయన మాట్లాడారు. కేసీఆర్ నోరు తెరిస్తే చెప్పేది అబద్ధమే. కేసీఆర్ చెప్పే అబద్ధాలు అసహ్యంచుకునే తెలంగాణ ప్రజలు వాళ్లను బండకేసి కొట్టి మరీ ఇందిరమ్మ రాజ్యాన్ని తెచ్చుకున్నారు. అబద్ధాలతో, కట్టు కథలతో ఈ దేశాన్ని పాలిస్తున్న నరేంద్ర మోదీ, బీజేపీ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాల్సిన అవసరం ఉంది. ఈ దేశ సంపదను, వనరులను ప్రజలకు చెందకుండా తన సన్నిహితులపై క్రోని కేపిటలిస్టులకు మోదీ కట్టబెడుతున్నారు. దేశ సంపదను ప్రధాని మోదీ, రాష్ట్ర సందను కేసీఆర్ ఈ పదేళ్లలో దోచేశారు. మరోసారి బీజేపీతో బీఆర్ఎస్ చేతులు కలిపి సంపదను దోపిడీ చేసే ప్రయత్నం చేస్తున్నారు. ఒక వైపు రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని తుంగలో తొక్కే బీజేపీ-మోదీ ఒకవైపు, ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు, దేశ సందను ప్రజలకు పంచాలనే రాహుల్ గాంధీ మరోవైపు ఈ సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలకు దగ్గరకు వచ్చారు.

మనమంతా రాహుల్ గాంధీకి మద్దతుగా కాంగ్రెస్ పార్టీ నిర్ణయించిన ఖమ్మం అభ్యర్థి రామసహాయం రఘురామిరెడ్డికి ఓట్లేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరుతున్నా. మండుటెండలను సైతం లెక్కచేయకుండా మా కోసం వచ్చిన మీకు హృదయపూర్వక నమస్కారాలు. నిన్న ఇక్కడకు వచ్చిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్.. నోటికి వచ్చిన అబద్ధాలన్నీ చెప్పి వెళ్లారు. అబద్ధాల పునాదులపై బతుకుతున్న బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుదూ.. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే హామీలు అమలు చేయలేరని అబద్ధాలు మాట్లాడుతున్నారు.

మేము అధికారంలోకి వచ్చిన వెంటనే ఆడబిడ్డలకు ఉచిత బస్సు ప్రయాణం, ఆరోగ్య శ్రీని రూ. 10 లక్షలకు పెంచడం చేశాము. మార్చి ఒకటో తేదీనుంచి 200 యూనిట్ల కన్నా తక్కువ విద్యుత్ వినియోగించే పేద కుటుంబాలకు జీరో కరెంట్ బిల్లు ఇవ్వడం జరిగింది. నిరుపేద, అర్హత కలిగిన అబ్దిదారులకు రూ. 500కే గ్యాస్ ఇస్తున్నాం. అంతేకాక ప్రతి నియోజకవర్గంలో నిరుపేదల కోసం 3,500 రెండు గదుల ఇందిరమ్మ ఇండ్లను నిర్మిస్తున్నాం.. వారికి తప్పకుండా అందిస్తాం. స్థానిక మంత్రిగారు అడుతున్నారు.. మా పాలేరు నియోజకవర్గంలో పేదలు, దళిత, గిరిజనులు అధికంగా ఉంటారు.. మాకు అధికంగా ఇండ్లు మంజూరు చేయాలని కోరారు. తప్ప కుండా అధికంగానే ఇండ్లను మంజూరు చేస్తామని మల్లు భట్టి విక్రమార్క చెప్పారు.

## సీఎం రేవంత్కు అండగా ఉంటాం




తెలంగాణ బ్యూరోప్రతినిధిః రిజర్వేషన్ల పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడిన మాటలకు నేను మద్దతు ఇస్తున్న అని కాంగ్రెస్ అధికార ప్రతినిధి జ్ఞాన సుందర్ అన్నారు. మంగళవారం ఆయన గాంధీ భవన్లో మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ మేనిఫెస్టో పై మోడీ వ్యాఖ్యలకు ముందు ఆయన మీద కేసు పెట్టాలి. ఇటలీలో ముస్సోరి లాగా మోడీ దేశాన్ని విధ్వంసం చేసిండని చరిత్ర కారుడు రామచంద్ర గుహ చెప్పిండు. దేశంలో ఎన్నికలు అప్రజాస్వామికంగా జరుగుతున్నాయని ఐక్య రాజ్య సమితి చెప్తోంది. మోడీ మాట్లాడుతున్న అప్రజాస్వామిక మాటలపై సుప్రీం కోర్టు సుమోటోగా స్వీకరించాలి. మతాల మధ్య, కులాల మధ్య చిచ్చు పెడుతుండు. ప్రస్తుతం దేశం విపత్కర పరిస్థితుల్లో ఉంది. రాజ్యాంగాన్ని పరిరక్షించాలంటే కాంగ్రెస్ ను గెలిపించండి. దేశ ప్రజలు అందరు ఒక్కటై ఎన్నికల్లో బీజేపీని ఓడించాలని జ్ఞాన సుందర్ పిలుపునిచ్చారు.

## 28 మంది కార్మికులు చనిపోయినా

# పట్టించుకోని ప్రభుత్వం



● కాంగ్రెస్ పాలనలో ఆటో కార్మికుల జీవితాలు రోడ్డున పడ్డాయి ● మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్రావు

తెలంగాణ బ్యూరోప్రతినిధిః కాంగ్రెస్ పాలనలో ఆటో కార్మికుల జీవితాలు రోడ్డున పడ్డాయని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్రావు అన్నారు. 28మంది ఆటో కార్మికులు చనిపోతే ముఖ్యమంత్రి రేవంత్రెడ్డికి చీమ కుట్టినట్లు కూడా లేదన్నారు. కనీసం వారి కుటుంబాలను కూడా పరామర్శించలేదని చెప్పారు. కార్మికులకు ముందస్తుగా మేడే శుభాకాంక్షలు తెలిపారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలోని శివానుభవ మండపంలో మెదక్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వెంకట్ రాంరెడ్డికి మద్దతుగా ఆటోయూనియన్ కార్మికుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో హరీశ్రావు, వెంకట్ రాంరెడ్డి, బీఆర్ఎస్ ముఖ్యనేతలు, కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా హరీశ్రావు మాట్లాడుతూ... బీజేపీ అధికారంలోకి వచ్చాక కార్మికుల హక్కులు కాలరాయబడ్డాయన్నారు. కార్మికుల హక్కులను ప్రధానమంత్రి నరేంద్రమోదీ కాపాడకుండా ఆదానీ, అంబానీలకు సహకరిస్తున్నారని ఆరోపించారు.

మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో బాండ్ పేపర్లపై కాంగ్రెస్ రాసి ఇచ్చిన హామీలు 100రోజుల్లో ఎందుకు అమలు చేయలేదని ప్రశ్నించారు. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో 6 గ్యారెంటీలపై రేవంత్రెడ్డి ప్రామిసరీ నోట్లు రాశారని.. ఇప్పుడు పార్లమెంట్ ఎన్నికల్లో దేవుళ్లపై ఓట్లు వేస్తున్నారని ఎద్దేవా చేశారు. లోక్సభ ఎన్నికల్లో కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థులకు ఓటేస్తే.. హామీలను అమలు చేయకపోయిన ప్రశ్నించే అస్కారం ఉండదని అన్నారు. వెంకట్ రాంరెడ్డిని మెదక్ ఎంపీగా గెలిపిస్తే కాంగ్రెస్ మెడలు వంచి హామీలు అమలు చేయిస్తామని మాటిచ్చారు. బాండ్ పేపర్ బౌన్స్ అయినా కాంగ్రెస్కు ఎంపీ ఎన్నికల్లో ఓటుతో శిక్ష వేయాలన్నారు. రేవంత్ అసమర్థతతో కరెంటు సరఫరాను కూడా సరిగా చేయలేక పోయారన్నారు. ఈ విషయంలో ఉద్యోగస్తులకు షోకాజ్ నోటీసులు, ట్రాన్స్ఫర్లు చేస్తూ, సస్పెండ్ చేస్తూ రేవంత్ ప్రభుత్వం వేధిస్తోందని ధ్వజమెత్తారు. బీజేపీ మెదక్ ఎంపీ అభ్యర్థి రఘునందన్ రావు సిద్దిపేట అభివృద్ధిని అడ్డుకున్నారని.. అతనికి ఓటుతో బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు.

## తెలంగాణ పదో తరగతి పరీక్షా ఫలితాలు విడుదల

● బాలికలదేపై చేయి 93.23%..బాలురు 89.42శాతం ఉత్తీర్ణత
● గతంతో పోలిస్తే ఈసారి పెరిగిన ఉత్తీర్ణత శాతం ● ఫలితాల్లో మొదటి స్థానంలో నిర్మల్ జిల్లా. 99.05% ● చివరి స్థానంలో వికారాబాద్ జిల్లా 91.31 శాతం ● 3927 స్కూల్స్లో వంద శాతం ఉత్తీర్ణత
● జిల్లా పరిషత్ గవర్నమెంట్ పాఠశాలల్లో 91.31 శాతం ఉత్తీర్ణత
● తెలంగాణ గురుకులాలలో 98.71 శాతం ఉత్తీర్ణత
● జూన్ 3 నుంచి జూన్ 13వ తేదీ వరకు అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్షలు




తెలంగాణ బ్యూరోప్రతినిధిః తెలంగాణ పదో తరగతి పరీక్షల ఫలితాలు విడుదలయ్యాయి. మంగళవారం ఉదయం బషీర్బాగ్లోని ఎస్సీఈఆర్టీలో విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్ర వెంకటేశం ఎస్ఎస్సీ ఫలితాలను విడుదల చేశారు. మొత్తం 91.31 శాతం విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. పదో తరగతి పరీక్షా ఫలితాల్లో ఈసారి కూడా బాలికలదే పై చేయి. బాలికలు 93.23 ఉత్తీర్ణత సాధించగా.. బాలురు 89.42శాతం ఉత్తీర్ణత పొందారు. విద్యార్థులు ఎవరు ఆందోళన చెందవద్దని ఫెయిల్ అయిన విద్యార్థులు సప్లిమెంటరీ పరీక్షలు రాసుకోవచ్చని బుర్ర వెంకటేశం అన్నారు. మార్కులపై విద్యార్థులకు డౌట్స్ ఉంటే రీ వాల్యూయేషన్, రీ వెరిఫికేషన్ కోసం 15 రోజుల పాటు దరఖాస్తు చేసుకోవచు. కాగా.. మార్చి 18వ తేదీ నుంచి ఏప్రిల్ 2వ తేదీ వరకు టెన్త్ పరీక్షలు జరిగాయి. రాష్ట్ర వ్యాప్తంగా 5లక్షల 8వేల 385 మంది విద్యార్థులు పదో తరగతి పరీక్షలు రాశారు. వీరిలో రెగ్యులర్ విద్యార్థులు 4 లక్షల 94 వేల 207 మంది.. ప్రైవేట్ గా 11606 మంది హాజరయ్యారు. వీరిలో బాలురు 2,7,952 మంది, బాలికలు 2,50,433 మంది పరీక్షలు రాశారు. రాష్ట్ర వ్యాప్తంగా 2,676 పరీక్షా కేంద్రాల్లో పరీక్షలు నిర్వహించారు.

# రాజకీయ పార్టీలను నిలదీస్తాం

● బీసీ బిల్లుకు మద్ధతు ప్రకటించే పార్టీని గెలిపిస్తాం ● బీసీ వ్యతిరేక పార్టీలను చిత్తుగా ఓడిస్తాం
● 7న జాతీయ బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర స్థాయి విస్తృత సమావేశం
● జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, ఎంపీ ఆర్.కృష్ణయ్య



తెలంగాణ బ్యూరోప్రతినిధిః పార్లమెంటులో బీసీ బిల్లుకు మద్దతు ప్రకటించే పార్టీ అభ్యర్థులను గెలుపుకు కృషి చేస్తామని, బీసీ వ్యతిరేక పార్టీలను చిత్తు చిత్తుగా ఓడిస్తామని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, ఎంపీ ఆర్. కృష్ణయ్య హెచ్చరించారు. చట్టసభలలో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని, కులగణన చేసి బీసీలకు విద్యా, ఉద్యోగ స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీ రిజర్వేషన్లను 25 శాతం నుంచి 50% పెంచాలని డిమాండ్ చేశారు. స్వతంత్రం వచ్చి 76 సంవత్సరాలు గడిచిన ఈ దేశంలో పేద బీసీ కులాలకు అన్ని రంగాలలో సమాన వాటా లభించడం లేదు. ఇంకా ఈ దేశంలో ప్రపంచ బ్యాంక్ సర్వే ప్రకారం 49 శాతం జనాభా పేదరికం క్రింద జీవిస్తున్నారు. 29 శాతం ప్రజలు నిరక్ష రాశ్యులుగా చదువుకోనోచుకోకుండా ఉన్నారు. ప్రపంచంలో అన్ని దేశాలు శరవేగంతో అభివృద్ధి చెందుతుంటే మనదేశంలో నిరక్షరాస్యత.

పేదరికం, అమాయకత్వం ప్రజలు నలిగిపోతున్నారు. కేంద్రంలో అనేక ప్రభుత్వాలు మారుతున్న బి.సి.ల వాటా బి.సి.లకు లభించడం లేదు. ఇది ప్రజాస్వామ్య దేశం - బీసీలు బిచ్చగాళ్లు కాదు వాటాదారులు వీరి వాటా ఇవ్వకపోతే తిరుగుబాటు తప్పదు. ఇదేమి న్యాయం. భరతమాత ముద్దుబిడ్డలం అందరికీ సమన్యాయం పాటించాలని కోరారు. బీసీలకు అన్యాయం చేస్తే తిరుగుబాటు తప్పదని హెచ్చరించారు. ఇప్పటికైనా బిజెపి పార్టీ బి.సి.ల అనుకూల వైఖరి అవలంబించి, బీసీలకు చట్టసభలలో 50% రిజర్వేషన్లు అమలు చేస్తామని ప్రకటించాలి. బీసీలకు జాతీయ స్థాయిలో ఫీజు రియంబర్స్ మెంట్ పథకం అమలు చేస్తామని, స్కాలర్షిప్ పథకం అమలు పెడతామని, ప్రత్యేక మంత్రిత్వ శాఖ కేంద్రం లో పెట్టి ఏటా రెండు లక్షల కోట్ల బడ్జెట్ బీసీల అభివృద్ధికి కేటాయిస్తామని ప్రకటించాలి. కేంద్రంలో ఖాళీగా ఉన్న 16 లక్షల ఉద్యోగాలు భర్తీ చేయాలని ఎన్ని రోజులు సెంటిమెంటుతో రాముని బొమ్మని చూపి బీసీలను మోసం చేసే చర్యలకు పాల్పడరాదని, మెజార్టీ ప్రజలైన బీసీలను అభివృద్ధి చేసిన భారతదేశం అగ్ర దేశంగా రూపుదిద్దుతుందని అన్నారు. బిజెపి పార్టీలో ఉన్న బీసీ నాయకులు కేంద్రంపై ఒత్తిడి తేవాలని ఆర్.కృష్ణయ్య కోరారు.

**బీసీలకు.. బీజేపీ సమాధానం చెప్పాలి:** బీజేపీ మరోసారి అధికారంలోకి వస్తే రిజర్వేషన్లు ఎత్తివేస్తారని దేశ వ్యాప్తంగా చర్చ జరుగుతోందని, దీనిపై స్పష్టమైన విధానం ప్రకటించాలని ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. ప్రధాని నరేంద్రమోడీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షాలు తెలంగాణలో పర్యటించే సందర్భంగా బీసీలకు స్పష్టమైన హామీ ఇవ్వాలన్నారు. బిజెపి పార్టీ బీసీ/ఎస్సీ/ఎస్టీ రిజర్వేషన్లపై స్పష్టమైన విధానం ప్రధానమంత్రితో ప్రకటన చేయించాలి. దేశంలోని బీసీలకు బిజెపి పార్టీపై అనేక అనుమానాలు ఉన్నవి. ఈ ఎన్నికల సందర్భంగా బిజెపి పార్టీ అగ్ర నాయకులు ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ చేత బీసీలకు అన్ని రంగాలలో బీసీలకు జనాభా ప్రకారం వాటా ఇస్తామని ప్రకటన చేయాలని కృష్ణయ్య డిమాండ్ చేశారు.

## కేసీఆర్ ఓయూను పట్టించుకోలేదు

### ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్

తెలంగాణ బ్యూరోప్రతినిధిః మాజీ సీఎం కేసీఆర్ ఏనాడు ఉస్మానియా యూనివర్సిటీ కి వెళ్ళలేదు,సమస్యలు పట్టించు కోలేదని ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్ విమర్శించారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడారు. విద్యార్థుల సమస్యల పై ఎప్పుడు మాట్లాడలేదు. సమ్మర్ వెకేషన్ కోసం చీప్ వార్డెన్ సర్క్యులర్ జారీ చేసిండు. కేసీఆర్ ముఖ్యమంత్రి గా ఉన్నప్పుడు 2023 లో సర్క్యులర్ ఇచ్చిండు.అది ఫేస్ సర్క్యులర్ అన్నట్లేనా. సమ్మర్ వెకేషన్ లో విద్యార్థులు పోటీ పరీక్షల కోసం అన్ని యూనివర్సిటీలకు ప్రభుత్వం మెస్ ని కల్పిస్తుంది. బాల్క సుమన్ విద్యారులను రెచ్చకొడుతున్నాడు. సమస్యల పై బహిరంగ చర్చకు మేము సిద్ధం. ఏ సమస్యలైన ముఖ్యమంత్రి మంత్రులు వెంటనే పరిషరిస్తున్నరు. ఎన్నికల కోడ్ తర్వాత నేను యూనివర్సిటీ విద్యార్థుల బాధ్యత తీసుకుంటా. బీఆర్ఎస్ నేతల దొంగ మాటలు నమ్మొద్దు అని బల్మూర్ వెంకట్ స్పష్టం చేశారు.

## రాహిల్ను అరెస్ట్ చేయొద్దు..

హైదరాబాద్ : జూబ్లీహిల్స్ రోడ్డు ప్రమాదం కేసులో బోధన్ మాజీ ఎమ్మెల్యే షకీల్ కుమారుడు రాహిల్కు హైకోర్టులో ఊరట లభించింది. రాహిల్ను రెండు వారాల వాటు అరెస్టు చేయకుండా ధర్మాసనం స్టే విధించింది. గతంలో రాహిల్కు హైకోర్టు ఇచ్చిన బెయిల్ను సవాల్ చేస్తూ జూబ్లీహిల్స్ పోలీసులు అపీల్కు వెళ్లారు. ఈరోజు (మంగళవారం) పోలీసుల పిటిషన్పై హైకోర్టులో విచారణ జరిగింది. రాహిల్ తరవు న్యాయవాది కోర్టులో కౌంటర్ దాఖలు చేశారు. ఇరువురి వాదనలు విన్న హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. రెండు వారాల పాటు రాహిల్ను అరెస్టు చేయొద్దంటూ హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. కాగా.. రెండేళ్ల క్రితం జూబ్లీహిల్స్ రోడ్ నెంబర్ 45లో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ చిన్నారి మృతి చెందగా.. మరొకరు తీవ్రంగా గాయపడ్డారు.

# ట్రైబ్యునల్ను ఆశ్రయించిన తెలుగు రాష్ట్రాలు


● కృష్ణా జలాల్లో 789 టీఎంసీలను కేటాయించాలి
● బ్రిజేష్ కుమార్ ట్రైబ్యునల్కు తెలంగాణ లేఖ




తెలంగాణ బ్యూరో ప్రతినిధి : హైదరాబాద్:కృష్ణా జలాల్లో తమ అవసరాలు 2,099 టీఎంసీలుగా రెండు తెలుగు రాష్ట్రాలు బ్రిజేష్ కుమార్ ట్రైబ్యునల్కు నివేదించాయి. ఇందులో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఉన్న1050 టీఎంసీల్లో తమకు వాటాగా 789 టీఎంసీలను కేటాయించాలని బ్రిజేష్ కుమార్ ట్రైబ్యునల్ను తెలంగాణ ప్రభుత్వం కోరింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కృష్ణా జలాల్లో ఉన్న 1050 టీఎంసీల్లో తమకు వాటాగా 789 టీఎంసీలను కేటాయించాలని బ్రిజేష్ కుమార్ ట్రైబ్యునల్ను తెలంగాణ ప్రభుత్వం కోరింది. ఈ మేరకు ట్రైబ్యునల్కు సమర్పించిన స్టేట్మెంట్ ఆఫ్ కేసులో వివరాలను పొందుపరచి విజ్ఞప్తి చేసింది. ఇప్పటికే నిర్మాణం పూర్త వినియోగంలో ఉన్న ప్రాజెక్టులకు 299 టీఎంసీలు, నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టులకు 238 టీఎంసీలు, భవిష్యత్లో కట్టనున్న ప్రాజెక్టులకు 216 టీఎంసీలు, తాగునీటి అవసరాలకు 36 టీఎంసీలు కలిపి మొత్తంగా 789 టీఎంసీలు కేటాయించాలని నివేదించింది. కృష్ణా జలాల్లో 75 శాతం లభ్యత ఆధారంగా 555 టీఎంసీలు, 65 శాతం లభ్యత ఆధారంగా 575 టీఎంసీలు కేటాయించాలని నివేదించింది. ఎస్ఎల్బీసీ, కల్వకుర్తి, నెట్టెంపాడు, పాలమూరు రంగారెడ్డి, డిండి ఎత్తిపోతల పథకాలకు 238 టీఎంసీలు కావాలని కోరింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కేటాయించిన 512 టీఎంసీల్లో 291 టీఎంసీల మిగులుకు అవకాశం ఉందని ఆ జలాలను తెలంగాణలో నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టులకు కేటాయించాలని ట్రైబ్యునల్కు విజ్ఞప్తి చేసింది. అందుకు సంబంధించిన వివరాలను రాష్ట్ర ప్రభుత్వం సమర్పించింది.బచావత్ కేటాయింపుల్లో తెలంగాణ వాటా 555 టీఎంసీలు : బచావత్ ట్రైబ్యునల్ 75 శాతం నీటి లభ్యత కింద కేటాయించిన 811 టీఎంసీలలో తమకు దక్కాల్సింది 555 టీఎంసీల కంటే తక్కువ కాదని, ఈ మేరకు కేటాయించాలని తెలంగాణ కోరింది. కృష్ణా ట్రైబ్యునల్-2 అదనంగా 65 శాతం నీటి లభ్యత కింద చేసిన 43 టీఎంసీల కేటాయింపు మొత్తాన్ని మా వాటాగా ఇవ్వాలని కోరింది.

సరాసరి నీటి లభ్యత కింద కేటాయించిన 145 టీఎంసీలలో 120 టీఎంసీలకు తక్కువ కాకుండా ఇవ్వాలని కోరింది. గోదావరి నుంచి కృష్ణాబేసిన్కు మళ్లించే నీటిలో 45 టీఎంసీలను తెలంగాణకే కేటాయించాలని తెలిపింది. సుప్రీంకోర్టులో ఉన్న సివిల్ అప్పీల్ 5178 కేసులో అదనంగా వచ్చే మొత్తం నీటిని తెలంగాణకు కేటాయించాలి. కృష్ణా బేసిన్కు బయట ఉన్న నాగార్జునసాగర్, కేసీ కాలువ, తుంగభద్ర హెచ్చెల్సీ, గుంటూరు ఛానల్ కింద ఆయకట్టును ఒక ఆరుతడి పంటకు మాత్రమే పరిమితం చేయాలి. 1976 తర్వాత కృష్ణా బేసిన్కు బయట 75 శాతం నీటి లభ్యత కింద చేపట్టిన ప్రాజెక్టులకు నీటిని మళ్లించకుండా చూడాలని కోరింది. బ్రిజేష్కుమార్ ట్రైబ్యునల్ కేటాయింపుల మేరకు 2,578 టీఎంసీలకు మించి వచ్చే మిగులు నీటిని పూర్తిగా వినియోగించుకొనే స్వేచ్ఛను తెలంగాణకు ఇవ్వాలని పేర్కొన్నారు. బేసిన్ అవసరాలకు, బేసిన్లోని ప్రాజెక్టులకు ప్రాధాన్యం ఇవ్వడంతోపాటు తెలంగాణకు చేసిన కేటాయింపులు కచ్చితంగా వచ్చేలా చూడాలి. రాష్ట్రంపై ప్రభావం చూపే ఏ ప్రాజెక్టులనూ ఆంధ్రప్రదేశ్ చేపట్టకుండా ట్రైబ్యునల్ ఆదేశాలు ఇవ్వాలని కోరింది.

## ఈటలను భారీ మెజార్టీతో గెలిపిస్తాం



తెలంగాణ బ్యూరోప్రతినిధిః మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గంలో బీజేపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న మాజీ మంత్రి ఈటల రాజేందర్ భారీ మెజార్టీతో గెలుపు ఖాయమని తెలంగాణ ఆరెకటిక సేవా సమతి వ్యవస్థాపక అధ్యక్షుడు కళ్యాణ్కార్ ఈశ్వర్ చౌదరి ధీమా వ్యక్తం చేశారు. ఈ మేరకు మంగళవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. గత బీఆర్ఎస్ పాలనలో ఆరె కటిక సామాజిక వర్గానికి ఎలాంటి న్యాయం జరుగలేదన్నారు. బీసీ కార్పొరేషన్ ద్వారా సబ్సిడీ రుణాలను ఇవ్వలేదన్నారు. ఆరె కటికలను రాజకీయంగా ఎదగనీయకుండా అణచివేశారని తెలిపారు. ఫెడరేషన్లకు నిధులు విడుదల చేయకుండా, ఆర్థికంగా బలోపేతం చేయకుండా అభివృద్ధి ఎలా సాధ్యమని ప్రశ్నించారు. బీఆర్ఎస్ పాలనలో బీసీ కార్పొరేషన్, కుల ఫెడరేషన్లను నిర్వీర్యం చేశారని ధ్వజమెత్తారు. నీళ్లు, నిధులు, నియామకాలు నినాదంతో ఏర్పడిన ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో అణగారిన వర్గాలను పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. బీసీ బిడ్డగా ఈటల రాజేందర్ రాజకీయంగా ఎదుగుతుంటే బీఆర్ఎస్ శ్రేణులు ఓర్వలేక పోయాయని విమర్శించారు. ఆరె కటిక సామాజిక వర్గం ఈటల రాజేందర్కు పూర్తి అండగా ఉన్నారని, ఆయన గెలుపు నల్లేరు మీద నడకే అని కళ్యాణ్కార్ ఈశ్వర్ చౌదరి స్పష్టం చేశారు.



# కార్మిక-శ్రామికుల కండరాలే అభివృద్ధికి పునాదులు

## శ్రమైక జీవన సౌందర్యానికి లాల్‌సలాం

## భువిలోన కార్మికుండొక భాగ్యశాలి

**ప్రాచీన కాలంలో కార్మిక కర్షక లోకం వసంతోత్సవంగా నిర్వహించుకునే 'మే డే'ను 01 మే రోజున 'అంతర్జాతీయ కార్మిక దినం'గా లేదా 'కార్మిక దినం'గా పాటించిన ఆనవాయితీగా వస్తున్నది. 01 మే 1886న చికాగోలో 3 లక్షల కార్మికులతో జరిగిన శ్రామికలోకపు ప్రతిఘటన ఉద్యమం హింసాత్మకంగా మారడం, అనేక రోజులు కొనసాగడం జరిగింది. 04 మే 1886 రోజున 'హేమాల్కెట్ అఫైర్స్' దుర్ఘటన (పోలీస్ కాల్పుల్లో 11 మంది కార్మికులు ప్రాణాలు కోల్పోతారు) స్మారకార్థం 'మే డే' నిర్వహించుట జరుగుతున్నది. 1889లో పారిస్‌లో జరిగిన అంతర్జాతీయ మార్కిస్ట్ సోషలిస్ట్ కాంగ్రెస్ తీర్మానం ప్రకారం కార్మిక దినం నిర్వహించుటకు నిర్ణయించారు. కార్మిక ఉద్యమ ఫలితంగా రోజుకు 12 - 16 గంటల పనికి బదులుగా 8 గంటలు మాత్రమే ఉండాలనే నియమం అమలులోకి వచ్చింది. అమెరికా, జర్మనీ, ఫ్రాన్సు, ఇంగ్లాండ్ దేశాల్లో ప్రారంభమైన మే డే ఉత్సవాలు నేడు**

'శ్రమైక జీవన సౌందర్యానికి సమానమేది లేనే లేదోయ్' అని, 'కష్టేఫలి' అని నాటి పెద్దలు చెప్పిన మాట. కాలక్రమేణా శ్రమను గుర్తించక వివక్షకు గురైనరోజు 'చాకిరొకరిది, సౌఖ్యమొకరిది సాగదింకా తెలుసుకో' అని ఎప్పుడో కవులు హెచ్చరించినా కార్మికుల శ్రమదోపిడి అడ్డుకట్ట పడలేదు. భారత స్వాతంత్ర్య పోరాటాల ముందునుండి నేటివరకు ప్రపంచవ్యాప్తంగా 'శ్రమయేవ జయతే' అనేది నినాదంగా పనిచేస్తున్న కార్మిక వర్గం మానవాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నారు. అనేక ప్రభుత్వ, ప్రైవేటు ఉత్పాదక, నిర్మాణ రంగాల్లో పనిచేస్తున్న కోట్లాదిమంది కార్మికుల శ్రమ ఫలితమే పారిశ్రామికాభివృద్ధికి, సమాజాభివృద్ధికి కారణం. జాతీయంగా, అంతర్జాతీయంగా అంతరిక్షంలోకి, పంపుతున్న ఉపగ్రహాల తయారీలోకూడా శాస్త్రవేత్తలతోపాటు సమానంగా శ్రమించి ప్రయోగాలు విజయవంతం కావడానికి కీలక పాత్ర పోషించి, ప్రపంచ దేశాల కీర్తి కిరీటంలో భాగస్వాములవుతున్నారు. కానీ ప్రపంచవ్యాప్తంగా అనేక పెద్ద పెద్ద పరిశ్రమల్లో మినహాయిస్తే చిన్న చిన్న పరిశ్రమల్లో పనిచేసే కార్మికులకు ఉద్యోగ భద్రతకానీ, ఆరోగ్య భద్రతకానీ, బ్రతుకు భరోసా కానీ లేదు.విద్యుచ్ఛక్తి రంగంలోను, బొగ్గుగనుల్లోను, ఉక్కుగనుల్లోను, విమాన, రైల్వే, రవాణా, మోటారు రంగాల్లోను, ప్రాజెక్టుల నిర్మాణం, డ్రేనేజీల నిర్వహణ, కాలువల, చెరువుల, గృహసముదాయాల నిర్మాణాల్లో ప్రాణాలను ఫణంగా పెట్టి పనిచేస్తున్న కార్మికులను కనీసం ఈ మేడే నాడైనా మనసారా అభినందిద్దాం!.






మేడ్ ఇన్ ఇండియా అన్నా, మేక్ ఇన్ ఇండియా అన్నా, అది నెరవేరాలంటే కార్మిక భాగస్వామ్యం తప్పనిసరి. కరోనా సమయంలో అనేక పరిశ్రమలు మూతపడి అనేకమంది కార్మికులు ఉపాధి కూలీల అవతారమెత్తి, వివిధ ప్రాంతాలకు వలసబాట పట్టారు. ఉత్పాదక రంగాల్లో కష్టపడి పనిచేసి దేశ ఆర్థికాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న కార్మికులు వారి హక్కులను నిర్లక్ష్యం చేసిన ప్రభుత్వాలపై నిరంతరం పోరాటం చేస్తూనే ఉన్నారు. ఫ్యాక్టరీల్లోను ఇంకా చాలా కంపెనీల్లో నిరక్షరాస్యులైన కార్మికులతోను, బాల కార్మికులతోను, మహిళా కార్మికులతోను పనిగంటలు పెంచి, వారాంతపు సెలవులు కూడా లేకుండా చేసి, వెట్టిచారికీ చేయించుకుంటున్న సందర్భంలో వారి ఉనికికోసం ఉ ద్యమాలు ఊ ఎ ి రి

## దేశ ప్రగతి రథ చక్రాలు

శ్రామిక లోకం కండలు పిండి చేస్తేనే, మనందరికీ ఆధునిక జీవితం సులభతరం అవుతున్నదని మరువరాదు. గత రెండు ఏండ్లుగా ప్రపంచవ్యాప్తంగా కమ్మిన కరోనా చీకట్లలో అన్ని వర్గాల ప్రజలు నలుగుతూనే ఉన్నారు. లాక్‌డౌన్, కర్ఫ్యూ, పలు ఆంక్షల నడుమ బడుగులు, శ్రామికవర్గాలు, కార్మిక సమాజపు పూట గడవడం గగనం అయ్యింది. మహానగరాల్లోని వలసదారులు తమ పాదాలను మండు వేసవి నిప్పుల మీద మోపుతూ తమ ఊళ్ళకు కన్నీళ్లను దిగమింగుతూ పయనం కావడం, నరకయాతన పడడం మనమింకా మరిచి పోలేదు. కార్మిక కర్షక శ్రామిక లోకం పని దొరక్క, కరోనా క్రమశిక్షణ పాటిస్తూ కుటుంబాలను పోషించడం కష్టం అయ్యింది. కోవిడ్–19 దుష్ప్రభావం అన్ని వర్గాల ప్రజలపై పడినప్పటికీ కార్మిక శ్రామిక లోకపు ధీనులపై అధికంగా పడింది.


పోసుకున్నాయి. కార్మిక సంక్షేమంపై దృష్టిపెట్టకుండా ఉద్యమాలపై ప్రభుత్వాలు మోపిన ఉక్కుపాదం కొన్నిచోట్ల అదే ఉగ్రవాదానికి దారితీసి వారిని ఈ సమాజానికి దూరం చేసింది. ప్రభుత్వాల విధానాలను ఎప్పటికప్పుడు కమ్యూనిస్టు పార్టీలు వ్యతిరేకిస్తూ వారికి అండగా నిలబడుతూనే ఉన్నాయి. అయినా ఆగని ఈ పోరాటల్లో అశువులు బాసిన అమాయకులెందరో. స్వాతంత్ర్యానికి ముందే పోరాట స్ఫూర్తిని నింపుకున్న కార్మికులు నరనరాన దేశభక్తి నింపుకుని అప్పటి రాజకీయ నాయకుల ప్రోత్సాహంతో స్వాతంత్ర్య పోరాటంలో నిర్మాణాత్మక పాత్రను పోషించారు. ప్రస్తుతం టెక్నాలజీ పెరిగిన కారణంగా చాలాచోట్ల మ్యాన్‌పవర్‌తో పనిలేకుండా కార్మికులను తొలగించి లేదా తగ్గించి, ప్రభుత్వరంగ సంస్థలను ప్రవేట్ పరం చేస్తూ చేతులు దులుపుకోవడం వల్ల అనేకమంది ఉపాధి కోల్పోయి రోడ్డున పడుతున్నారు. పెట్టుబడి దారుల, ప్రైవేటు భాగస్వామ్యంలో నలిగిపోతున్న కార్మికుల జీవితాలకు పోరాట స్ఫూర్తినిస్తూ మహాకవి శ్రీశ్రీ లాంటి వారెందరో చైతన్య గీతాలు వ్రాసి అసమానతలు లేని నిత్యనూతన సమాజంగా మారాలని కోరుకున్నారు. ప్రపంచ వ్యాప్తంగా నే టి కో




కొనసాగుతున్న అధిపత్య ధోరణితో అణగారిన వర్గాలు కనీసం స్వేచ్ఛగా బ్రతకాలని కోరుకోవడం తప్పులేదు. రాజకీయాలతో పని లేకుండా ఏ నాయకుడైనా కార్మికుల సంక్షేమానికి అధిక ప్రాధాన్యతనిస్తూ వారికి సామాజిక భద్రత కల్పించాలని కోరుకుందాం

### తొలి ఎర్ర జెండా ఎగిరేసిన మే డే:

భారతదేశంలోని మద్రాస్‌లో 'సింగరవెలార్' నాయకత్వంలో 'హిందుస్థాన్ లేబర్ కిసాన్ పార్టీ' ఆధ్వర్యంలో 01 మే 1923న తొలి సారి ఎర్ర జెండా ఎగరేసి 'మే డే' నిర్వహించారు. ఇండియాలో 01 మే రోజున ప్రభుత్వ సెలవు దినంగా మే డే నిర్వహించుట జరుగుతున్నది. మన దేశంలో మే డే రోజున కార్మిక శ్రామిక వర్గాల సభలు, సమావేశాలు, ఎర్ర జెండాలు చేతబూని కార్మికపు హక్కుల కోసం ర్యాలీలు నిర్వహిస్తూ, అమూల్య సేవలు అందించిన కార్మికులను సన్మానించడం, విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన కార్మికులకు నివాళులు అర్పించడం ఆనవాయితీగా వస్తున్నది. మన దేశంలో 'మే డే' ఉత్సవాలను హిందీలో 'కామ్గర్ దిన్' లేదా 'శ్రామిక్ దివస్', మరాఠీలో 'కామ్గర్ దివస్', తమిళంలో 'ఉజైపలార్ దినం'గా నిర్వహిస్తారు. 01 మే 1960 రోజున బొంబాయ్ రాష్ట్రం భాషా ప్రాతిపదికగా విభజింపబడి మహారాష్ట్ర, గుజరాత్‌లు ఏర్పడ్డాయి. దీనికి గుర్తుగా 01 మే రోజున 'మహారాష్ట్ర డే', 'గుజరాత్ డే'లను ఘనంగా నిర్వహిస్తారు.




### పరి'శ్రమ'లోనే శ్రమ ఉంది:

ప్రపంచంలో ఏ మూలన ఏ దుర్ఘటన జరిగినా తొలి దెబ్బ మాత్రం పేద బడుగు బలహీన వర్గాల బతుకుల మీద మాత్రమే పడడం జరుతున్నది. కార్మికులు లేనిదే ప్రగతిరథం సాగదు, పరిశ్రమలు కదలవు. పరి'శ్రమ'లోనే శ్రామికుడి 'శ్రమ' దాగి ఉన్నది. దేశ ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక అభివృద్ధి మొత్తం కార్మికుల కండరాల మీదనే ఆధారపడి ఉంటుంది. శ్రామిక వర్గాలే వ్యవసాయ, పారిశ్రామిక పురోగతికి పుణాదులుగా నిలబడి చేమటోడ్చుతారు. శ్రామికలోకం చల్లగా ఉంటేనే సమాజం సర్వతోముఖాభివృద్ధి చెందినట్లుగా ప్రమాణీకరించాలి. దేశ ప్రతిరథానికి కార్మికులే చక్రాలు, శ్రామికుల చెమట చుక్కలే ఇంధనాలుగా నిలుస్తున్నాయి.

**డా: బుర్ర మధుసూదన్ రెడ్డి, 9949700037**
**–జోస్యుల వేణుగోపాల్, 9440436806**

## ప్రపంచ కార్మిక వేదిక మే డే

ప్రపంచదేశాలన్నీ మే డే ఉత్సవాలను వేరు వేరు రోజుల్లో ఘనంగా తమదైన రీతిలో నిర్వహిస్తుంటాయి. వివిధ దేశాలు 'మే డే' ఉత్సవాలను విలక్షణంగా, వైవిధ్య భరితంగా నిర్వహిస్తారు. కొన్ని ప్రాంతాల్లో మే డే రోజు ఉదయం కురిసే మంచుతో ముఖం కడుక్కవడం జరుగుతుంది. బ్రిటన్‌లో వసంత రుతు ఆగమన ఉత్సవంగా మే డే జరుపుకుంటారు. మే డే రోజు ఉదయం వేళలో పిల్లలను పాదరక్షలు లేకుండా నడిపించడం అనే సాంప్రదాయం కూడా ఉన్నది. చెట్ల కొమ్మలకు పలు వర్ణాల రిబ్బన్స్, పుష్పాలను అలంకరిస్తారు. కొన్ని దేశాల్లో టర్నిప్ మొక్కలను నాటడం, చేపలు పట్టడం, తేనెటీగల పెంపకం దారులు తేనెటీగలను కదిలిస్తారు.



# గెలుపులో సాల్ట్ సరిపోయింది - గంభీర్

గౌతమ్ గంభీర్ మెంటార్గా బాధ్యతలు చేపట్టిన తర్వాత కోల్కతా నైట్ రైడర్స్ శైలి మారింది. కేకేఆర్ ఆటలో దూకుడు పెరిగింది. తిరిగి ఓపెనర్ అవతారమెత్తిన సునీల్ నరైన్ సత్తాచాటుతున్నాడు. యువ ప్లేయర్లు రఘువంశీ, హర్షిత్ రాణా ఆకట్టుకుంటున్నారు. అంతేగాక కోల్కతా ఆల్రౌండ్ షోతో అలరిస్తూ పాయింట్స్ టేబుల్లో టాప్-2లో నిలిచింది.వీటన్నింటికీ గంభీర్ పరోక్షంగా ఓ కారణమయ్యాడు. ఆటగాళ్లలో ఆత్మవిశ్వాసాన్ని నింపుతూ గంభీర్ బరిలోకి దించుతున్నాడు. అయితే జట్టుపై తన ప్రభావాన్ని చూపిస్తున్న గంభీర్ ఆసక్తికర ట్వీట్ చేశాడు. ఢిల్లీ క్యాపిటల్స్పై కేకేఆర్ ఘన విజయం సాధించడంతో తమ జట్టును కొనియాడాతూ పోస్ట్ చేశాడు. "కోల్కతా స్టైల్లో విజయం.
'సాల్ట్' సరిపోయింది" అని గంభీర్ ట్వీటాడు. ఈడెన్ గార్డెన్స్ వేదికగా ఢిల్లీ క్యాపిటల్స్తో సోమవారం ఏకపక్షంగా సాగిన మ్యాచ్లో కోల్కతా నైట్ రైడర్స్ ఏడు వికెట్ల తేడాతో ఘన విజయం సాధించిన విషయం తెలిసిందే. గెలుపులో ఓపెనర్ సాల్ట్ కీలక పాత్ర పోషించాడు. 33 బంతుల్లో 68 పరుగులు చేశాడు. మూడు ఫోర్లు, ఓ సిక్సర్ బాదాడు. దీంతో సాల్ను ప్రశంసిస్తూ గంభీర్ ట్వీట్ చేశాడు.

కాగా, టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్ చేసిన ఢిల్లీ క్యాపిటల్స్ నిర్ణీత 20 ఓవర్లలో తొమ్మది వికెట్లకు 153 పరుగులు చేసింది. కుల్దీప్ యాదవ్ (35; 26 బంతుల్లో, 54, 16), రిషభ్ పంత్ (27; 20 బంతుల్లో, 24, 16) టాప్ స్కోరర్లు. వరుణ్ చక్రవర్తి మూడు వికెట్లతో (3/16)తో సత్తాచాటాడు. హర్షిత్ రాణా (2/28), వైభవ్ అరోరా (2/29) చెరో రెండు వికెట్లు తీశారు. అనంతరం ఛేదనకు వచ్చిన కేకేఆర్ 16.3 ఓవర్లలోనే మూడు వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని సాధించారు. ఫిల్ సాల్ట్ (68; 33 బంతుల్లో, 74, 56) మెరువు ఇన్నింగ్స్ ఆడాడు.



## ఐపీఎల్ వల్లే రింకూను తీసుకోలేదు

టీ20 ప్రపంచకప్ 2024 బరిలోకి దిగే భారత జట్టును బీసీసీఐ ప్రకటించింది. 15 మంది సభ్యులతో కూడిన జట్టు వివరాలను అజిత్ అగార్కర్ సారథ్యంలోని సెలెక్షన్ కమిటీ మంగళవారం వెల్లడించింది. ఈ మెగా టోర్నీలో భారత కెప్టెన్గా రోహిత్ శర్మ, వైస్ కెప్టెన్గా హార్దిక్ పాండ్యా వ్యవహరించనున్నారు. ఈ ప్రపంచకప్కు అగ్రరాజ్యం అమెరికాతో పాటు వెస్టిండీస్ సంయుక్తంగా ఆతిథ్యమివ్వనున్నాయి. జూన్ 1న ఈ మెగా టోర్నీ ప్రారంభం కానుండగా.. భారత్ తమ తొలి మ్యాచ్ను జూన్ 5న ఐర్లాండ్తో తలపడనుంది. రోడ్డు ప్రమాదంతో జట్టుకు దూరమైన రిషభ్ పంత్ ఈ ప్రపంచకప్తో భారత జట్టులోకి రీఎంట్రీ ఇవ్వనున్నాడు. జట్టు ఎంపికలో ఎలాంటి సంచలనాలకు తావివ్వని బీసీసీఐ అందరూ ఊహించిన జట్టునే ఎంపిక చేసింది. అయితే విధ్వంసకర ఫినిషర్ రింకూ సింగ్, స్టార్ ఓపెనర్ శుభ్మన్ గిల్లను స్టాండ్బై లిస్ట్లో చేర్చింది. సీనియర్ బ్యాటర్ కేఎల్ రాహుల్ను విస్మరించింది. గతేడాదిగా భారత టీ20 జట్టులో కొనసాగిన రింకూ సింగ్, శుభ్మన్ గిల్లను పక్కనపెట్టడం అందర్నీ ఆశ్చర్యపరిచింది.

**ఐపీఎల్ వల్లే..**

అయితే ఐపీఎల్ 2024 సీజన్ ప్రదర్శనే రింకూ సింగ్ను పక్కనపెట్టడానికి కారణమైనట్లు అర్థమవుతోంది. ఏ ఐపీఎల్ ప్రదర్శనతో అయితే భారత జట్టులోకి వచ్చాడో.. ఆ టోర్నీ వల్లే రింకూ సింగ్ గోల్డెన్ ఛాన్స్ చేజార్చుకున్నాడు. ప్రస్తుత సీజన్లో కేకేఆర్ తరఫున రింకూ సింగ్ పేలవ ప్రదర్శన కనబర్చాడు. ఇప్పటి వరకు 9 మ్యాచ్లు ఆడిన రింకూ సింగ్.. 150 స్ట్రైక్రేట్తో 123 పరుగులే చేశాడు. ఈ గణంకాలతోనే రింకూ సింగ్ను పక్కనపెట్టినట్లు అర్థమవుతోంది. అయితే ఈ సీజన్లో అతనికి బ్యాటింగ్ చేసే అవకాశం కూడా పెద్దగా రాలేదనే విషయాన్ని సెలెక్టర్లు గుర్తించలేదు. 9 మ్యాచ్లో అతను 82 బంతులు మాత్రమే ఆడాడు. అంతేకాకుండా ఫిల్ సాల్ట్, సునీల్ నరైన్, వెంకటేశ్ అయ్యర్, శ్రేయస్ అయ్యర్, ఆండ్రీ రస్సెల్ సూపర్ బ్యాటింగ్తో రింకూ సింగ్ ఆడాల్సిన అవసరం కూడా లేకుండా పోయింది. అంతేకాకుండా శివమ్ దూబే సూపర్ ప్రదర్శన కూడా రింకూ సింగ్ ఎంపికను అడ్డుకున్నట్లు అర్థమవుతోంది. సీఎస్కే తరఫున ఫినిషర్గా ఆడుతున్న దూబే సంచలన బ్యాటింగ్తో ఆ జట్టు విజయాల్లో కీలక పాత్ర పోషిస్తున్నాడు. ఈ క్రమంలోనే రింకూ సింగ్ కంటే బౌలింగ్ చేసే సామర్థ్యం కలిగిన శివమ్ దూబేనే సెలెక్టర్లు సరైన ఫినిషర్గా భావించి ఎంపిక చేసినట్లు అర్థమవుతోంది. రింకూ సింగ్ను పక్కనపెట్టడాన్ని మాత్రం అభిమానులు జీర్ణించుకోలేకపోతున్నారు. ప్రస్తుతం స్టాండ్ బై లిస్ట్లో ఉన్న అతను టోర్నీ ప్రారంభమయ్యే సమయానికి తుది జట్టులోకి రావాలని ఆకాంక్షిస్తున్నారు.

**భారత టీ20 ప్రపంచకప్ జట్టు:** రోహిత్ శర్మ(కెప్టెన్), యశస్వి జైస్వాల్, విరాట్ కోహ్లి, సూర్యకుమార్ యాదవ్, సంజూ శాంసన్, రిషభ్ పంత్(కీపర్), హార్దిక్ పాండ్యా, శివమ్ దూబె, రవీంద్ర జడేజా, అక్షర్ పటేల్, కుల్దీప్ యాదవ్, యుజ్వేంద్ర చాహల్, జస్ప్రీత్ బుమ్రా, అర్ష్దీప్ సింగ్, మహమ్మద్ సిరాజ్.



# టీ20 భారత జట్టును ప్రకటించిన బీసీసీఐ

టీ20 ప్రపంచకప్ 2024 బరిలోకి దిగే భారత జట్టును భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) ప్రకటించింది. 15 మంది సభ్యులతో కూడిన జట్టు వివరాలను మంగళవారం సోషల్ మీడియా వేదికగా వెల్లడించింది. ఎలాంటి సంచలనాలకు తావివ్వని బీసీసీఐ.. అందరూ ఊహించిన జట్టునే ఎంపిక చేసింది. మెగా టోర్నీలో భారత జట్టును రోహిత్ శర్మ నడిపించనుండగా.. హార్దిక్ పాండ్యా అతనికి డిప్యూటీగా వ్యవహరించనున్నాడు. ఘోర రోడ్డు ప్రమాదంతో 15 నెలలుగా ఆటకు దూరమైన రిషభ్ పంత్.. తిరిగి టీమిండియాలో చోటు దక్కించుకున్నాడు. రెండో వికెట్ కీపర్గా సంజూ శాంసన్ను ఎంపికయ్యాడు. దాంతో కేఎల్ రాహుల్కు నిరాశే ఎదురైంది. స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లితో పాటు సూర్యకుమార్ యాదవ్, యువ ఓపెనర్ యశస్వి జైస్వాల్ ప్రపంచకప్ జట్టులో చోటు దక్కించుకున్నారు. ఐపీఎల్లో నిలకడగా రాణిస్తున్న శివమ్ దూబేకు అవకాశం దక్కింది. స్పిన్ ఆల్రౌండర్లుగా రవీంద్ర జడేజా, అక్షర్ పటేల్లను ఎంపిక చేసిన బీసీసీఐ.. స్పెషలిస్ట్ స్పిన్నర్లుగా కుల్దీప్ యాదవ్, యుజ్వేంద్ర చాహల్లకు అవకాశం కల్పించింది. పేసర్లుగా అర్ష్దీప్ సింగ్, జస్ప్రీత్ బుమ్రా, మహమ్మద్ సిరాజ్ ఎంపికయ్యారు. శుభ్మన్ గిల్, రింకూ సింగ్, ఖలీల్ అహ్మద్, ఆవేశ్ ఖాన్లను స్టాండ్బై ఆటగాళ్లుగా ఎంపిక చేశారు. బీసీసీఐ ప్రకటించిన జట్టును చూస్తుంటే ఐపీఎల్ ప్రదర్శనను పరిగణలోకి తీసుకున్నట్లు కనిపించడం లేదు. గతేడాదిగా టీ20 జట్టులో కొనసాగిన ఇషాన్ కిషన్, తిలక్ వర్మ, రవి బిష్ణోయ్లకు మొండి చెయ్యే ఎదురైంది. ఐపీఎల్ 2024 సీజన్లో సత్తా చాటుతున్న రియాన్ పరాగ్, శశాంక్ సింగ్, అషుతోష్ శర్మ, మయాంక్ యాదవ్లను కూడా సెలెక్టర్లు పట్టించుకోలేదు. జూన్ 1 నుంచి అగ్రరాజ్యం అమెరికా వేదికగా టీ20 ప్రపంచకప్ ప్రారంభం కానుంది. జూన్ 29 వరకు జరగనున్న ఈ టోర్నీ ప్రధాన మ్యాచ్లకు వెస్టిండీస్ ఆతిథ్యం ఇవ్వనుంది.

**భారత టీ20 ప్రపంచకప్ జట్టు:** రోహిత్ శర్మ(కెప్టెన్), యశస్వి జైస్వాల్, విరాట్ కోహ్లి, సూర్యకుమార్ యాదవ్, సంజూ శాంసన్, రిషభ్ పంత్(కీపర్), హార్దిక్ పాండ్యా, శివమ్ దూబే, రవీంద్ర జడేజా, అక్షర్ పటేల్, కుల్దీప్ యాదవ్, యుజ్వేంద్ర చాహల్, జస్ప్రీత్ బుమ్రా, అర్ష్దీప్ సింగ్, మహమ్మద్ సిరాజ్.

స్టాంబ్బై ఆటగాళ్లు: శుభ్మన్ గిల్, రింకూ సింగ్, ఖలీల్ అహ్మద్, ఆవేశ్ ఖాన్

## ఐపీఎల్ నుంచి ఇంగ్లండ్ ప్లేయర్లు ఔట్

మరో నెల రోజుల్లో ప్రారంభం కానున్న టీ20 వరల్డ్ కప్కు డిఫెండింగ్ ఛాంపియన్ ఇంగ్లండ్ తమ జట్టును ప్రకటించింది. బట్లర్ సారథ్యంలో 15 మందితో కూడిన బృందాన్ని మంగళవారం వెల్లడించింది. ప్రమాదకర బౌలర్ జోఫ్రా ఆర్చర్ తిరిగి జట్టులోకి వచ్చాడు. గాయాలు కారణంగా దాదావు ఏడాది ఆటకు దూరమైన అతడు ప్రపంచకప్తో రీఎంట్రీ ఇవ్వనున్నాడు. మరోవైపు గతేడాది సెప్టెంబర్ నుంచి జట్టుకు దూరమైన క్రిస్ జోర్డాన్ను కూడా ఇంగ్లండ్ బోర్డు ఎంపిక చేసింది. బట్లర్, విల్ జాక్స్, ఫిల్ సాల్ట్, జానీ బెయిర్స్టోలకు టాప్ ఆర్డర్ బ్యాటర్లుగా అవకాశం ఇచ్చింది. ఎడమచేతి వాటం బ్యాటర్లు బెన్ డకెట్, మొయిన్ అలీని కూడా బ్యాటింగ్ లైనప్లో చోటిచ్చింది. లోయర్ ఆర్డర్లో హ్యారీ బ్రూక్, లివింగ్స్టోన్, సామ్ కరన్ను ఎంపిక చేసింది. అయితే వరల్డ్ కప్కు ఎంపిక చేసిన టీమే పాకిస్థాన్తో టీ20 సిరీస్ ఆడనుందని ఇంగ్లండ్ బోర్డు (ఈసీబీ) ప్రకటించింది. మే 22 నుంచి పాకిస్థాన్తో ఇంగ్లండ్ నాలుగు టీ20ల సిరీస్ ఆడనుంది. ఈ నేపథ్యంలో జట్టులో ఎంపికైన ఆటగాళ్లు సిరీస్ ప్రారంభమయ్యే రెండు రోజుల ముందే భారత్ను వీడాలని ఈసీబీ స్పష్టం చేసింది. దీంతో మే 19వ తేదీ నుంచి ప్రారంభం కానున్న ఐపీఎల్ ప్లేఆఫ్స్ మ్యాచ్లకు ఇంగ్లండ్ ప్లేయర్లు అధికారికంగా దూరం కానున్నారు. పాకిస్థాన్తో సిరీస్ ముగిసిన అనంతరం ఇంగ్లండ్ మే 31న కరేబియన్ దీవులకు బయలుదేరనుంది. జూన్ 4న బార్బడోస్ వేదికగా స్కాట్లాండ్ తమ తొలి మ్యాచ్ ఆడనుంది. గ్రూప్-బిలో ఉన్న ఇంగ్లండ్ గ్రూప్ దశలో స్కాట్లాండ్, ఆస్ట్రేలియా, నమీబియా, ఒమన్ దేశాలతో తలపడనుంది. ఇంగ్లండ్ జట్టు: బట్లర్ (కెప్టెన్), మొయిన్ అలీ, జోఫ్రా ఆర్చర్, బెయిర్స్టో, హ్యారీ బ్రూక్, సామ్ కరన్, బెన్ డకెట్, టామ్ హర్లీ, విల్ జాక్స్, క్రిస్ జోర్డాన్, లివింగ్స్టోన్, ఆదిల్ రషీద్, ఫిల్ సాల్ట్, రీస్ టోప్లే, మార్క్ వుడ్.

## దాదా వల్లే ఢిల్లీ ఓటమి - మాజీ క్రికెటర్ ఆకాశ్ చోప్రా



కోల్కతా నైట్ రైడర్స్తో జరిగిన మ్యాచ్లో ఢిల్లీ క్యాపిటల్స్ ఘోర పరాజయానికి కెప్టెన్ రిషభ్ పంత్, మెంటార్ సౌరవ్ గంగూలీ కారణమని మాజీ క్రికెటర్ ఆకాశ్ చోప్రా విమర్శించాడు. పంత్ నిర్లక్ష్యపు బ్యాటింగ్, దాదా పేలవ వ్యూహాలు ఢిల్లీ జట్టును ఓటమిపాలయ్యేలా చేశాయని అభిప్రాయపడ్డాడు. ఈడెనె గార్డెన్స్ వేదికగా సోమవారం ఏకపక్షంగా సాగిన మ్యాచ్లో కేకేఆర్ ఏడు వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన ఢిల్లీ నిర్ణీత 20 ఓవర్లలో తొమ్మది వికెట్లకు 153 పరుగులు చేసింది.

కుల్దీప్ యాదవ్ (35; 26 బంతుల్లో, 54, 16), రిషభ్ పంత్ (27; 20 బంతుల్లో, 24, 16) టాప్ స్కోరర్లు. వరుణ్ చక్రవర్తి మూడు వికెట్లుతో (3/16)తో సత్తాచాటాడు. హర్షిత్ రాణా (2/28), వైభవ్ అరోరా (2/29) చెరో రెండు వికెట్లు తీశారు. అనంతరం ఛేదనకు వచ్చిన కేకేఆర్ 16.3 ఓవర్లలోనే మూడు వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని సాధించారు. ఫిల్ సాల్ట్ (68; 33 బంతుల్లో, 74, 56) మెరువు ఇన్నింగ్స్ ఆడాడు. శ్రేయస్ అయ్యర్ (33; 23 బంతుల్లో, 34, 16), వెంకటేశ్ అయ్యర్ (26; 23 బంతుల్లో, 24, 16) జట్టును విజయ తీరాలకు చేర్చాడు. మ్యాచ్ గురించి ఆకాశ్ చోప్రా విశ్లేషిస్తూ తీవ్ర వ్యాఖ్యలు చేశాడు. "68 పరుగులకే నాలుగు వికెట్లు కోల్పోయారు. ఈ స్థితిలో కెప్టెన్ పంత్, అక్షర్ పటేల్ జట్టును ఆదుకుంటారని ఆశిస్తారు. కానీ పంత్ ఆట ఆశ్చర్యానికి గురిచేసింది. అతను అలా ఆడాల్సి ఉండకూడదు. ప్రతి బంతిని భిన్నంగా ఆడాలని ప్రయత్నించాడు. ఒకే షాట్ను చాలా సార్లు ట్రై చేశాడు. క్యాచ్ డ్రాప్తో ఔట్ నుంచి తప్పించుకున్నాడు. అంతేగాక ఎన్నో సార్లు మిస్ చేశాడు" అయినప్పటికీ.. ఒక్కసారి కమిట్ అయితే నా మాట నేనే వినను అన్నట్లుగా పంత్ కొనసాగించాడు. చివరికి ఔట్ అయ్యాడు. పంత్ ఆట ఆశ్చర్యాన్ని కలిగించింది. అతను ఇంతకంటే మెరుగ్గా ఆడగలడు. ఇక టాస్ గెలిచిన తర్వాత బ్యాటింగ్ ఎంచుకోవడం ఏంటి? విమర్శించాలని కాదు, కానీ ఆ నిర్ణమేంటి? మ్యాచ్ కొనసాగుతున్న కొద్దీ బ్యాటింగ్ సులభతరం అవుతుంది. కానీ ఢిల్లీ బ్యాటింగ్ ఎంచుకుంది. గంగూలీ పిచ్ను సరిగా అర్థం చేసుకోలేదా? ఈడెన్ గార్డెన్స్ వికెట్ను అతని కంటే ఎవరు బాగా అర్థం చేసుకోగలరు?" అని ఆకాశ్ చోప్రా పేర్కొన్నాడు.

# ప్లాన్-సీతో సన్రైజర్స్.. రాజస్థాన్తో ఆడే తుదిజట్టు ఇదే



ఐపీఎల్ చరిత్రలో అత్యధిక పరుగుల రికార్డును రోజుల వ్యవధిలోనే బద్దలు కొట్టిన ఘనత సన్రైజర్స్ హైదరాబాద్ది. పవర్ప్లేలో బ్యాటింగ్ ఎలా చేయాలో క్రికెట్ ప్రపంచానికి సరికొత్త విధానాన్ని పరిచయం చేసింది. బెదురులేని బ్యాటర్లతో పరుగులు వరద పారించి సునాయాసంగా విజయాలు సాధించింది. కానీ ఛేదనలో మాత్రం బలహీనంగా కనిపిస్తోంది. ఈ సీజన్లో సొంతమైదానంలో సీఎస్కేతో జరిగిన మ్యాచ్ మినహా ఛేజింగ్లో సన్రైజర్స్ గెలవలేకపోయింది.


అంతేగాక సెకండ్ ఇన్నింగ్స్లో ఎస్ఆర్హెచ్ బ్యాటింగ్ అప్రోచ్ కూడా భిన్నంగా ఉంది. అయిదు మ్యాచ్లో మొదట బ్యాటింగ్ చేసిన మన తెలుగు జట్టు 11.76 ఎకానమీ రేటుతో పరుగులు చేసింది. ఏకంగా 76 సిక్సర్లు బాదింది. కానీ నాలుగు మ్యాచ్లో రెండో ఇన్నింగ్స్లో ఆడిన హైదరాబాద్ 8.76 ఎకానమీ రేటుతో స్కోరు సాధించింది. 36 సిక్సర్లే కొట్టింది.

మరోవైపు ఎస్ఆర్హెచ్ వరుసగా రెండు మ్యాచ్లు కోల్పోయింది. ఉప్పల్లో ఆర్సీబీ, చెపాక్లో సీఎస్కే చేతిలో ఘోర పరాజయాన్ని చవిచూసింది. పాయింట్ల పట్టికలో నాలుగో స్థానానికి పడిపోయింది. హైదరాబాద్ జట్టు టాప్-4లో ఉన్నప్పటికీ ప్లేఆఫ్స్ ఆశలు సజీవంగా ఉంచుకోవాలంటే తిరిగి తప్పక గెలుపు బాట పట్టాలి. ఈ నేపథ్యంలో సొంతమైదానంలో గురువారం రాజస్థాన్ రాయల్స్తో జరగనున్న మ్యాచ్లో విజయం సాధించాలని సన్రైజర్స్ కసితో రగిలిపోతుంది. తుదిజట్టు కంటే వ్యూహాల్లో స్వల్ప మార్పులు చేయాలని భావిస్తోంది. ఆది నుంచి ముగింపు వరకు అందరూ దూకుడు విధానమే అవలంబించకుండా సందర్భాని బట్టి బ్యాటింగ్ చేయాలని భావిస్తోంది. ప్లాన్-ఏ ప్రకారం మునపటిలానే ఎటాకింగ్ గేమ్ ఆడాలని నిర్ణయించుకుంది.

ఒకవేళ పవర్ప్లేలోనే ఓపెనర్లను కోల్పోతే ఎయిడెన్ మార్కరమ్తో కీలక భాగస్వామ్యాలు నెలకొల్పేలా 'ప్లాన్-బీ'ని సిద్ధం చేసింది. అప్పటికీ ప్లాన్-బీ విఫలమైతే హెన్రిచ్ క్లాసెన్, షాబాజ్ అహ్మద్ సంయమనంతో ఆడుతూ ఆఖర్లో చెలరేగేలా 'ప్లాన్-సీ' రచించింది. మొత్తంగా మొదట బ్యాటింగ్ అయినా, ఛేజింగ్ అయినా వికెట్లను ఈజీగా సమర్పించుకోకుండా ప్రణాళిక ప్రకారం హిట్టింగ్ చేయాలని సన్రైజర్స్ ప్లాన్ చేస్తోంది. కీలక బౌలర్లను వదిలి లయ తప్పిన బౌలర్లను లక్ష్యంగా ఎంచుకోవాలని భావిస్తోంది.

సన్రైజర్స్ తుదిజట్టు (అంచనా): అభిషేక్ శర్మ, ట్రావిస్ హెడ్, ఎయిడెన్ మార్క్రమ్, హెన్రిచ్ క్లాసెన్, నితీశ్ రెడ్డి, అబ్దుల్ సమద్, షాబాజ్ అహ్మద్, ప్యాట్ కమిన్స్, భువనేశ్వర్ కుమార్, జయదేవ్ ఉనద్కత్, టి నటరాజన్

ఇంపాక్ట్ సబ్స్టిట్యూట్: మయాంక్ మార్కండే.




## డేంజరెస్గా సౌతాఫ్రికా టీ 20 జట్టు

మరో 32 రోజుల్లో టీ20 వరల్డ్ కప్ ప్రారంభం కానుంది. అమెరికా-వెస్టిండీస్ వేదికగా జరగనున్న ఈ మహా సమరానికి దక్షిణాఫ్రికా తమ జట్టును ప్రకటించింది. ఎయిడెన్ మార్క్రమ్ సారథ్యంలో 15 మందితో కూడిన బృందాన్ని మంగళవారం వెల్లడించింది. భీకర బ్యాటర్లు, స్టార్ ఆల్రౌండర్లు, యువకులతో సౌతాఫ్రికా టీమ్ డేంజరెస్గా కనిపిస్తోంది.టీ20 కెప్టెన్గా బాధ్యతలు అందుకున్న తర్వాత మార్క్రమ్కు ఇదే తొలి మెగా టోర్నీ. అయితే జట్టు ఎంపికలో కొన్ని సాధారణ, మరికొన్ని అసాధారణ విషయాలు ఉన్నాయి. ఊహించినట్లుగానే టీ20 వరల్డ్ కప్తో అన్రిచ్ నోకియా అంతర్జాతీయ క్రికెట్లో పునరామనం చేయనున్నాడు.

గాయం కారణంగా తొమ్మిది నెలలు ఆటకు దూరమై ఇటీవల కోలుకున్న అతన్ని ప్రపంచకప్కు ఎంపిక చేశారు. సౌతాఫ్రికా టీ20 లీగ్లో సత్తాచాటిన ఇద్దరు అన్క్యాప్డ్ ప్లేయర్లు ర్యాన్ రికెల్టన్, ఒట్నియల్ బార్ట్మన్లను వరల్డ్ కప్కు సెలక్ట్ చేశారు. 20లో కేప్ టౌన్కు ప్రాతినిథ్యం వహించిన రికెల్టన్ అత్యధిక పరుగులు సాధించిన ప్లేయర్గా నిలిచాడు. 58 సగటు, 173 స్ట్రైక్రేట్తో 530 పరుగులు చేశాడు. మరోవైపు సన్రైజర్స్ ఈస్టర్న్ కేప్ తరఫున ఆడిన బార్ట్మన్ ఎనిమిది మ్యాచ్లో 18 వికెట్లతో సత్తాచాటాడు. అయితే గత టీ20 ప్రపంచకప్ జట్టులో ఉన్న మాజీ కెప్టెన్ టెంబా బవుమా, రొసోవ్, వేన్ పార్నెల్కు ఈ సారి సెలక్టర్లు అవకాశం ఇవ్వలేదు. అలాగే రీఎంట్రీ ఇవ్వాలనుకున్న డుప్లెసిస్కు నిరాశే మిగిలింది. 15 మందితో పాటు ఇద్దరు రిజర్వ్ ప్లేయర్ల నాండ్రే బర్గర్, ఎంగిడిను సౌతాఫ్రికా బోర్డు ప్రకటించింది. కాగా, జూన్ 2వ తేదీ నుంచి ప్రారంభం కానున్నటీ20 వరల్డ్ కప్కు అమెరికా, వెస్టిండీస్ సంయుక్తంగా ఆతిథ్యం ఇస్తున్న సంగతి తెలిసిందే. జూన్ 3న న్యూయార్క్ వేదికగా శ్రీలంకతో దక్షిణాఫ్రికా తమ తొలి మ్యాచ్ ఆడనుంది. **సౌతాఫ్రికా టీమ్:** ఎయిడెన్ మార్క్ (కెప్టెన్), బార్ట్మన్, గెరాల్ట్ కొయెట్జీ, క్వింటన్ డికాక్, ఫోర్టుయిన్, రీజా హెండ్రిక్స్, మార్కో జేన్సన్, హెన్రిచ్ క్లాసెన్, కేశవ్ మహరాజ్, డేవిడ్ మిల్లర్, అన్రిచ్ నోకియా, కగిసో రబాడ, రికెల్టన్, షంసీ, ట్రిస్టన్ స్టబ్స్ ట్రావెలింగ్ రిజర్వ్: బర్గర్, ఎంగిడి.

### టీ 20 వరల్డ్ కప్‌కు భారత జట్టు ఇదే

● ముగ్గురు యంగ్‌స్టర్లకు జట్టులో చోటు ● రోహిత్ శర్మ కెప్టెన్‌గా జట్టు వివరాలిచ్చిన బీసీసీఐ

ఐపీఎల్లో దుమ్మురేపుతున్న ఆటగాళ్లకి టీ20 ప్రపంచకప్ జట్టులో ప్లేస్ పక్కా! టి20 ప్రపంచ కప్ సెలక్షన్.. ఈ ముగ్గురు యంగ్టర్స్కు జట్టులో చోటు పక్కా హార్దిక్తో పాటు ఓ స్టార్ ఆటగాడికి టీమిండియాలో చోటు కష్టమే.. జట్టులో ఎవరు ఉంటారంటే..! వచ్చే ఐపీఎల్ లో విరాట్ సిక్సుల మోత ఖాయం - లోకల్18 తో ఫ్యాన్స్ ప్రస్తుతం ఐపీఎల్ 2024 సీజన్ రసవత్తరంగా సాగుతుండగా.. మరోవైపు ఈ ఏడాది టీ20 ప్రపంచకప్ కోసం భారత జట్టులో ఎవరికి చోటు దక్కుతుందనే విషయం గురించి అందరూ ఉత్కంఠగా ఎదురుచూస్తున్న సమయంలో బీసీసీఐ కీలక ప్రకటన చేసింది. టీ 20 వరల్డ్ కప్ కు భారత జట్టును బీసీసీఐ ఇవాళ ప్రకటించింది. భారత జట్టుకి రోహిత్ శర్మ కెప్టెన్ గా ఉండగా..వైస్ కెప్టెన్ గా హార్థిక్ పాండ్యాకి బాధ్యతలు అప్పగించారు. కేఎల్ రాహుల్, రుతురాజ్ గైక్వాడ్కు జట్టులో చోటు దక్కలేదు.


# చరిత్ర సృష్టించిన సాల్ట్ : గంగూలీ రికార్డు బ్రేక్




ఈడెనె గార్డెన్స్ వేదికగా ఢిల్లీ క్యాపిటల్స్తో సోమవారం ఏకపక్షంగా సాగిన మ్యాచ్లో కోల్కతా నైట్ రైడర్స్ ఏడు వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన ఢిల్లీ నిర్ణీత 20 ఓవర్లలో తొమ్మది వికెట్లకు 153 పరుగులు చేసింది. కుల్దీప్ యాదవ్ (35; 26 బంతుల్లో, 54, 16), రిషభ్ పంత్ (27; 20 బంతుల్లో, 24, 16) టాప్ స్కోరర్లు.వరుణ్ చక్రవర్తి మూడు వికెట్లుతో (3/16)తో సత్తాచాటాడు. హర్షిత్ రాణా (2/28), వైభవ్ అరోరా (2/29) చెరో రెండు వికెట్లు తీశారు. అనంతరం ఛేదనకు వచ్చిన కేకేఆర్ 16.3 ఓవర్లలోనే మూడు వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని సాధించారు. ఫిల్ సాల్ట్ (68; 33 బంతుల్లో, 74, 56) మెరువు ఇన్నింగ్స్ ఆడాడు. శ్రేయస్ అయ్యర్ (33; 23 బంతుల్లో, ), వెంకటేశ్ అయ్యర్ (26; 23 బంతుల్లో, ) జట్టును విజయ తీరాలకు చేర్చాడు. ఆది నుంచే దూకుడుగా ఆడి మ్యాచ్ను వన్సైడ్గా మార్చిన ఫిల్ సాల్ట్ అరుదైన రికార్డు సాధించాడు. ఈడెన్ గార్డెన్స్ వేదికగా ఓ ఐపీఎల్ సీజన్లో అత్యధిక పరుగులు సాధించిన ఆటగాడిగా చరిత్రకెక్కాడు. ఈ సీజన్లో ఈడెన్ గార్డెన్స్లో ఆరు మ్యాచ్లు ఆడిన సాల్ట్ 344 రన్స్ చేశాడు. అంతకుముందు ఈ రికార్డు సౌరవ్ గంగూలీ పేరిట ఉంది. 2010 సీజన్లో కేకేఆర్ సొంతమైదానంలో దాదా ఏడు ఇన్నింగ్స్లో 331 పరుగులు చేశాడు.

ఈడెనె గార్డెన్స్ వేదికగా ఓ ఐపీఎల్ సీజన్లో అత్యధిక పరుగులు సాధించిన ఆటగాళ్ల జాబితాలో సాల్ట్, గంగూలీ తర్వాతి స్థానాల్లో రసెల్, క్రిస్ లిన్ ఉన్నారు. ఐపీఎల్-2019 సీజన్లో రసెల్ ఏడు ఇన్నింగ్స్లో 311 పరుగులు చేశాడు. ఐపీఎల్-2018 సీజన్లో క్రిస్ లిన్ తొమ్మిది ఇన్నింగ్స్లో 303 పరుగులు సాధించాడు. కాగా, ఈ సీజన్లో కేకేఆర్ ఆల్రౌండ్ షోతో సత్తాచాటుతోంది. తొమ్మిది మ్యాచ్లో ఆరింట్లో గెలిచి పాయింట్ల పట్టికలో రెండో స్థానంలో నిలిచింది. ప్లేఆఫ్స్ అవకాశాలను క్రమంగా మెరుగుపర్చుకుంటుంది.

# పుష్ప2 లిరికల్ సాంగ్



ప్రపంచవ్యాప్తంగా సినిమా ప్రేక్షకులు ఎదురు చూస్తున్న చిత్రం పుష్ప-2 ది రూల్. పుష్ప ది రైజ్తో ప్రపంచ సినీ ప్రేమికులను అమితంగా ఆకట్టుకోవడమే ఇందుకు కారణం. ఈ చిత్రంలో ఐకాన్స్టార్ నటనకు, బ్రిలియంట్ డైరెక్టర్ సుకుమార్ దర్శకత్వ ప్రతిభకు అందరూ ఫిదా అయిపోయిన సంగతి తెలిసిందే. అయితే ఇక ప్రస్తుతం నిర్మాణంలో వున్న సీక్వెల్ పుష్ప-2 ది రూల్ గురించి ఎటువంటి అప్డేట్ అయినా సన్సేషన్. తాజాగా చిత్ర యూనిట్ ఇచ్చిన అప్డేట్తో అటు ఐకాన్స్టార్ అభిమానులు, ఇటు పుష్ప ప్రేమికులు సంబరాల్లో వున్నారు. 'పుష్ప-2' దిరూల్ నుంచి రేపు సాయంత్రం 5 గంటల 4 నిమిషాలకు తెలుగు, హిందీ, తమిళ, మలయాళ, కన్నడ, బెంగాలీ భాషల్లో పుష్ప..... పుష్ప... పుష్ప... పుష్పరాజ్ అనే తొలి లిరికల్ వీడియోను విడుదల చేస్తున్నట్లుగా ప్రకటించారు మేకర్స్. ఈ అప్డేట్తో ఐకాన్స్టార్ అభిమానులు సంబరాల్లో వున్నారు. ఇందుక సంబంధించిన పోస్టర్ను విడుదల చేశారు. ఈ పోస్టర్లో ఐకాన్స్టార్ పూర్తి మాస్గెటప్లో నడుస్తూ కనిపిస్తున్నారు. ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ హీరోగా జీనియస్ డైరెక్టర్ సుకుమార్ దర్శకత్వంలో తెరకెక్కిన పుష్ప ది రైజ్.. ఎంతటి సంచలన విజయం సాధించిందో ప్రత్యేకంగా గుర్తు చేయాల్సిన అవసరం లేదు. 2021 బిగ్గెస్ట్ కమర్షియల్ బ్లాక్ బస్టర్ గా నిలిచింది పుష్ప. అల్లు అర్జున్ కెరీర్ లోనే అతిపెద్ద విజయంగా నిలవడంతోపాటు.. తనకు జాతీయస్థాయి అవార్డు తెచ్చి పెట్టిన చిత్రంగా పుష్ప నిలిచింది. దీంతో దీనికి సీక్వెల్ గా తెరకెక్కుతోన్న పుష్ప-2 ద రూల్ చిత్రం పై భారీ అంచనాలు పెరిగాయి.

2024 ఆగస్టు 15న స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా ఈ చిత్రాన్ని వరల్డ్ వైడ్ గా విడుదల చేయనున్నట్టు ప్రకటించిన సంగతి తెలిసిందే.

# దేవకీ నందన వాసుదేవ
## ఫస్ట్ సింగిల్



హీరో' చిత్రంతో సక్సెస్ ఫుల్ గా ఎంట్రీ ఇచ్చిన సూపర్ స్టార్ కృష్ణ మనవడు, సూపర్ స్టార్ మహేష్ బాబు మేనల్లుడు అశోక్ గల్లా ప్రస్తుతం గుణ 369 ఫేమ్ అర్జున్ జంధ్యాల దర్శక త్వంలో 'దేవకీ నందన వాసుదేవ'చేస్తున్నారు. హనుమాన్ ఫేమ్ క్రియేటివ్ డైరెక్టర్ ప్రశాంత్ వర్మ ఈ చిత్రానికి కథ అందించారు. ప్రముఖ రచయిత సాయి మాధవ్ బుర్రా డైలాగ్స్ రాస్తున్నారు. లలితాంబిక ప్రొడక్షన్స్లో ప్రొడక్షన్ నెం. 1గా ఎన్ఆర్ఐ (ఫిలిం డిస్ట్రిబ్యూటర్) సోమినేని బాలకృష్ణ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. నల్లపనేని యామిని సమర్పిస్తున్నారు. గతంలో కథానాయకుడి పాత్రను పరిచయం చేసిన టీజర్ సినిమా ప్రిమైజ్ ని ప్రజెంట్ చేసింది. టీజర్ కు చాలా అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. ఈ సినిమా మ్యూజికల్ ప్రమోషన్స్ ని కిక్ స్టార్ చేశారు మేకర్స్. ఫస్ట్ సింగిల్ ఏమయ్యిందే ప్రోమోను విడుదల చేశారు. ఇటీవలి కాలంలో అనేక చార్ట్బస్టర్ ఆల్బమ్లను అందించిన సెన్సేషనల్ కంపోజర్ భీమ్స్ సిసిరోలియో ఆకట్టుకునే బీట్లతో అద్భుతమైన పాటని అందించారు. ఈ పాట అశోక్ గల్లా తన లవ్ వారణాసి మానస పట్ల ఆరాధనని చూపుతుంది. ఈ పాటలో అశోక్ గల్లా ఆనందంగా కనిపించగా, వారణాసి మానస అందంగా ఉంది. వీరి జోడి తెరపై ఆకర్షణీయంగా కనిపించింది. పూర్తి సాంగ్ మే3 న విడుదల చేస్తామని మేకర్స్ అనౌన్స్ చేశారు.

# పూజా కార్యక్రమాలతో ఆర్ట్ మేకర్స్ ప్రొడక్షన్ నెం.1 ప్రారంభం




తెలుగు చిత్ర పరిశ్రమలో నూతన దర్శకులు, నిర్మాతలు తీస్తోన్న చిత్రాలు విజయాన్ని సాధిస్తున్నాయి. కాన్సెప్ట్, కంటెంట్ ఓరియెంటెడ్ చిత్రాలు ఎక్కువగా సక్సెస్ అవుతున్నాయి. ఈ క్రమంలోనే ఆర్ట్ మేకర్స్ సమర్పణలో మద్దుల మదన్ కుమార్ దర్శకుడిగా పరిచయం కాబోతున్నారు. సౌజన్య కావూరి నిర్మిస్తున్న ఈ మొదటి ప్రాజెక్ట్ ప్రొడక్షన్ నెం.1కి సంబంధించిన పూజా కార్యక్రమాలు ఇటీవలె మణికొండలోని శివాలయంలో జరిగాయి. ఈ కార్యక్రమానికి ప్రముఖ రచయిత , శ్రీశైల దేవస్థానం పూర్వ ప్రత్యేక సలహాదారు పురాణపండ శ్రీనివాస్ గారు, విరాజ్ అశ్విన్లు ముఖ్య అతిథులుగా విచ్చేశారు. ఈ ఈవెంట్లో పురాణపండ శ్రీనివాస్ గారు మాట్లాడుతూ.. సినీ రంగంలోకి వస్తోన్న కొత్త తరంలో కూడా ఎందరో ప్రతిభా సామర్థ్యాలతో అద్భుతాల్ని ఆవిష్కరిస్తున్నారని, ఏ విత్తనంలో ఎంతటి అద్భుత మహా వృక్షం దాగుందో తెలియకుండా విశ్లేషించకూడదని అన్నారు. ముహూర్తపు సన్నివేశానికి హీరో రవితేజ మహాదాస్యంపై బేబీ ఫేమ్ విరాజ్ అశ్విన్ క్లాప్ కొట్టగా, ప్రముఖ రచయిత పురాణపండ శ్రీనివాస్ కెమెరా స్విచ్ ఆన్ చేశారు. ఈ చిత్రానికి దియా, సంజీవ్ కోనేరు, వెంకట్ రమణారెడ్డి సహ నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు. ఈ చిత్రానికి డైరెక్టర్ అఫ్ ఫోటోగ్రఫర్గా నితిన్ రెడ్డి చిమ్ముల , ఎడిటర్గా అఖిల్ దేశ్పాండే పని చేస్తున్నారు.



# లేడీ బిల్లా డ్రీమ్


తెలుగులో ఇప్పటి వరకు ఒక్క సినిమా చేయకున్నా కూడా డబ్బింగ్ సినిమాలు మరియు సోషల్ మీడియాలో అందాల ఆరబోత ఫోటోలు షేర్ చేయడం ద్వారా పాపులారిటీని సొంతం చేసుకున్న ముద్దుగుమ్మ మాళవిక మోహనన్. ఈ అమ్మడి అందానికి ఎంతటి వారైనా ఫిదా అవ్వాల్సిందే అన్నంత అందం ఈ అమ్మడి సొంతం. సోషల్ మీడియాలో రెగ్యులర్గా అందాల ఆరబోత ఫోటోలు షేర్ చేస్తూ కుర్రకారులో హీట్ పెంచే ముద్దుగుమ్మ మాళవిక మోహనన్ ఈసారి అదే సోషల్ మీడియాలో ఆసక్తికర వ్యాఖ్యలు చేయడం ద్వారా అందరి దృష్టిని ఆకర్షించింది. ముద్దుగుమ్మ మాళవిక మోహనన్ ను ఒక నెటిజన్ మీకు డ్రీమ్ రోల్ ఏంటి అంటూ ప్రశ్నించాడు. అందుకు మాళవిక నుంచి ఆసక్తికర సమాధానం లభించింది. నేను ఇప్పటి వరకు చాలా పాత్రల్లో నటించాను. అయితే నేను మాత్రం లేడీ డాన్గా, గ్యాంగ్స్టర్ పాత్రలో నటించా



లని కోరుకుంటున్నాను అంది. అందాల ఈ హీరోయిన్ కి గ్యాంగ్ స్టర్ గా మారాలనే ఆలోచన రావడం విడ్డూరంగా ఉంది. గ్యాంగ్స్టర్ పాత్ర అంటే ఓ రేంజ్ లో యాక్షన్ సన్నివేశాలు చేయాల్సి ఉంటుంది. వాటన్నింటికి ఓకే కనుకే మాళవిక మోహనన్ లేడీ బిల్లా గా కనిపించాలని కలలు కంటోంది. ప్రస్తుతానికి ఈ అమ్మడు తమిళంలో తంగళన్ తో పాటు తెలుగు లో రాజా సాబ్ సినిమాలో నటిస్తోంది. ప్రభాస్ కు జోడీగా రాజాసాబ్ సినిమాలో ముగ్గురు ముద్దుగుమ్మలు కనిపించబోతున్నారట. అందులో ఒక హీరోయిన్గా మాళవిక మోహనన్ ను ఎంపిక చేయడం జరిగింది. ఈ సినిమాకు మారుతి దర్శకత్వం వహిస్తున్నాడు. మాళవిక మోహనన్ మొదటి తెలుగు సినిమా రాజాసాబ్ హిట్ అయితే వరుసగా టాలీవుడ్ ప్రాజెక్ట్లు చేసే అవకాశాలు ఉన్నాయి. పలువురు యంగ్ హీరోలు ఈ అమ్మడితో జోడీ కట్టేందుకు ఆసక్తి ఉన్నారు. మరి వారిలో ఏ ఒక్కరు మాళవిక కి లేడీ డాన్ పాత్ర లో నటించే అవకాశం ఇస్తారో చూడాలి.

# అడవికి రాజు గర్జించే సమయం ఆసన్నమైంది

బ్లాక్ బస్టర్ లెగసీ మళ్ళీ ప్రారంభం అయ్యింది: డిస్నీ యొక్క ముఫాసా: ది లయన్ కింగ్ ఈ డిసెంబర్ 20న విడుదల కానుంది. ప్రైడ్ లాండ్స్ లో ముఫాసా ఎదుగుదల ఎలా జరిగింది అనేది ఎక్స్ప్లోర్ చెయ్యడమే ఈ కథాంశం. ప్రపంచ వ్యాప్తంగా ది లయన్ కింగ్ సినిమాకి అభిమానులు ఉన్నారు. 1994లో వచ్చిన యానిమేషన్ సినిమా నుండి ఈ పరంపర మొదలైంది. ఆ మానియా ఎన్నాళ్ళైనా తగ్గకపోయేసరికి మేకర్స్ రియలిస్టిక్ 3డి యానిమేషన్లో ఇంకో సారి చిత్రీ కరించి 2019లో విడు దల చేశారు. అది కుడా పెద్ద సక్సెస్ అయ్యింది. ఇప్పుడు కింగ్: ముఫాసా కథని బేస్ చేసుకుని ప్రైడ్ లాండ్స్ లో ముఫాసా ఒక రాజుగా ఎలా ఎదిగాడు అనే కథాంశం మీద ఈ ముఫాసా: ది లయన్ కింగ్ ని ఈ డిసెంబర్ 20న విడుదల చేస్తున్నారు. తాజాగా ఈ సినిమా ట్రైలర్ రిలీజ్ అయ్యింది. ఆల్రెడీ ఫ్యాన్ బేస్ ఉన్న సినిమా కాబట్టి ప్రేక్షకుల నుండి ప్రపంచ వ్యాప్తంగా అన్ని భాషలలో విశేష స్పంధన ట్రైలర్ కు లభించింది.ఈ చిత్రాన్ని బ్యారీ జెంకిన్స్ డైరెక్ట్ చేస్తున్నారు, ప్రేక్షకులకి రియలిస్టిక్ ఫీలింగ్ కలిగేలా లైవ్ యాక్షన్ ఫిలిం మేకింగ్ టెక్నిక్స్ని ఫోటో రియల్ కంప్యూటర్ జనరేటెడ్ ఇమేజెరీలో తీస్తున్నారు. ఈ మానియాని ఎంజాయ్ చెయ్యడానికి డిసెంబర్ 20 కోసం ముఫాసా: ది లయన్ కింగ్ ఫాన్స్ ఎంతో ఆశక్తిగా ఎదురు చూస్తున్నారు.



# ఆ ఒక్కటీ అడక్కు
## కంటెంట్ అందరికీ కనెక్ట్ వుంది సిట్యువేషనల్ కామెడీ

కామెడీ కింగ్ అల్లరి నరేష్ ఔట్ అండ్ ఔట్ ఫ్యామిలీ ఎంటర్టైనర్ 'ఆ ఒక్కటీ అడక్కు'తో రాబోతున్నారు. మల్లి అంకం దర్శకుడిగా పరిచయమవుతున్న ఈ చిత్రాన్ని చిలక ప్రొడక్షన్స్ బ్యానర్పై రాజీవ్ చిలక నిర్మిస్తున్నారు. ఫరియా అబ్దుల్లా హీరోయిన్గా నటిస్తున్నారు. స్టార్ రైటర్ అబ్బూరి రవి చిత్రానికి డైలాగ్స్ అందించారు. అల్లరి నరేష్ చాలా కాలం తర్వాత చేస్తున్న కామెడీ ఎంటర్ టైనర్ కావడంతో ఈ సినిమాపై ప్రత్యేక ఆసక్తి నెలకొంది. ఈ సినిమా టీజర్, ట్రైలర్ హ్యూజ్ బజ్ క్రియేట్ చేశాయి. మే 3న ఈ సినిమా గ్రాండ్గా విడుదల కానున్న నేపథ్యంలో డైలాగ్ రైటర్ అబ్బూరి రవి విలేకరులు సమావేశంలో చిత్ర విశేషాలని పంచుకున్నారు.

**ఆ ఒక్కటీ అడక్కు లాంటి కథ చేయడానికి స్ఫూర్తిని ఇచ్చిన అంశాలు ఏమిటి ?**

ఈ కథ దర్శకుడు మల్లి గారిది. ప్రతి ఒక్కరి జీవితంలో సెటిల్ అవ్వడం అంటే ఉద్యోగం రావడం, పెళ్లి కావడం. అయితే ఇప్పుడు పెళ్లి విషయంలో యావరేజ్ ఏజ్ మారిపోతుంది. ఒకప్పుడు ఇరవై ఏళ్ళు వచ్చిన తర్వాత చేసుకునేవారు. ఇప్పుడు ఎప్పుడు చేసుకుంటారో ఎవరికీ తెలీదు. అందరూ సెటిల్మెంట్ గురించే మాట్లాడతారు. ఈ సినిమాలో ఒక మాట వుంటుంది. 'సెటిల్మెంట్ అంటే ఉద్యోగం, పెళ్లి కాదు.. మనకి ఒక అవసరం వచ్చినవుడు పక్కవాడి దగ్గర చేయి చాచకపోవడం''. ఇప్పుడు కొన్నిటికి అర్థాలు మారిపోయాయి. పెళ్లి అనేది పూర్తిగా శాస్త్రోక్తమైనది. పెళ్లిలో జీలకర్ర బెల్లం పెట్టడం వెనుక సైన్స్ వుంది. జీలకర్ర బెల్లంలో ఎలక్ట్రిసిటీ ప్రవహిస్తుంది. ఇద్దరి ఎనర్జిని బ్యాలెన్స్ చేసే ప్రక్రియ అది. ఆ సమయంలో ఆత్మ స్థానాన్ని చూడామని చెబుతారు. ఇంత శాస్త్రం వున్న పెళ్లిని లెక్కలేకుండా చేసుకునే పరిస్థితులు చూస్తున్నాం. పైగా పెళ్లి ఆలస్యంగా జరుగుతుంటే.. మనకి ఎంత లేట్ అయితే అంత ఆనం దపడేవారు వుంటారు(నవ్వుతూ). అలాగే పెళ్లి ఆలస్య మైతే మానసికంగా క్రుంగుబాటుకి గురైనవారు కూడా వుంటారు. నిజానికి ఇది సీరియస్ ఇష్యూ. ఇలాంటి సబ్జెక్ట్ని వినోదాత్మకంగా చెబుతూనే ఎమోషనల్ కనెక్ట్ చేసేలా చూపించడం జరిగింది. ఇందులో ప్రత్యేకంగా సందేశం ఇవ్వడం లాంటిది వుండదు. కానీ ఒక జీవిత అనుభవాన్ని పంచుకునేలా ఆలోజింపచేసేలా వుంటుంది.

**ఈ కథకు 'ఆ ఒక్కటీ అడక్కు' లాంటి క్లాసిక్ టైటిల్ తీసుకోవడం ఎలా అనిపించింది ?**

నిజానికి భయం వేసింది. ఈవీవీ గారి క్లాసిక్ సినిమా అది. అయితే ఈ టైటిల్ ని నరేష్ గారే ప్రతిపాదించారు. ఈ కథకు ఈ టైటిల్ సరిపోతుందని ఒకటికి పదిసార్లు చెక్ చేసుకున్నాకే పెట్టడం జరిగింది.

**ఇందులో పెళ్లి గురించి ఎలాంటి అంశాలు చెప్పబోతున్నారు?**

పెళ్లి పవిత్రమైనది. ఒకప్పుడు ఇంట్లో పెళ్లి చూపులు జరిగేవి. అప్పుడు ఇంట్లో సాంఘిక పరిస్థితులు తెలిసేవి. కుటుంబం గురించి అర్థమైయింది. ఇప్పుడు చాలా వరకూ హోటల్స్ లో పెళ్లి చూపులు జరగడం, సోషల్ మీడియా, రీల్స్ చూసి పెళ్లి చూపులు చూసుకునే సందర్భాలు రావడంతో అసలు పరిస్థితులు అర్థం కావడం లేదు. పెళ్లి అనేది అంత తేలిగ్గా వుండకూడదు కదా. ఒక బంధం బలంగా నిలబడాలంటే చాలా జాగ్రత్తగా వుండాలి. ఇలాంటి చాలా ఆసక్తికరమైన అంశాలని ఇందులో ప్రేక్షకులని ఆకట్టుకునే చూపించడం జరిగింది.

**కామెడీ, ఎమోషన్ ని ఎలా బ్యాలెన్స్ చేశారు ?**

ఇందులో క్యారెక్టర్, సిట్యువేషన్ లో కామెడీ వుంది. సిట్యువేషన్, కంటెంట్లో మేటర్ వుంటే కామెడీ అద్భుతంగా రాయొచ్చు. ఇందులో సహజంగానే కామెడీ వుంది. ప్రేక్షకుల మొహంలో సహజంగానే నవ్వు విచ్చుకుంటుంది. ఇందులో నరేష్ గారికి జామి లివర్కి మధ్య వచ్చే కొన్ని కామెడీ సీన్స్ హిలేరియస్గా వుంటాయి. సిట్యువేషన్ వుంటే ఆటోమేటిక్గా ఫన్ రాయొచ్చు. ఇది పెళ్లికాని ప్రతి వారు కోరుకునే కంటెంట్. క్లీన్ ఎంటర్ టైనర్.

**నరేష్ గారు కామెడీ రోల్స్తో పాటు ఇంటెన్స్ ఎమోషనల్ రోల్స్ కూడా చేశారు.. అప్పటికి ఇప్పటికి ఆయనకి ఏది బాగా నప్పుతుందని భావిస్తున్నారు ?**

నరేష్ గారు అన్నీ అద్భుతంగా చేయగలరు. కాకపోతే మనం ఎక్కువ ఆయనలో అల్లరిని ఇష్టపడ్డాం. ఇప్పటికీ ఎవరిని నడిగినా 'గాలి శీను' అంటారు, 'నేను' సినిమా గురించి చెప్తారు. ఆయన అన్నీ చేయగలరు. దర్శకుడు కోరుకునే పాత్ర కోసం ఆయన ఏం కావో అది చేస్తారు. ఈ సినిమా నరేష్ గారి జోనర్. ఆయన క్యారెక్టరైజేషన్ అందరికీ కనెక్ట్ అవుతుంది. టైమింగ్ అద్భుతంగా వుంటుంది. తప్పకుండా వర్క్ అవుట్ అవుతుంది.

# కామెడీ, హర్రర్ తో తిండిబోతు దెయ్యం

నూతన చిత్రనిర్మాణ సంస్థ శ్రీ శౌర్య క్రియేషన్స్ తన ప్రొడక్షన్ నెం.1గా 'తిండిబోతు దెయ్యం' అనే చిత్రాన్ని పూజా కార్యక్రమాలతో ప్రారంభించింది. నరసింహ బోదాసు, మోనికా సమత్తార్, తన్నీరు వాసవి హీరో హీరోయిన్లుగా నటిస్తున్న ఈ చిత్రాన్ని తన స్వీయ దర్శకత్వంలో నరసింహ బోదాసు తెరకెక్కిస్తున్నారు. ఈ చిత్రానికి సంబంధించి మంగళవారం ప్రసాద్ ల్యాబ్ లో జరిగిన ముహూర్తపు సన్నివేశానికి సూపర్ హిట్ కామెడీ చిత్రాల దర్శకులు, నంది అవార్డు గ్రహీత రేలంగి నరసింహారావు క్లాప్ నివ్వగా.. నిర్మాత శిరీష నరసింహ బోదాసు కెమెరా స్విచ్ ఆన్ చేశారు. ఈ సందర్భంగా... ప్రఖ్యాత దర్శకులు రేలంగి నరసింహారావు మాట్లాడుతూ... కామెడీ అనేది ఎప్పుడూ ఎవర్ గ్రీన్ అంశమే. చలనచిత్ర సీమలో కామెడీకి తిరుగులేదు. ఉండదుకూడా. అయితే.. దీనిని చక్కగా డీల్ చేసి తీస్తే విజయభావుటా ఖాయం. కామెడీ టచ్ తో కూడిన చిత్రానికి హర్రర్ మిళితం చేస్తే.. ఇక చెప్పేదేముంటుంది? ప్రేక్షకుల మనసులను ఇట్టే దోచేయొచ్చు. ఇప్పుడు సినిమాల్లో నడుస్తున్న ట్రెండ్ కూడా ఇదే. నాకు తెలిసి దర్శకులు నరసింహ బోదాసు ఈ చిత్రానికి ఎంతో మంచి స్క్రిప్ట్ ను సమకూర్చుకుని ఉంటారు. కామెడీతో కూడిన హర్రర్ అంటున్నారు కాబట్టి ప్రేక్షకుల మనసులను గెలుచుకునే విధంగానే ఉంటుందని నేను భావిస్తున్నా. ఎందుకంటే నరసింహ బోదాసు అందులో నేర్పరి. ఎలాంటి చిత్రాలకు ప్రేక్షకాదరణ ఉంటుందో ఆయనకు బాగా తెలుసు. అలాగే ఈ చిత్రానికి కథానాయికలు కూడా చక్కగా కుదిరారు. హీరోయిన్స్ ను చూస్తూంటే ముచ్చటేస్తుంది. ఈ సినిమా వంద శాతం హిట్ అవుతుందనే నమ్మకం నాకుంది. ముఖ్యంగా ఏ సినిమాకైనా ప్లానింగ్ ఎంతో అవసరం. ఈ సినిమాలో నరసింహ బోదాసు కు తోడు నందుటి అశోక్ గౌడ్ ఉన్నారు కాబట్టి చక్కటి ప్లానింగ్ తోనే ఈ సినిమాను పూర్తి చేసి ప్రేక్షకుల ముందుకు తీసుకు వస్తారని ఆశిస్తున్నాను. విడుదలకు ముందు సినిమాకు మంచి ప్రమోషన్ ఇచ్చుకుంటూ ..సోషల్ మీడియాను బాగా వాడుకుని ఎక్కడ చూసినా.. ఎక్కడ విన్నా ఈ 'తిండిబోతు దెయ్యం' కనిపించాలని... వినిపించాలని కోరుకుంటూ అందరికీ ఆల్ ది బెస్ట్ చెప్పారు.



# నంది అవార్డుకి ఎంపికైన బ్రహ్మాచారి



బ్రహ్మాచారిలో టైమింగ్ బాగుంది.. కచ్చితంగా సక్సెస్ అవుతుంది.. విడుదలకు ముందే నంది అవార్డుకు ఎంపికవడం గొప్ప విషయం : బ్రహ్మాచారి ప్రీరిలీజ్ ఈవెంట్లో అతిథులు అద్వితీయ ఎంటర్టైనర్స్ బ్యానర్పై రాంభూపాల్ రెడ్డి నిర్మాతగా ఎన్నో చిన్న చిత్రాలకు పని చేసిన నర్సింగ్ దర్శకుడిగా పరిచయం అవుతూ తెరకెక్కిస్తున్న చిత్రం బ్రహ్మాచారి. ఏఎన్నార్, కమల్ హాసన్ లాంటి మహామహులు నటించిన బ్రహ్మాచారి టైటిల్తో వచ్చిన సినిమాలు బాగా సక్సెస్ ఐనట్లే తెలంగాణ యాసలో వస్తున్న పర్ఫెక్ట్ కామెడీ ఎంటర్టైనర్గా ఈ సినిమా రూపొందింది. యూట్యూబ్లో షార్ట్ ఫిల్మ్స్ చేసే మల్లేశం హీరోగా నటించిన ఈ చిత్రం మే 10న థియేటర్లలో విడుదల కానుంది. ఈ సందర్భంగా చిత్ర యూనిట్ ప్రీరిలీజ్ ఈవెంట్ను ఘనంగా నిర్వహించింది. సోమవారం సాయంత్రం ప్రసాద్ ల్యాబ్లో జరిగిన ఈ కార్యక్రమంలో దర్శకుల సంఘం అధ్యక్షుడు వీర్ శంకర్ ముఖ్య అతిథిగా పాల్గొని చిత్ర యూనిట్కు విషెస్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నిర్మాత తుమ్మలపల్లి రామసత్యనారాయణ, తెలంగాణ ఫిల్మ్ ఛాంబర్ అధ్యక్షుడు ప్రతాని రామకృష్ణ గౌడ్, సీనియర్ డైరెక్టర్ చంద్ర మహేశ్ తదితరులు పాల్గొన్నారు. నిర్మాత రాంభూపాల్ రెడ్డి మాట్లాడుతూ..ఈ సినిమా తీయడానికి కథ చెప్పేటప్పుడు చాలా నేచురల్గా అనిపించింది. ఊళ్లో రచ్చబండ వద్ద మాట్లాడుకునేలా ఉంది. సినిమా తీశాక చాలా అద్భుతంగా వచ్చింది. సినిమాను ముందుకు తీసుకెళ్లే బాధ్యత మీడియాదే. మీ మీద నమ్మకంతోనే ఈ చిత్రాన్ని నాలుగు రాష్ట్రాల్లో విడుదల చేస్తున్నాం. ఈ సినిమా మంచి హిట్ అయితే మరిన్ని సినిమాలు తీసే ప్రోత్సాహం లభిస్తుంది. కాబట్టి ప్రేక్షకులంతా ఈ సినిమాను హిట్ చేయాలని కోరుతున్నా అని అన్నారు. డైరెక్టర్ నర్సింగ్ మాట్లాడుతూ..ప్రాపర్గా మొత్తం నేర్చుకున్న తర్వాతే ఈ సినిమా తీశాం. టెక్నీషియన్స్ అందరూ చాలా కష్టపడి చేశారు. ఈ సినిమా నేను తీయడానికి మా గురువు దొరవేటి గారు ఎంతో సపోర్ట్ చేశారు. హీరో మల్లేశం ఒక ఆర్టిస్టానే కాకుండా టీ బాయ్గా కూడా పని చేశాడు. మా టీమ్లోని ప్రతి టెక్నీషియన్ అన్ని రకాల పనులు చేశారు. ఎంతో కష్టపడి ఈ సినిమా తీశాం.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044